## ప్రశాంతంగా ముగిసిన మద్యం టెండర్ల ఎంపిక ప్రక్రియ




16లో.. ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో లాటరీ విధానంలో షాప్‌ల కేటాయింపు

వరంగల్ వార్త
వరంగల్ అర్బన్, రూరల్, మహబూబాబాద్, జయశంకర్, జనగామ,ములుగు
మంగళవారం 22, ఆగష్టు , 2023 16 పేజీలు

# సెట్టింగులకే మళ్లీ ఛాన్స్



వివరాలు 2 లో..

స్టేషన్‌ఘన్‌పూర్‌లో రాజయ్యకు మొండి చేయి..

కడియంకు టికెట్ ఖరారు


జనగామ అభ్యర్థిత్వంపై వీడని పీటముడి

ఓరుగల్లు నుంచే గులాబి పార్టీ ఎన్నికల శంఖారావం

అక్టోబర్ 16న బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల మ్యానిఫేస్టో విడుదల

ప్రకటించిన గులాబి అధినేత సీఎం కేసిఆర్

ప్రభాతవార్త- హన్మకొండ: ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలోని బిఆర్ఎస్ సిట్టింగ్ ఎమ్మెల్యేల్లో గత కొంత కాలంగా ఉత్కంఠ నెలకొన్న విషయం విధితమే. గులాబి అధినేత సీఎం కేసిఆర్ సోమవారం ప్రగతి భవన్‌లో ప్రకటించిన అభ్యర్థుల మొదటి జాబితాలో తమ పేర్లు రావడంతో సిట్టింగ్ ఎమ్మెల్యేలు ఊపిరిపీల్చుకున్నారు.




## జనగామ బీఆర్ఎస్ టికెట్‌పై సస్పెన్స్!

టికెట్ పోచంపల్లికా..? లేక పల్లా రాజేశ్వర్‌రెడ్డికా..?

సందిగ్ధతలో ఉక్కిరిబిక్కిరవుతున్న పార్టీశ్రేణులు



ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ : సీఎం కేసీఆర్ సోమవారం ఏకకాలంలోనే 115అసెంబ్లీ స్థానాల్లో టికెట్లను ఖరారు చేసి ప్రకటించారు. ఈసందర్భంగా ఆయా స్థానాల్లో బీఆర్ఎస్ టికెట్లు పొందే అభ్యర్థుల పేర్లను వెల్లడించారు. కాగా, ఇందులో నాలుగు స్థానాల్లో మాత్రం సస్పెన్స్‌ను కొనసాగిస్తు వచ్చారు. దీంతో కొన్ని రోజులుగా టెన్షన్‌గా మారిన జనగామ నియోజకవర్గం కూడా ఈ నాలుగు స్థానాల్లో ఒకటిగా ఉంది. దీంతో ఇక్కడి సిట్టింగ్ ఎమ్మెల్యేముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి అభ్యర్థిత్వంపై నీలినీడలు కమ్ముకున్నట్లు సమాచారం. అంతా సజావుగా ఉంటే ఈ స్థానానికి కూడా టికెట్‌పై స్పష్టత ఇచ్చేవారనేది వినికిడి.

## పిఓ సార్.. జర చూడండి..




8లో..

### ఐటీడీఏ పీఓ నివాసం చుట్టూ అధ్వాన్యంగా రోడ్లు

ములుగు, ప్రభాతవార్త : ములుగుజిల్లా ఏటూరునాగారం ఐటిడిఏ కార్యాలయం పక్కనే ఉన్న ఐటీడీఏ కార్యాలయం, పీఓ నివాసం చుట్టూ ఉన్న జాతీయ రహదారి మూలమలుపులపై పెద్ద పెద్ద గుంటలతో రహదారి ధ్వంసమై నిత్యం అటువైపుగా ప్రయాణిస్తున్న వందలాది మంది వాహనదారులు నరక యాతన అనుభవిస్తున్నారు.

## పేరుకే పెద్దాసుపత్రి



16లో..

అధికారుల పట్టింపులేని ములుగు జిల్లా ఆసుపత్రి

ల్యాబ్ రిపోర్టులు రావు, వైద్యులు రౌండ్లు వేయరు

పారిశుధ్యం పట్టించుకోరు, రోగుల పట్ల అమర్యాద

# సెట్టింగులకే మళ్లీ ఛాన్స్

(మొదటి పేజీ తరువాయి..)

కాగా బిఆర్ఎస్ అభ్యర్థుల ప్రకటనతో ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో ఒక్కసారిగా రాజకీయం హీటెక్కింది. స్వల్ప మార్పు మినహా సిట్టింగులకే అధినేత సీఎం కేసిఆర్ మళ్లీ ఛాన్స్ ఇచ్చారు. స్టేషన్‌ఘన్‌పూర్ సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు బదులుగా ప్రస్తుత ఎమ్మెల్సీగా కొనసాగుతున్న కడియం శ్రీహరికి అవకాశం కల్పించారు. జనగామ అభ్యర్థిత్వాన్ని మాత్రం సీఎం కేసిఆర్ పెండింగ్‌లో పెట్టారు.

ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో మొత్తం 12 అసెంబ్లీ స్థానాలు ఉండగా అందులో 11మంది అభ్యర్థులను సీఎం కేసిఆర్ ఖరారు చేయగా జనగామ, జనగామ అభ్యర్థిత్వంపై మరో నాలుగు రోజుల్లో ప్రకటిస్తామని సీఎం కేసిఆర్ తెలుపడంతో జనగామ అభ్యర్థిత్వంపై ఉత్కంఠత నెలకొంది. ములుగు నియోజకవర్గంలో ప్రస్తుత కాంగ్రెస్ ఎమ్మెల్యే సీతక్కకు చెక్‌పెట్టడానికి అదే ఆదివాసి సామాజిక వర్గానికి చెందిన బడె నాగజ్యోతిని ములుగు అభ్యర్థిగా సీఎం కేసిఆర్ ప్రకటించారు. కాగా ఓరుగల్లులో మళ్లీ ఛాన్స్ దక్కించుకున్న ఎమ్మెల్యే అనుచరులు, గులాబీపార్టీ శ్రేణులు వారి నియోజకవర్గాల్లో క్యాంపు కార్యాలయాల్లో బాణాసంచా కల్చి పెద్ద ఎత్తున సంబరాలు చేసుకుంటున్నారు. కాగా పార్టీ మొదటి నుంచి పనిచేసిన ఉద్యమకారులు తమకు ఈ సారి సీఎం కేసిఆర్ అవకాశం ఇస్తారని భావించిన ఆశావాహులకు మూడోసారి సైతం భంగపాటు తప్పలేదు.

### ఓరుగల్లు నుంచే గులాబి పార్టీ ఎన్నికల శంకారావం....

ధారిత్రాత్మకమైన రాజకీయ చైతన్యం కలిగిన హైదరాబాద్ రాజధాని తర్వాత రెండో రాజధానిగా పిలువబడే ఓరుగల్లు నుండే గులాబి పార్టీ ఎన్నికల శంకారావం పూరించనున్నట్లు అక్టోబర్ 16న ఓరుగల్లులో భారీర్యాలీ, భారీబహిరంగ సభను ఏర్పాటు చేసి ఆ భారీ బహిరంగ సభలోనే గులాబి అధినేత సీఎం కేసిఆర్ బిఆర్ఎస్ ఎన్నికల మ్యానిఫేస్టోను విడుదల చేస్తామని సోమవారం అభ్యర్థుల ప్రకటన తర్వాత చెప్పడంతో రాజకీయంగా ఓరుగల్లుకు సీఎం కేసిఆర్ ప్రాధాన్యత ఇచ్చారని ఓరుగల్లు గులాబిశ్రేణులు ఆనందాన్ని వ్యక్త పరుస్తున్నారు.

## తోటి ఆర్ఎంపికి ఆర్థిక సాయం



నడికూడ,ప్రభాతవార్త:

నడికూడ మండలంలోని పులిగిల్ల గ్రామానికి చెందిన ఆర్ఎంపి మామిడాల వెంకట్రాజమ్ తల్లి మామిడాల నర్సమ్మ మృతి చెందగా మండలంలోని తోటి ఆర్ఎంపిలు ఆయనను పరామర్శించి ఆర్థిక సాయం చేశారు.ఆర్ఎంపిల నడికూడల మండల అధ్యక్షుడు పాశికంటి రమేష్ ఆధ్వర్యంలో వెంకట్రాజమ్‌ను పరామర్శించి ఆర్థిక చేశారు.సాయం చేసిన వారిలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు దావు రాజిరెడ్డి,హన్మకొండ జిల్లా ఇంచార్జ్ ఓరుగంటి రమేష్,మండల ప్రధానకార్యదర్శి బెజ్జంకి రాజేందర్,కోశాధికారి మార్త సురేష్,కుసుమ శోభన్ బాబు,సాదిక్‌పాషా,రాజశేఖర్,ప్రశాంత్,తదితరులు పాల్గొన్నారు.

## జనగామ బీఆర్ఎస్ టికెట్‌పై సస్పెన్స్!

(మొదటి పేజీ తరువాయి..)

ఐతే సిట్టింగ్ ఎమ్మెల్యేకు ఎసరు వస్తుందా అనే కోణంలో ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు ఇదేసీన్ కొనసాగి స్టేషన్‌ఘన్‌పూర్‌లో మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్యను కాదని ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టికెట్ ప్రకటించారు. దీంతో జనగామ టికెట్ కూడా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాస్‌రెడ్డి కా లేదా మరో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికా అనే సందిగ్ధంలో స్థానిక నాయకులు ఎటూ తేల్చుకోలేకపోతున్నారు. స్టేషన్‌ఘన్‌పూర్, జనగామలో మాత్రం సేమ్ సీన్ నడిచిందని, స్టేషన్‌ఘన్‌పూర్ ఎమ్మెల్యే రాజయ్యకు కాకుండా ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టికెట్ దక్కుతుందనే ప్రచారం జరిగింది. జనగామలోనూ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి కాకుండా ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి టికెట్ దక్కుతుందనే వార్తలు మిన్నంటాయి. దీంతో ఈ రెండు నియోజకవర్గాల ఎమ్మెల్యేల మద్దతుదారులు రోడ్డెక్కి నిరసనలు చేశారు. తమ నాయకుడైన ఎమ్మెల్యేకు టికెట్ ఇవ్వాలని, ఎమ్మెల్సీకి వద్దంటు నినాదాలతో నిరసనలు వ్యక్తం చేశారు.

కాగా, బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో ఇద్దరు ఎమ్మెల్సీలకు చోటు దక్కుతుందని చర్చించుకున్న నాయకులకు స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఎమ్మెల్యేను కాదని ఎమ్మెల్సీ కడియంకు టికెట్ కన్ఫామ్ చేయగా అదే జనగామ నియోజకవర్గంలో మాత్రం సస్పెన్స్‌ను కొనసాగిస్తుండడంతో టికెట్ దక్కదనే ఆరోపణలతోనే జనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్వయంగా స్పందించి మీడియా ముందు కంటతడిపెట్టుకోవడంతో నిజంగానే ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి వైపు అధిష్ఠానం మొగ్గుచూపిందా అనే వాదనలు బలంగా వినిపిస్తున్నాయి. కాగా, పల్లా రాజేశ్వర్‌రెడ్డి కావాలనే తన ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నాడని, తన కుమార్తెను ఇందుకు పావుగా వాడుకుని ప్రయత్నం చేశారని, కొన్నాళ్లుగా పల్లా ఇంటిలో కాంగ్రెస్ నేత కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి కుమారుడు ఉన్నాడని, ఆయన తన అల్లుడి క్లాస్‌మేట్ అని, పల్లారాజేశ్వర్‌రెడ్డి వారి ద్వారానే తన బిడ్డను తప్పుదారి పట్టించారని ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఆరోపించడం కొసమెరుపు. ఏదేమైనా జనగామ నియోజకవర్గం టికెట్ ఎవరికి కేటాయిస్తారనే విషయమై స్థానిక పార్టీ నాయకులు సందిగ్ధంలో కొట్టుమిట్టాడుతుండడం విశేషం.

## ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలి

### బల్దియాకమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా

### ప్రజల నుండి వినతుల స్వీకరణ



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్

బల్దియా ప్రజావాణిలో స్వీకరించిన ప్రజా సమస్యలను త్వరితగతిన పరిష్కరించాలని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్ భాషా అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం కౌన్సిల్ హాల్‌లో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో కమీషనర్ ప్రజల నుండి వినతులను స్వీకరించి కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించి, మరికొన్ని సమస్యలను పరిష్కారార్థం ఆయా విభాగాల ఉన్నతాధికారులకు అందజేశారు. ఆయా వినతులు నిర్దేశిత గడువులోగా పరిష్కరించి జవాబుదారిగా నిలవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా స్వీకరించిన ఫిర్యాదుల వివరాలు విభాగాల వారిగా ఇంజనీరింగ్ -12, హెల్త్ అండ్ శానిటేషన్-4, ప్రాపర్టీ ట్యాక్స్ (రెవెన్యూ) -11, టౌన్ ప్లానింగ్ -32, ఉద్యానవన విభాగం -2, మొత్తం 61 గా అధికారులు తెలిపారు. అనంతరం అన్ని శాఖల అధికారులతో జరిగిన సమావేశంలో ఇటీవల వరదల నేపథ్యంలో అధికారులందరూ సమిష్టిగా కృషి చేయడంపై అభినందిస్తూ ఇదే స్ఫూర్తిని కొనసాగించాలన్నారు. గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా పారిశుధ్యం మరింత మెరుగ్గా జరిగేందుకు ప్రతి రోజు ఉప కమీషనర్లు సీఎంహెచ్ఓ క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలని ఆదేశించారు. నాళాల పూడికతీత ప్రణాళికా బద్ధంగా సమర్థవంతంగా చేయడం వల్ల ఇటీవల వరదలకు నీరు ఆగకుండా సాఫీగా వెళ్లాయని, దీనిని కొనసాగించి ఇంకనూ నాళాల్లో పేరుకుపోయి ఉన్న డెబ్రిస్, వ్యర్థాలను తొలగించాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. వర్షాకాలం దృష్ట్యా డెంగ్యూ, మలేరియా, సీజనల్ వ్యాధులు ప్రబలకుండా పటిష్ఠ చర్యలు తీసుకుంటూ మలేరియా విభాగం ద్వారా ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడంతో పాటు ప్రజలకు అవగాహ కల్పించాలన్నారు. ఈనెల 26న రాష్ట్ర వ్యాప్తంగా కోటి మొక్కలు నాటే కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వరంగల్‌లో 50 వేల మొక్కలను నాటుటకు చర్యలు తీసుకోవాలన్నారు. నగరంలో చేపడుతున్న నాళాల విస్తరణ, అనధికార నిర్మాణాల తొలగింపు పనులలో వేగం పెంచి వారం రోజుల్లోగా పూర్తి చేయాలని టౌన్ ప్లానింగ్ అధికారులను ఆదేశించారు. ఇటీవల అనాథల సర్వే విజయవంతంగా పూర్తి చేశారని, గృహలక్ష్మి సర్వే కూడా త్వరగా పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం నుంచి ఏ కార్యక్రమాన్ని ప్రవేశపెట్టిన నిర్లక్ష్యం వహించవద్దని సమిష్టిగా సకాలంలో పూర్తి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమీషనర్ అనిసుర్ రషీద్, ఆర్ఎఫ్ఓ పాపయ్య, ఎస్ఈ కృష్ణారెడ్డి, సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, సిటీ ప్లానర్ వెంకన్న, సెక్రటరీ విజయలక్ష్మి, బలయాలజిస్ట్ మాధవరెడ్డి, డిఎఫ్ఓ శంకర్ లింగం, డిప్యూటీ కమీషనర్లు రవీందర్, కృష్ణారెడ్డి, అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## పేద రైతు పిల్లలకి బయోస్టార్ కంపెనీ స్కాలర్ షిప్‌ల పంపిణీ

చిట్యాల, ఆగష్టు 21, ప్రభాతవార్త

నిరుపేద రైతు కుటుంబాలకు చెందిన పదిమంది పదవ తరగతి విద్యార్థులకు బయోస్టార్ కంపెనీ స్కాలర్ షిప్‌లను సోమవారం పంపిణీ చేశారు. మండలకేంద్రంలోని హైస్కూల్ విద్యార్థులకు రూ.2500ల చొప్పున అందించి ఆదుకోవాలనే లక్ష్యంతో ముందుకు వచ్చినట్లు ఆగ్రో రైతు సేవ కేంద్రం డిస్ట్రిబ్యూటర్ పువ్వాటి హరికృష్ణ, బయోస్టార్ కంపెనీ మేనేజర్ లక్ష్మణ్ పిట్ట, డిపార్ట్‌మెంట్ ఆఫీసర్లు రాకేష్, పూర్ణచందర్‌లు తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘుపతి ఆధ్వర్యంలో పంపిణీ చేయడం జరిగిందని వారు పేర్కొన్నారు. విద్యార్థులకు ఆర్థిక భరోసా కల్పించేందుకు బయోస్టార్ కంపెనీ ముందుకు వచ్చి స్కాలర్ షిప్‌లను అందించడం అభినందనీయమని ప్రధానోపాధ్యాయుడు రఘుపతి, ఉపాధ్యాయ బృందం అన్నారు. విద్యార్థులు కష్టంతో కాకుండా ఇష్టంతో చదివి తల్లిదండ్రుల కలలను సాకారం చేయాలని వారు ఆకాంక్షించారు. కార్యక్రమంలో కంపెనీ ప్రతినిధులు, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి సహకరించాలి.

ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి.

టేకుమట్ల, ఆగస్టు 21, ప్రభాతవార్త

అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేసి మండల అభివృద్ధికి సహకరించాలని ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అన్నారు. ఎంఆర్సి కార్యాలయంలో ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం సోమవారం జరిగింది. సమావేశంలో తొలుత వ్యవసాయ శాఖ, ఆర్అండ్‌బి, పంచాయితీరాజ్, మహాత్మ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం, ఆర్డబ్ల్యూఎస్, వివిధ శాఖల పని తీరుపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ప్రగతి నివేదికలను అడిగి తెలుసుకున్నారు. సర్వసభ్య సమావేశానికి గైహాజరైన అధికారులపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని పై అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ మండలంలో గత నెలలో కురిసిన భారీ వర్షాలకు దెబ్బ తిన్న పంటలను పరిశీలించి, నివేదికలను తయారు చేయాలని ఆదేశించారు. ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాల మేరకు తెగిన రోడ్లకు మరమ్మత్తులు చేపట్టి రాకపోకలను పునరుద్ధరించాలని ఆయా శాఖల అధికారులను ఆదేశించారు. నెల 26న జరిగే హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. వర్ష సకాలంలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తగు జాగ్రత్తలు పాటించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని కోరారు. సమావేశంలో వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ నాయకుల సంబరాలు



చిట్యాల, ఆగష్టు 21, ప్రభాతవార్త

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి భూపాలపల్లి నియోజకవర్గ టికెట్ కేటాయించడం పట్ల మండలకేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. ఎమ్మెల్యే రమణారెడ్డికి తిరిగి టికెట్ కేటాయించిన సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచాయా పేల్చి నాయకులు సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, రైతు మండల కన్వీనర్ రవీందర్ రావు, ఆందుకుతండా సర్పంచ్ సిద్దంకి భాస్కర్, ప్రధాన కార్యదర్శి మెరుగు సంపత్, ఏరుకొండ రాజేందర్, నాయకులు పెరుమాండ్ల రవీందర్, గుర్రపు తిరుపతి, నందు నాయక్, గుండా రవీందర్, చిలుముల రమణాచారి, పిట్టల రాజమౌళి, మొలుగూరి రాకేష్, రాజేందర్, మహిళా నాయకురాలు మల్లక్క, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### గణపురంలో..

బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థిగా గండ్ర వెంకటరమణా రెడ్డిని అధికారికంగా ప్రకటించిన సందర్భంగా గణపురం మండలకేంద్రంలో భూపాలపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, తెలంగాణ సిఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలుపుతూ బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈకార్యక్రమంలో గణపురం మండల బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## నిరసన వ్యక్తం చేసిన ఎన్‌హెచ్ఎం సిబ్బంది

ఏటూరునాగారం రూరల్ ప్రభాతవార్త:

ఏటూరునాగారం సామాజిక వైద్యశాలలో కాంట్రాక్ట్ ఔట్సోర్సింగ్ పద్ధతులలో ఎన్‌హెచ్ఎంలుగా పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు పెంచాలని, 2012 నుండి ఇప్పటి వరకు జీతాలు పెరగక పోవడంతో చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నామని, అలాగే రెగ్యులర్ చేయాలని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే జీతాలు పెంచాలని సోమవారం ఏటూరునాగారం సామాజిక వైద్యశాల ముందు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్‌హెచ్ఎంలో పనిచేస్తున్న వివిధ విభాగాలకు చెందిన గంగాధర్, భద్రయ్య, దేవేందర్, సునీల్, రాజారం, సౌజన్య హసీనా, శ్వేత, శ్రీను, ప్రభు, స్వరూప, రాకేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ నేరాల భారినపడకుండా అప్రమత్తంగా ఉండాలి

గార్ల, ఆగస్టు21 (ప్రభాతవార్త):
మహిళలు, బాలికలపై జరుగుతున్న అఘాయిత్యాలు, సైబర్ నేరాలభారిన పడకుండా అప్రమత్తంగా ఉండాలని ఎస్సై బాణోత్ వెంకన్న అన్నారు. జిల్లా ఎస్పీ శరత్‌చంద్ర పవార్ ఆదేశాల మేరకు జిల్లా షీటీం ఆధ్వర్యంలో సోమవారం స్థానిక గిరిజన బాలికల ఆశ్రమపాఠశాలలో మహిళాచట్టాలు, షీటీం ఉపయోగాలు, సైబర్‌నేరాలపై విద్యార్థినీలకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో షీటీం సిబ్బందితో కలిసి అవగాహన కల్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు ఒంటరిగా ప్రయాణిస్తున్నప్పు ఏదైనా ఆపదకు గురైన, ఎలాంటి వేధింపులకు గురైనా వెంటనే షీటీం సేవలు సద్వినియోగం చేసుకోవడానికి డయల్100, జిల్లాషీటీం నెంబర్ 8712656935 లేదా క్యూఆర్‌కోడ్ చేయవచ్చని సూచించారు. బాలికలు క్రమశిక్షణ, సామర్థ్యం, పాజిటివ్ ఆలోచనలతో అన్ని దశలలోను జీవితంలో ధైర్యంగా ముందుకు సాగాలన్నారు. ఎంచుకున్న లక్ష్యాలను నెరవేర్చుటకు కష్టపడి నిరంతరం కృషి చేయాలన్నారు. ప్రస్తుత సమాజంలో హైటెక్ మోసాలు, స్మార్ట్‌ఫోన్, యాప్‌ల ద్వారా నేరగాళ్ళు సైబర్‌మోసాలకు పాల్పడుతున్నారని, అపరిచితులు, అపరిచితుల ఫోన్‌నెంబర్ల లింక్‌ల పట్ల ప్రత్యేక జాగ్రత్తలు వహించాలని సూచించారు. సైబర్‌మోసాలభారిన పడితే వెంటనే 1930టోల్‌ఫ్రీ నెంబర్, 100కిసమాచారం అందించి వీలైనంత వరకు డబ్బులు తిరిగిపొందవచ్చని తెలిపారు. పిల్లలు, బాలికల,



మహిళల భద్రత కోసం పోలీస్‌వ్యవస్థ నిరంతరం పనిచేస్తుందని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు. ఈకార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కోటేశ్వరి, గ్రెకోట్ పిసి శ్రీనివాస్, షీటీం సిబ్బంది ఏఎస్సై ఆనందం, అరుణ, రమేష్, ఏహెచ్‌ఏయు సిబ్బంది, బరోసా లాయర్, సాహిత్య, షేర్ ఎన్జిఓ, సఖీసిబ్బంది, విద్యార్థినీలు, తదితరులున్నారు.

## రాంపూర్ గ్రామాన్ని సందర్శించిన సర్వీస్ అధికారులు



నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త
మండలంలోని రాంపూర్ గ్రామాన్ని అఖిలభారత సర్వీస్ అధికారుల బృందం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై సోమవారం సందర్శించారు. ముఖ్యంగా గ్రామంలోని జరిగిన, జరుగబోయే పనులను అధికారులను గ్రామస్తులను అడిగి తెలుసుకున్నారు. బృందంలోని సర్వీస్ అధికారులు సందీప్‌కర్ణక్, పవన్ రాహుల్, పంకజ్‌గార్గ్, భూపేంద్రసింగ్‌మీనా, నిల్మనికుమార్, శిక్షణలో భాగంగా సందర్శించినట్లు అధికారి కూచన ప్రకాష్ పేర్కొనడంతో పాటు వారికి గ్రామాలలో జరిగే అభివృద్ధి పనుల నిర్మాణం తదితర అంశాలపు వివరించారు. వీరి వెంట స్థానిక సర్పంచ్ చింతపట్ల సురేష్, పంచాయతీ కార్యదర్శి రంజిత్ సర్వీస్ బృందానికి స్వాగతం పలికారు.

## సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త
సీజనల్ వ్యాదుల పట్ల అప్రమత్తంగా ఉండాలని జిల్లా ప్రోగ్రాం అధికారి డా.మధుసూదన్ అన్నారు. మండలంలోని



కోనాపురం గ్రామంలో ఇటీవలే ఒకరికి డెంగ్యూ వ్యాది నిర్ధారణ అయింది. ఈ మేరకు చెన్నారావుపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో సోమవారం ఫ్రైడే ఫైర్ద్రైం అనే దోమల మందును పిచికారి చేసే కార్యక్రమం చేపట్టారు. ఈ మేరకు జిల్లా ప్రోగ్రాం అధికారి గ్రామాన్ని సందర్శించి నివారణ చర్యలు ఎలా చేస్తున్నారో తెలుసుకున్నారు. పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం డెంగ్యూ, మలేరియా వంటి వ్యాదులు ఎక్కువగా ప్రబలుతున్నాయన్నారు. వీటి నివారణ కోసం వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. పారిశుద్ధ్య నివారణతో పాటు సకాలంలో వ్యాది గ్రస్తులు సకాలంలో వైద్య సేవలు పొందాలన్నారు రోజువారిగా జ్వరం సర్వే చేపట్టి బాదితులను గుర్తించి మందులు పంపిణీ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నర్సంపేట సబ్ యూనిట్ మల్లేరియా అధికారి నంద, పంచాయతీ కార్యదర్శి రాజు, వైద్య సిబ్బంది, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దివ్యాంగుల సంక్షేమానికి సీఎం కేసీఆర్ కృషి



**104 మంది దివ్యాంగులకు రూ.9 లక్షల 25 వేలతో 177 ఉపకరణాలు**

**ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :
దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ కృషిచేస్తున్నారని ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ అన్నారు. ఎంపీడీఓ కార్యాలయంలో విద్యాశాఖ తరఫున 104 మంది దివ్యాంగులకు రూ. 9,25,000 లు ఖర్చుతో 177 ఉపకరణాలు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. ఇదే వేదిక పైన ఎంపీపీ 107 మంది వంట కార్మికులకు తన స్వంత ఖర్చులతో ఏకరూప రంగు కలిగిన చీరలు ఇస్తానని ప్రకటించగా మహిళలందరు చప్పట్లతో హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో విద్యా వ్యవస్థను పటిష్టం చేసేందుకు ప్రభుత్వం ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని అన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మన ఊరు మన బడి పథకంలో పాఠశాల భవనాలు, మరమ్మతులు, మరుగు దొడ్లు, వంటశాలలు నిర్మిస్తున్నారని తెలిపారు. ఉన్నత పాఠశాలలో డిజిటల్ టీవీలు అందజేత విద్యార్థులకు డిజిటల్ బోధన చేస్తున్నారని ఆమె అన్నారు. ఎన్నికల ముందుకు సిఎం కేసీఆర్ ఇచ్చిన హామీ ప్రకారం కేజీ నుండి పీజీ వరకు ఉచిత విద్యను అందిస్తున్నారని ఆమె పేర్కొన్నారు. దివ్యాంగులకు ప్రత్యేకంగా భవిత కేంద్రాలు ఏర్పాటు చేసి మానసిక, శారీరక ఇబ్బందులు ఉన్న పిల్లలకు ప్రత్యేకంగా శిక్షణ పొందిన ఉపాధ్యాయులతో బోధన చేస్తున్నారని ఆమె వివరించారు. గతంలో పదేళ్ల నుండి కేసీఆర్ రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రతి ఒక్కరిని ఆదుకుంటున్నారని తెలిపారు. రైతు బంధు, రైతు బీమా, కళ్యాణ లక్ష్మీ, షాదీ ముబారక్, కేసీఆర్ కిట్, కాళేశ్వరం ప్రాజెక్టు, మిషన్ భగీరథ, మిషన్ కాకతీయ, దళిత బంధు, బీసీ బంధు, గృహలక్ష్మీ వంటి పథకాలు ప్రవేశపెట్టి దేశంలోని అన్ని రాష్ట్రాల ప్రజలను ఆకర్షిస్తున్నారని ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఇక్బాల్, క్వాలిటి విద్యా కో ఆర్డినేటర్ బద్దం సుదర్శన్ రెడ్డి, ఎంఈఓ సామల శ్రీనివాస్ మరియు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# పాఠశాలకు బెంచీల వితరణ





కొత్తగూడ ఆగస్టు 21 ప్రభాతవార్త
మండలంలోని పొగుళ్ళపల్లి గ్రామపంచాయితీలోని బోరింగ్ తండాలో మండల పరిషత్ ప్రైమరీ స్కూల్‌కు ఆరు బెంచలను మరియు నోట్ బుక్స్‌లు ఆదే తండాకు చెందిన యువకులు అజ్మీర రాజు నాయక్, సాఫ్ట్ వేర్, భూక్య బాలు నాయక్, బ్యాంక్ ఎంప్లాయ్ ధరావత్ దేవేందర్ నాయక్, ఆర్మీ జవాన్ భూక్య పూల్‌సింగ్ నాయక్, వార్డు మెంబర్ అంగోత్ రాజేందర్ నాయక్, పీసా కమిటీ ఉపాధ్యక్షుడు వీరులు అందజేసారు. అందరూ కలిసి రూ.40 వేల సామాగ్రి అంద చేశారు. ఈ సందర్భంగా పోగుళ్ళపల్లి హెచ్ఎం గుమ్మడి లక్ష్మినారాయణ డొనేషన్ ఇచిన వారికి ఉపాధ్యాయులు సాలువాతో సన్మానించి ధన్యవాదాలు తెలిపారు. అనంతరం లక్ష్మినారాయణ మాట్లాడుతూ మీరు మరెన్నో ఉన్నత పదవులు పొందాలని, మరెంతో మందికి మీ యొక్క సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భాస్కర్, స్వప్న, వెంకన్న, రజిత, కార్యదర్శి కళ్యాణి, వార్డు మెంబర్ పూల్ సింగ్, రవీందర్. కవిత గ్రావ పెద్దలు అశోక్ గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

### బస్వాపూర్‌లో ఘోర ప్రమాదం

**-లారీ ఢీకొని వ్యక్తి అక్కడికక్కడే మృతి**



కాటారం, ఆగస్టు 21, ప్రభాతవార్త
జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని బస్వాపూర్‌లో సోమవారం రాత్రి ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. టిఎస్25టి1656 అనే నెంబర్ గల లారీ ఏపి36ఏయు4569అనే డిస్కవర్ ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టడంతో మహముత్తారం మండలం ఉట్లపల్లి గ్రామానికి చెందిన బీసుల పోచయ్య(45) అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. సంఘటన స్థలానికి పోలీసులు చేరుకొని వివరాలు సేకరిస్తున్నారు. మృతదేహాన్ని పోస్ట్‌మార్టం నిమిత్తం మహదేవపూర్ సామాజిక ఆసుపత్రికి తరలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ తెలిపారు.

### రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

మహముత్తారం, ఆగస్టు 21, ప్రభాతవార్త
మహముత్తారం మండలంలోని యత్నారం గ్రామానికి చెందిన ఆసోదల శ్రీకాంత్(30) అనే వ్యక్తి ఆదివారం రాత్రి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. యామన్‌పల్లిలోని శ్రీకాంత్ అక్క, బావ ఇంటికి వెళ్లి వస్తానని చెప్పి ఇంట్లో నుండి బయలు దేరినట్లు తెలిపారు. రాత్రి సుమారు 11గంటల ప్రాంతంలో యత్నారం నుండి నిమ్మగూడెం వెళ్లే రోడ్డుపై శ్రీకాంత్ ప్యాషన్ ప్రో వాహనం అతివేగంగా అజాగ్రత్తగా నడపడం వల్ల కిందపడినట్లు గ్రామస్తులు గమనించి సమాచారం ఇచ్చినట్లు తెలిపారు. కాగా శ్రీకాంత్ భార్య మానస 100పడకల ఆసుపత్రికి చికిత్స నిమిత్తం తీసుకురాగా చికిత్స పొందుతూ సోమవారం ఉదయం సుమారు 8గంటల ప్రాంతంలో మృతి చెందినట్లు తెలిపారు. మృతుని ఆసోదల మానస ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు మహముత్తారం(అడవిముత్తారం) ఎస్ఐ సుధాకర్ దాసరి తెలిపారు.

### పేకాట ముఠా అరెస్ట్

సీరోలు, ఆగస్టు21, ప్రభాతవార్త
మండలంలోని రహస్యస్థావరంలో పేకాట ఆడుతున్న ముఠాను అరెస్ట్‌చేసినట్లు ఎస్సై రమాదేవి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విశ్వసనీయ సమాచారం మేరకు మండలంలోని నల్లెల గ్రామంలో ఉపేందర్ అనే వ్యక్తి ఇంటి ఆవరణలో పేకాట ఆడుతున్నారనే సమాచారం మేరకు వెళ్లి రైడ్ చేయగా పేకాట ఆడుతున్న నలుగురు ఉపేందర్, కళ్యాణ్, రాజేష్, నవీన్‌లను అదుపులోకి తీసుకొని పేక ముక్కలతోపాటు రూ.10వేలను సీజ్‌చేసి వారిపై కేసు నమోదు చేయడం జరిగిందన్నారు.

### ఘనంగా సర్వాయిపాపన్నగౌడ్ జన్మదిన వేడుకలు

నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త
తొలిబహుజన యోదుడు సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలు మండల కేంద్రంలోని ఆ సంఘం మండల అధ్యక్షుడు పెరుమాండ్ల రాజ్‌కుమార్‌గౌడ్ అధ్యక్షతన సోమవారం ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న గౌడజన హక్కుల పోరాట సమితి మోకుదెబ్బ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అనంతుల రమేష్‌గౌడ్ మాట్లాడుతూ 17వ శతాబ్దంలో మొగులాయిల పాలనతో బహుజన వాదంతో ఆనాడే గౌడ, కుమ్మరి, కమ్మరి, మాదిగ, దూదెకుల సబ్బండ వర్గాలను ఏకం చేసి బహుజనుల రాజ్యాధికారమే లక్ష్యంగా ముందుకు సాగి పోరాడిన మహనీయుడు సర్వాయిపాపన్నగౌడ్ అని ఆయన గుర్తు చేశారు. పాపన్నగౌడ్ చేసిన పోరాటాన్ని స్ఫూర్తిగా తీసుకొని గౌడ కులస్తులు ఐక్యతతో అన్ని సాధించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మోపాయిడ్ వాహనాలు, సేఫ్టిమోకులను గౌడ కులస్తులకు ఉచితంగా ఇవ్వాలని ఆయన కోరారు. రైతుబంధు మాదిరిగానే గీతబంధు ప్రకటించి అమలు చేయాలన్నారు. ముందుగా పాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళి అర్పించడంతో పాటు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు గోపగాని వెంకటేశ్వర్‌గౌడ్, డివిజన్ అధ్యక్షుడు కందుల శ్రీనివాస్‌గౌడ్, నాయకులు మద్దెల సాంబయ్యగౌడ్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పంజాల వెంకట్‌గౌడ్, ఉపాధ్యక్షుడు మచ్చిక రవీందర్‌గౌడ్, మండల నాయకుడు తడుకఅశోక్‌గౌడ్, కొమురయ్యగౌడ్, సదానందంగౌడ్, రాజమల్లుగౌడ్, రమేష్‌గౌడ్, ఆనందం గౌడ్, శ్రీనివాస్‌గౌడ్, రత్నాకర్‌గౌడ్, రాముగౌడ్, సునీల్‌గౌడ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ టికెట్ పుట్ట మధూకర్‌కే..

**-ప్రకటించిన ముఖ్యమంత్రి కేసిఆర్**

**-మండలాల్లో బిఆర్ఎస్ శ్రేణుల సంబరాలు**

**కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ టికెట్ పుట్ట మధూకర్‌కు ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటిచడంతో కాటారం మండలకేంద్రంలో సోమవారం బిఆర్ఎస్ శ్రేణులు సంబరాలు నిర్వహించుకున్నారు. మండలకేంద్రం లో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు తోట జనార్ధన్ ఆధ్వర్యంలో బాణసంచా పేల్చి, తీపి పంపకాలు చేసుకొని సంబరాలు నిర్వహించుకున్నారు. బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఇంచార్జ్, పెద్దపల్లి జడ్పీ ఛైర్మన్ పుట్ట మధూకర్‌కు బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ ప్రకటించడం పట్ల బిఆర్ఎస్ నాయకలు, కార్యకర్తలు ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేసుకున్నారు. ఈకార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**మహాముత్తారంలో..**

ముఖ్యమంత్రి కేసిఆర్ మంథని ఎమ్మెల్యే బిఆర్ఎస్ టికెట్ పుట్ట మధుకు కేటియించడం పట్ల మహాముత్తారం మండలంలోని యామన పల్లి చౌరస్తాలో బిఆర్ఎస్ మండల అధ్యక్షులు కల్వచర్ల రాజు ఆధ్వర్యంలో బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించుకు న్నారు. పుట్ట మధు గెలుపు కోసం తెలంగాణ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి ఇంటింటికి తెలియజేయాలని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రైతుబంధు మండల అధ్యక్షుడు మార్క రాము గౌడ్, మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ రాధారపు స్వామి, మహాముత్తారం ఎంపిటీసీ శ్రీపతి సురేష్, మండల యూత్ అధ్యక్షుడు జాటోత్ జైపాల్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి జాడి రాజబాబు, సీనీయర్ నాయకులు జాటోత్ జగన్ నాయక్, పిలుమరి మల్లన్న, అజ్మీర పూల్‌సింగ్ నాయక్, శ్రీరాం నాయక్, బోడ బాలాజీ నాయక్, మండల ఉపాధ్యక్షులు



అంబాల రాజబాబు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షుడు వావిళ్ల చంద్రయ్య, మేడిపల్లి సతీష్, జాడీ రాజయ్య, రేగ రమేష్, పులిసే గణప్త్, వేముల బాలక్రృష్ణ, బూతం మధూకర్, దయ్యాల మీనా-బాపు, కుర్రాళ్ల సమ్మయ్య, బౌతు లచ్చయ్య, కట్లమడిగ రాజు, రాజనాల శంకర్, అట్టెం చంద్రయ్య, జాడి లచ్చయ్య, రత్నం పోచయ్య, జాడీ రాజేష్, పూజారి వెంటకరాజు, మానేట ఇమహేందర్, అరచేరాలు రాంబాబు, వాసంపల్లి నరసయ్య, పుట్టల రాజయ్య, బానోతు రవీందర్, జాడీ సురేస్, పంగ వంశీ, కల్వచర్ల రాజేష్, కడిన రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల్లో ఓటర్ జాబితా ప్రచురణ



**-18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలి**

**-సమీక్షా సమావేశంలో తహాశీల్దార్ శ్రీనివాసులు**

**మల్హర్‌రావు, ఆగష్టు 21, ప్రభాతవార్త**

మండలంలోని మొత్తం 27పోలింగ్ కేంద్రాల్లో సోమవారం ముసాయిదా ఓటర్ల జాబితాను పోలింగ్ కేంద్రాల వారీగా ప్రచురించినట్లు తహాశీల్దార్ శ్రీనివాసులు తెలిపారు. సోమవారం మండలకేంద్రమైన తాడిచర్లలోని తహాశీల్దార్ కార్యాలయంలో బిఎల్ఓలతో సమీక్షా సమావేశం నిర్వహించి మాట్లాడారు. మండల వ్యాప్తంగా మొత్తం 22పోలింగ్ స్టేషన్‌లలో పురుషులు 10173, స్త్రీలు 10253 మొత్తం 20425మంది ఓటర్లుగా నమోదై ఉన్నారని తెలిపారు. కాగా నేటి నుంచి సెప్టెంబర్ 19వరకు ఓటర్ల జాబితాలో సవరణలు చేయడం జరుగుతుందని, ఓటర్ల నమోదు, సవరణలు ఫారం 6,7,8 ద్వారా ఓటర్ల జాబితాని సవరణ జరుగుతుందని అన్నారు. తేది 01.10.2023నాటికి 18సంవత్సరాలు నిండిన యువతీ, యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలన్నారు. ఆగష్టు 26, 27, సెప్టెంబర్ 2, 3తేదీల్లో 22పోలింగ్ స్టేషన్‌లలో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం ఉంటుందని, ఆయా తేదీల్లో పోలింగ్ కేంద్రాల్లో బిఎల్ఓలు అందుబాటులో ఉంటారని, కావున ప్రజలు ఓటరు నమోదు, సవరణలు సద్వినియోగం చేసుకోవాలని తహాశీల్దార్ తెలిపారు. ఈకార్యక్రమంలో గిర్ధావర్ సరిత, బిఎల్ఓలు పాల్గొన్నారు.

## నాగులమ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు

**మల్హర్‌రావు, ఆగష్టు 21, ప్రభాతవార్త**

మండలంలోని కొయ్యూరు కోయకుంట నాగులమ్మ ఆలయంలో సోమవారం నాగుల చవితిని పురస్కరించుకొని



మండలంలోని ఆయా గ్రామాల్లోని ప్రజలు, మహిళలు, పెద్ద ఎత్తున ప్రత్యేక పూజలు నిర్వహించారు. తాడిచర్లలోని ఓసిపి బ్లాక్-1 పనులు నిర్వహిస్తున్న ఏఎమ్మార్ ప్రాజెక్టు నుండి మహేశ్వర్ రెడ్డి ఆదేశాల మేరకు మైన్ ప్రసిడెంట్ ప్రభాకర్ రెడ్డి నాగుల మ్మ ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు సమర్పించారు.

## డిపిఓను సన్మానించిన కార్యదర్శులు

**మల్హర్‌రావు, ఆగష్టు 21, ప్రభాతవార్త**



స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సిఎం కేసిఆర్ చేతుల మీదుగా జిల్లా ఉత్తమ పంచాయతీ అధికారిగా అవార్డు పొందిన జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలత సోమవారం మండలకేంద్రలంలోని మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన శానిటేషన్, గృహలక్ష్మీ దరకాస్తులపై సమీక్ష సమావేశానికి హాజరవగా సమావేశం అనంతరం మండల పంచాయతీ కార్యదర్శులు డిపిఓ ఆశాలతను ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో ఎంపిపి చింతలపల్లి మల్హర్‌రావు, ఎంపిడిఓ నర్సింహమూర్తి, ఎంపిఓ విక్రమ్, అన్ని గ్రామాల పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

# ఆధ్యాత్మిక శోభ.. భక్తిశ్రద్ధలతో నాగుల పంచమి



**-కిక్కిరిసిన ఆలయాలు**

**-పుట్టల్లో పాలుపోసి నాగదేవతలకు పూజలు చేసిన భక్తులు**

**పరకాల, ఆగష్టు 21, ప్రభాతవార్త**

నాగుల పంచమికి హైందవ సంస్కృతిలో ఎంతో ప్రాముఖ్యత ఉన్నది.పంచమి నాడు నాగదేవతలను ఆరాదిస్తే కోరిన కోరికలు తీరుతాయన్నది హిందువుల నమ్మకం.నాగ పంచమి సోమవారం పరకాల పట్టణ ప్రజలు భక్తి శ్రద్ధలతో జరుపుకున్నారు.ప్రధాన ఆలయాలన్నీ భక్తులతో కిటకిటలాడాయి.పట్టణంలో నాగుల పంచమి సోమవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు.ఉదయం నాగదేవత ఆలయం వద్ద పాలాభిషేకం నిర్వహించారు.హిందూ సంప్రదాయంలో మహిళలు అత్యంత ముఖ్యమైన పండుగగా భావించే నాగుల పంచమిని ఉదయమే సాంప్రదాయ దుస్తులలో అలంకరించుకొని,సమీపంలోని నాగుల పుట్ట వద్ద పాలు పోశారు.నాగదేవతకు ఇష్టమైన నైవేద్యం సమర్పించారు.నాగదేవతను పూజించడం వల్ల కుటుంబం అంతా సుఖ సంతోషాలతో ఉంటుందని విశ్వసించారు.

**కుంకుమేశ్వరాలయంలో ప్రత్యేక పూజలు..**

శ్రావణ తొలి సోమవారం సందర్భంగా పట్టణంలోని భవాని కుంకుమేశ్వర స్వామి ఆలయంలో అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా స్వామి వారికి మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం,అమ్మ వారికి కుంకుమార్చనలు,విశేష పూజలను అర్యకులు కోమాళ్ళపల్లి సంపత్ కుమార్ శర్మ శాస్త్రోక్తంగా నిర్వహించారు.అనంతరం వివిధ రకాల పూలతో స్వామి వారిని అలంకరించారు.ఈ కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ గందె వెంకటేశ్వర్లు, సిబ్బంది పాల్గొన్నారు.




## ముఖ్యమంత్రి కేసిఆర్‌కు కృతజ్ఞతలు

**-బిఆర్ఎస్ నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి**

**కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త**



బిఆర్ఎస్ మంథని ఎమ్మెల్యే టికెట్ పుట్ట మధూకర్‌కు సిఎం కేసిఆర్ ప్రకటించడం పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్‌కు బిఆర్ఎస్ మంథని నియోజకవర్గ మహిళా ప్రధాన కార్యదర్శి రత్న సౌజన్య రెడ్డి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ..తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసిఆర్ సారధ్యంలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో పాటు పుట్ట మధు చేసిన, చేయబోయే అభివృద్ధి కార్యక్రమాలను మహిళా నాయకత్వంతో ఇంటింటా తిరిగి అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు. రానున్న ఎన్నికల్లో మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధూకర్‌ను గెలిపించుకోవడమే తమ ప్రధాన ధ్యేయమని సౌజన్య రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## ఎస్ఐ అభినవ్‌ని కలిసిన డిసిసి కార్యదర్శి



**కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త**

కాటారం ఎస్ఐగా ఎం.అభినవ్ నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టడంతో సోమవారం డిసిసి కార్యదర్శి, చింతకాని మాజీ ఎంపిటీసీ కొసరి భాస్కర్, చింతకాని సర్పంచ్ ఫిరోజ్ ఖాన్(బాబా) ఆధ్వర్యంలో మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈసందర్భంగా వారు శుభాకాంక్షలు తెలియజేసి, శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సమ్మయ్య, ఎల్లయ్య, కిరణ్, లస్మయ్య, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా పంచాయతీ అధికారిణీకి సన్మానం



**కాటారం, ఆగష్టు 21, ప్రభాతవార్త**

జయశంకర్ భూపాలపల్లి జిల్లా పంచాయతీ అధికారిణీ ఆశాలతకు రాష్ట్ర స్థాయి అవార్డు తీసుకున్న సందర్భంగా ఎంపిఓల సంఘం ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించినట్లు ఎంపిఓల సంఘం అధ్యక్షుడు, కాటారం ఎంపిఓ ఆర్.ఉపేంద్రయ్య సోమవారంత తెలిపారు. ఈమేరకు డిపో ఆశాలతను ఎంపిఓలు శాలువాతో ఘనంగా సన్మానించి శుబాకాంక్షలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో జిల్లాలోని ఆయా మండలాల ఎంపిఓలు, తదితరులు పాల్గొన్నారు.




# రెండో ఏఎన్ఎంల పట్ల కేసీఆర్ ప్రభుత్వం నిర్లక్ష్యం

ప్రభాతవార్త- హన్మకొండ:
బోనాలతో నిఅఎన్ఎంలపై కేసిఆర్‌ది సవితితల్లి ప్రేమ సరికాదని ఏఐటియూసి జిల్లా ప్రధాన కార్యదర్శి గన్నాపు రమేష్, సెకండ్ ఏఎన్ఎం వరంగల్ జిల్లా అధ్యక్షురాలు గోపు సుజాత అన్నారు. శ్రావణ సోమవారమును సైతం లెక్కచేయకుండా బోనాలతో సెకండ్ ఏఎన్ఎంలు ఏకశీల పార్కు వద్ద సమ్మెలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో గత 20 సంవత్సరాల నుంచి చాలిచాలని వేతనాలు తీసుకుంటూ కుటుంబ పోషణ కష్టం అయినప్పటికీ ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడంలోగానీ, రాష్ట్రానికి అవార్డులు తీసుకురావడంలో గానీ కాంట్రాక్టు, ఔట్‌సోర్సింగ్ ఏఎన్ఎంల పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. ఏఎన్ఎంలను అందరిని ఎలాంటి షరతులు లేకుండా బేషరతుగా రెగ్యూలర్ చేయాలని, ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్ వెంటనే రద్దు చేయాలని అన్నారు. ఏఎన్ఎంలకు ఉద్యోగ భద్రత కల్పించాలని ప్రమాదబీమా 50లక్షలు ఇవ్వాలని, దురదృష్టవశాత్తు ఎవరైనా మరణిస్తే వారి కుంటుంబంలో ఒకరికి ప్రభుత్వం ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ



కార్యక్రమంలో సెకండ్ ఏఎన్ఎంలు కొంగర సాలమ్మ, చంద్రకళ, లలిత, నాగలక్ష్మి, రజిత, శ్వేత, సుజాత, కరుణ, లలిత, వరంగల్ జిల్లాఓని సెకండ్ ఏఎన్ఎంలు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన బిఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త
తెలంగాణ ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్‌గా హైదరాబాద్‌లో సోమవారం పదవీ బాధ్యతలు చేపట్టిన డాక్టర్ ఎన్ సుధాకర్ రావును రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి అండ్ ఆర్‌డబ్ల్యూఎస్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, మండల బిఆర్ఎస్ నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి గజ మాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ



కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు మునావత్ నర్సింహనాయక్ , ఎంపీపీ జినుగు అనిమి రెడ్డి, జెడ్పిటీసీ రంగు కుమార్ గౌడ్, మండల రైతు బంధు అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ ఉపాధ్యక్షులు ఎండి నయీం, సర్పంచ్ కోదాటి దయాకర్ రావు, పిఏసిఎస్ డైరెక్టర్ ఆవుల కేశవరెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు బొడ్డు రంగయ్య, పార్టీ నాయకులు సంకినేని ఎల్లస్వామి, చందు రామ్ పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ సభ్యత్వం ఉంటే చాలు..!

**-సంక్షేమ పథకాలకు అర్హులు !**

**-పరకాల మైనార్టీ బంధులో తేటతెల్లం !**

(పరకాల-ప్రభాతవార్త)
టిఆర్ఎస్ పార్టీలో సభ్యత్వం ఉంటే చాలు రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలకు అర్హత సాధించినట్లే. ఇటీవల కాలంగా సంక్షేమ పథకాలకు అర్హులుగా వారినే ఎంపిక చేశారని పలువురు దరఖాస్తుదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దళిత బంధు, బీసీ బంధు అంటూ అర్హులుగా బిఆర్ఎస్ పార్టీకి చెందిన వారినే ఎంపిక చేశారని పరకాల నియోజకవర్గ అది నిజం బట్టడం గమనార్హం. తాజాగా ఆదివారం మైనార్టీ బంధు కింద పరకాల నియోజకవర్గం చెందిన కులవృత్తులు, చేతివృత్తులు అంటూ రూ. లక్ష చొప్పున 13 మందికి చెక్కులు పంపిణీ చేయడం పట్ల పలువురు మైనార్టీ వర్గీయులు నిరసన వ్యక్తం చేస్తున్నారు. పట్టణానికి చెందిన రూ. లక్ష రూపాయల లబ్ధిదారుల్లో మండల స్థాయిలో బిఆర్ఎస్ పార్టీకే చెందిన వారు ఉండడంతో మైనార్టీ వర్గీయులు విస్మయానికి గురి అయ్యారు. సోమవారం నాటి దిన పత్రికలలో పరకాలకు చెందిన రూ. లక్ష చెక్కులు అందుకున్న వారి ఫోటోలు చూసి నిజమైన అర్హులు వాళ్లేనా? అని ఎమ్మెల్యేను దుయ్యబడుతున్నారు. సోమవారం ఆ పార్టీ నాయకులను కొందరు లబ్ధిదారులు నీలదిసి అడగడం కనిపించింది. మరో విడతలో అందరికీ వస్తాయని సర్ది చెప్పి తప్పించుకోవడం గమనార్హం. ప్రభుత్వ పథకాలు లబ్ధి పొందాలంటే సదరు ఓటరు టిఆర్ఎస్ సభ్యత్వం కలిగి ఉండాలనేది ఆ పథకాల ఎంపిక దారుల తీరు చూస్తే విశదమవుతుందని పలువురు విమర్శిస్తున్నారు. మైనార్టీ రుణాల కోసం దరఖాస్తు చేసుకోవాల్సిన అవసరం లేదని చెప్పిన పాలకులు వాటిని ఎందుకు పరిగణంలోకి తీసుకోలేదని ప్రశ్నస్తున్నారు. దరఖాస్తుల పేరిట ఖజానా నింపుకోవడానికేనా? అని నిరుపేద మైనార్టీ వర్గీయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## పరకాలకు చల్లా

– బిఆర్ఎస్ సంబరాలు

పరకాల, ఆగస్టు 21, ప్రభాతవార్త
పరాకల సెగ్మెంట్‌లో అభ్యర్థిగా టిఆర్ఎస్ పార్టీ ఖరారు చేసింది. సిట్టింగ్ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డికికే టికెట్ కేటాయించింది. పరకాల సెగ్మెంట్‌లో చల్లా ధర్మారెడ్డికి మూడోసారి కూడా విజయం ఖాయమని ఈ సందర్భంగా సోమవారం పరకాల బస్‌స్టేషన్ చౌరస్తా సెంటర్ వద్ద ఆ పార్టీకి చెందిన నాయకులు బాణాసంచాకల్చి సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఒకరికొకరు స్వీట్లు తినిపించుకుంటూ హర్షం వ్యక్తం చేశారు. అనంతరం మాట్లాడుతూ ఎవరు ఎన్నిక ట్రిక్‌లు చేసిన తెలంగాణలో బిఆర్ఎస్ హ్యాట్రిక్ కొట్టడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఒకప్పుడు తెలంగాణ కరువు కాటాకాలకు నిలయంగా ఉండేదని, నేడు కరువు అనే పదాన్ని డిక్లనరీ నుండి తొలించిన నాయకుడు సీఎం కేసిఆర్ అని కొనియాడారు. సీఎం కేసిఆర్ నాయకత్వంపై విశ్వసనీయత పెరిగిందని తెలిపారు. ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నియోజకవర్గంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పకడ్బందీగా అమలు చేస్తున్నారని తెలిపారు. మూడవసారి పరకాలలో హైట్రిక్ కొట్టడం ఖాయమని పేర్కొన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీకి నాయకులు లేని దిక్కులేని పార్టీగా మారిందన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఆ సామాన్యుడు చల్లా ధర్మారెడ్డి !

**-ఓటమి నుంచి గెలుపు బాటలో**

**-పార్టీ మారి విజయ యాత్ర !**

(పరకాల-ప్రభాతవార్త)
పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అసమాన్యుడని అంటున్నారు. ఓటమి నుంచి గెలుపు బాట వేసుకున్న సారధి అని కొనియాడుతున్నారు. భూపాలపల్లి



నియోజకవర్గంలోని శాయంపేట మండలం ప్రగతి సింగారం గ్రామానికి చెందిన ఆయన 1998లో రాజకీయ అరంగ్రేటం చేసి, 2012లో జరిగిన ఉప ఎన్నికల్లో పోటీ చేసి ఓటమిపాలయ్యారు. 2014లో టిడిపి తరపున గెలుపు సాధించారు. అనంతరం టిఆర్ఎస్ పార్టీలో చేరారు. 2018లో తిరిగి రెండవసారి విజయం సాధించారు. ప్రస్తుతం ఎమ్మెల్యేగా ఆయన కొనసాగుతున్నారు.

## సంబరాలు జరుపుకున్న బిఆర్ఎస్ నాయకులు

రాయపర్తి, ఆగస్టు 21, ప్రభాతవార్త
పాలకుర్తి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా మండల బిఆర్ఎస్ నాయకులు సోమవారం మండల కేంద్రంలోని బస్టాండ్ అవరణలో మిఠాయిలు పంపిణీ సంబురాలు చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, రాయపర్తి మాజీ సర్పంచ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండీ ఉస్మాన్, ఐత కుమార్, ఎండీ మోహినిద్దీన్, గుగులోతు రవి నాయక్, పోలేపక భిక్షపతి, మంద యాకుబ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ప్రధానమంత్రి ర్త్రాష బాల పురస్కారానికి దరఖాస్తు ఆహ్వానం

– జిల్లా సంక్షేమ అదికారి కే.మధురిమ

ప్రభాతవార్త- హన్మకొండ:
ధైర్యసాహసాలు, క్రీడలు, సామాజిక సేవ, సైన్స్ టెక్నాలజీ, పర్యావరణం, కళలు, సంస్కృతి తదితర అంశాలలో ప్రతిభ కనబరిచిన బాలబాలికలకు(2023) సంవత్సరానికి గాను ప్రధాన మంత్రి రాష్ట్రీయ బాల పురస్కారాలను భారత ప్రభుత్వం ప్రధానం చేయనున్నట్లు జిల్లా మహిళలు, పిల్లలు దివ్యాంగులు వయోవృద్ధుల సంక్షేమాధికారి కే.మధురిమ తెలిపారు. దరఖాస్తులను ఆన్లైన్లో మాత్రమే చేయాలని, లాగిన్ అయ్యి వివరాలు నమోదు చేయాలని, ఇట్టి దరఖాస్తులను ఆన్లైన్లో చేసుకొనుటకు ఈ అవార్డులకు 18 ఏళ్లలోపు బాలబాలికలు అర్హులని జిల్లా సంక్షేమాధికారి వెల్లడించారు. మరిన్ని వివరాలకు జిల్లా సంక్షేమాధికారి కార్యాలయము గ్రౌండ్ ఫ్లోర్ జీ-1 సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయము హన్మకొండలో సంప్రదించాలని తెలిపారు.

## మానవత్వం చాటుకున్న చీఫ్‌విప్ దాస్యం



ప్రభాతవార్త- హన్మకొండ:
ఆదవలో ఆపద్బాంవుడిలా కొల్లూరి అనిల్ ఆరోగ్యానికి అండగా ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్ అండగా నిలిచారు. లివర్ ట్రాన్స్‌ప్లాంటేషన్ కోసం రూ. 2లక్షల50వేల ఎల్‌వోసిని అందజేశారు. వరంగల్ పశ్చిమ నియోజకవర్గం శాయంపేటకి చెందిన నిరుపేద కుటుంబానికి చెందిన కొల్లూరి అనిల్ గత కొన్ని రోజులుగా లివర్ సంబంధిత సమస్యతో బాధపడుతున్నాడు. అని వెంటనే ఆపరేషన్ చేయాలని డాక్టర్స్ సూచించడంతో వారు బాధపడుతూ మాది నిరుపేద కుటుంబం ఇప్పటికే ఆర్థిక ఇబ్బందులతో సతమతం అవుతున్న ఆ కుటుంబానికి ఎల్‌వోసీ మంజూరి చేసి అతని తండ్రి స్వామికి అందజేశారు. ఈ కార్యక్రమంలో లైబ్రేరీ చైర్మన్ అజీజ్‌ఖాన్, మాజీ కార్పొరేటర్ శివశంకర్ పాల్గొన్నారు.

## భంగపడిన ఆశావాహులు!

పరకాల- ప్రభాతవార్త



పరకాల సెగ్మెంట్‌లో నాగుర్ల వెంకటేశ్వర్‌రావుకే టికెట్ కేటాయించాలని డిమాండ్ చేసిన ఆశావాహులకు నిరాశే మిగిలింది. కొద్ది కాలంగా తమ సామాజిక వర్గానికి చెందిన వారికే ప్రాధాన్యత నివ్వాలని సమావేశాలు నిర్వహించి బహిరంగ ప్రకటనలు చేసిన సందర్భంగా నాగుర్లకే అభ్యర్థిత్వం ఖరారు చేస్తారని ఆ సామాజిక వర్గాయులు ఆశాపడ్డారు. రాష్ట్రంలోని మూడు ప్రధాన పార్టీల్లో అభ్యర్థులు ఎంపిక ప్రక్రియ బిఆర్ఎస్ జాబితాను విడుదల చేసి సంచలనం సృష్టించింది. పరకాల నియోజకవర్గం నుంచి సెట్టింగ్ ఎమ్మెల్యేనే అభ్యర్థిగా ఖరారు చేయడంతో ఆ పార్టీ ఇరు వర్గాలలో సందిగ్ధ పరిస్థితి నెలకొంది. ఇన్నాళ్లు తమ సామాజిక వర్గానికి చెందిన ఉద్యమ నేతకే పరకాల టికెట్టు ఇవ్వాలని డిమాండ్ చేస్తున్న వారికి ఆశాభంగం ఏర్పడింది. అయితే దీంతో ఆ సమాజిక వర్గానికి చెందిన ఓట్టు తేలిపోయే అవకాశాలు కూడా మెండుగా ఉంటాయని రాజకీయ విశ్లేషకులు భావిస్తున్నారు. నియోజకవర్గంలో తమ సామాజిక వర్గానికి ఓట్లు అధిక సంఖ్యలో ఉన్నాయని వారు పేర్కొంటూ వస్తున్నారు. కాగా రాభోయే ఎన్నికల్లో సిట్టింగ్ ఎమ్మెల్యేకే హైటెక్ కానుందా? లేదా అని రాజకీయ విశ్లేషకులు తేల్చలేకపోతున్నారు.

# నమ్మించి మోసం చేయడంలో కేసిఆర్ దిట్ట

**- రేవూరి ప్రకాష్‌రెడ్డి**



**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

రైతులను నమ్మించి మోసం చేయడంలో కేసిఆర్ దిట్ట అని మాజీ ఎమ్మెల్యే బిజెపి రాష్ట్ర నాయకులు రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. సోమవారం పద్మశాలి గార్డెన్స్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన మార్తినేని ధర్మారావు, రేవూరిలు మాట్లాడుతూ నీతి నిజాయితికి మారుపేరు రేవూరి ప్రకాష్‌రెడ్డి అని, ఓంకార్‌పై గెలిచి చరిత్ర సృష్టించారన్నారు. నర్సంపేట నియోజకవర్గ అభివృద్ధికి బాటలు వేసింది రేవూరి అని చెప్పడంలో ఎలాంటి అతిశయోక్తి లేదన్నారు. రైతాంగ సంక్షేమానికి కేంద్రం ఇస్తున్న సబ్సిడీలను తామే ఇస్తున్నట్లుగా ప్రచారం చేసుకుంటున్న దగాకోరు ప్రభుత్వం బిఆర్ఎస్ అన్నారు. కిసాన్ సమ్మన్ నిధి విత్తనాలు ఎరువులు, యంత్రాలపై సబ్సిడీ కేంద్రం ఇస్తుంటే సొమ్మొకరిది. సోకకరిది అన్న చందంగా బిఆర్ఎస్ సర్కారు వ్యవహరిస్తు ందన్నారు. ఈ ప్రభుత్వాన్ని గద్దె దింపితేనే రైతులు నిజమైన అభివృద్ధి జరుగుతుందన్నారు. రైతులను నమ్మించి మోసం చేయడంలో కేసిఆర్ ఆరితేరిపోయారు. మాయమాటలతో రైతులను మరోసారి మభ్యపెట్టడానికి సిద్దమయ్యారు. కపట ప్రేమను చూపిస్తూ కల్లబొల్లి మాటలు చెబుతున్నారు. రైతాంగ అభివృద్ధి కోసం కేంద్రం అమలు చేస్తున్న పథకాలను రాష్ట్ర ప్రభుత్వ పథకాలుగా చెప్పుకోవడం కేసిఆర్ దిగజారుడుతనానికి నిదర్శనం. రైతాంగ సమస్యలను పట్టించుకోవ డంలో విఫలమైన కేసిఆర్ అధికారంలోకి రాగానే రైతులకు ఎరువులు, విత్తనాలను పూర్తి ఉచితంగా ఇస్తానని ఏప్రిల్ 13, 2017 లో చెప్పిన మాట నిలబెట్టుకోలేదన్నారు. రేవూరి ప్రకాష్‌రెడ్డి, చిన్నప్పుడు అన్నింటికి జిందాతిలస్మాత్ మందు అన్నట్లు రైతులకు ఒక్క రైతుబంధు పేరు చెప్పి కాలం వెల్లదీశారన్నారు. రుణమాఫీ విషయంలో జాప్యం చేసి ఎన్నికల ముందు తూతూ మంత్రం గా ప్రకటించడంతో రైతులకు వడ్డీలు పేరు కుపోయాయి అన్నారు. అసలు అలాగే మిగిలి వడ్డీలు చెల్లించేక రైతులకు బ్యాంకు ఎగవే తదారులుగా మార్చారని మండిపడ్డారు. గిట్టు బాటు ధర కల్పించకుండా దాని కోసం అడిగని రైతులకు బేడీలు వేసిన చరిత్ర బిఆర్ఎస్‌కు ఉందన్నారు. బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

## విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం

**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**



విద్యారంగ సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం అయిందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నర్సంపేట పట్టణంలోని గెస్ట్‌హౌస్ నుండి ఆర్డీవో ఆఫీస్ వరకు పెద్ద ఎత్తున ర్యాలీ చేసి అనంతరం విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని ఆర్డిఓ ఆఫీస్ ముందు ధర్నా చేసి వినతిపత్రం అందించారు. అనంతరం ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్ అధ్యక్షతన సమావేశంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాట్లాడుతూ 12 వందల మంది విద్యార్థుల ఆత్మ బలిదానంతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రం నేడు కుటుంబ పాలన సాగుతుందని ఆయన అన్నారు. అంతేకాకుండా బంగారు తెలంగాణ పేరుతో రాష్ట్రాన్ని మొత్తం అప్పుల పాలు చేస్తూ విద్యారంగాన్ని పూర్తిగా ధ్వంసం చేస్తున్నటువంటి ప్రభుత్వం అన్నారు. గతంలో ఎస్ఎఫ్ఐ వరంగల్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 5 రోజుల పాటు ఎస్ఎఫ్ఐ సైకిల్ 386 కిలో మీటర్ల యాత్రను నిర్వహించి వివిధ రకాల సమస్యలను అధ్యయనం చేయడం జరిగింది. రానున్న ఈ టీఆర్ఎస్ ప్రభుత్వానికి విద్యార్థి లోకమంతా అట్లాగే యువత బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి శివరాత్రి ప్రశాంత్, నాయకులు ప్రవీణ్, రవితేజ, తరుణ్, రాజేందర్, పరమేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పోరాటాలతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం

**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**



నర్సంపేట మున్సిపాలిటీ పరిధిలో ఉన్న కార్మికుల సమస్యలు పరిష్కరించాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ అన్నారు. నర్సంపేట పట్టణంలోని మున్సిపాలిటీ పరిధిలో కార్మికులు రెండో విడతగా సోమవారం 50 మంది కార్మికులు బిఆర్‌టియు నుండి సిఐటియులో చేరారు. దీనికి ముఖ్య అతిథిగా హాజరైప సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు హన్మకొండ శ్రీధర్ మాట్లాడుతూ నర్సంపేట మున్సిపాలిటీలో పని చేస్తున్న కార్మికులు అనేక ఇబ్బందులు పడుతున్న అధి కారులు పట్టించుకునే పరిస్థితి లేదని అన్నారు. కార్మికులకు ఇవ్వాల్సినటువంటి సబ్బులు, బట్టలు, నూనె, ,చీపుర్లు, పారలతో పాటు పనిచేసే కార్మికులకు కనీసం ఉపయోగించుకునేటువంటి మౌలిక సదుపాయాలను కూడా కల్పించడం లేదన్నారు. కార్మికులు అనారోగ్యాలకు గురైనప్పుడు కొన్ని సందర్భాలలో కాళ్లు చేతులు విరిగిన సమయంలో తమ వంతుకు ఇంకొక మనిషిని పెట్టుకుంటమంటే అవకాశం కల్పించే అటువంటి పరిస్థితి కూడా కల్పించడం లేదన్నారు. కనీసం బంధువులు చనిపోతే కూడా సెలవు అడిగితే సెలవులు కూడా ఇచ్చే పరిస్థితుల్లో లేరని కార్మికులను చాలా ఇబ్బందులు పెడుతున్నారని అన్నారు. ప్రభుత్వ సెలవు దినాల రోజు కూడా పని చేయాలని, కనీసం పండుగ వస్తే సెలవులు ఇచ్చే పరిస్థితి కూడా లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌టియు నుండి సిఐటియులో చేరిన వారిలో మాదాసి కొమురయ్య, దండం ఈశ్వరయ్య, బరిగెల సాంబయ్య, గన్నారపు మల్లయ్య, తప్పెట్ల సాంబయ్య, మడికొండ యుగేందర్, దామర కమలాకర్, బొచ్చు రాము, చిన్నపెల్లి లలిత, మైసి సురేష్, బోటికి మధు, తడుగుల సూరయ్య, చింత శ్రీను, పుట్టరాజాతో పాటు 35 మంది కార్మికులు సిఐటియులో చేరారు.

## కాంగ్రెస్ నుండి పలువురు బిఆర్ఎస్‌లో చేరిక



**చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండలంలోని పాతముగ్ధుంపురం గ్రామంలో సుమారు 20 కుటుంబాలు కాంగ్రెస్ పార్టీ నుండి అధికార బిఆర్ఎస్ పార్టీలో చేరారు. వారందరికి క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కార్య కర్తలు అంఖిత భావంతో పనిచేస్తూ పార్టీ విజయానికి కృషి చేయాలన్నారు. సమర్థవంతంగా పనిచేసే కార్యకర్తలకు తగిన ప్రాధాన్యత ఉంటుందన్నారు. ఎలాంటి విభేదాలు లేకుండా కార్యకర్తలు నాయకులు, ఐక్యతను చాటుకొని ప్రతిపక్షాలకు గుణపాఠం చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ సుంకరి లావణ్య సాంబయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు బషీర్ తదితరులు పాల్గొన్నారు.

## చెన్నారావుపేటలో బిఆర్ఎస్ శ్రేణుల హర్షాతిరేకం

**చెన్నారావుపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

నర్సంపేట ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోసారి పెద్ది సుదర్శన్‌రెడ్డికి అవకాశం రావడంతో ఆ పార్టీ శ్రేణులు హర్షాతిరేకం వ్యక్తం చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ ముందస్తుగానే ఎన్నికల్లో పోటీ చేయనున్న అభ్యర్థుల జాబితాను వెల్లడించారు. ఇందులో నర్సంపేట అభ్యర్థిగా ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డికి ఎవరు పోటిలేక మూడోసారి అవకాశం లభించడం పట్ల మండల కేంద్రం చెన్నారావుపేటలో ఆ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి స్వాగతించారు. మరోసారి ఎమ్మెల్యేగా సుదర్శన్‌రెడ్డి గెలుపొందడం ఖాయమని వారు దీమా వ్యక్తం చేస్తూ ప్రచారాన్ని ముమ్మరం చేస్తామని వారు పేర్కొన్నారు. ముమ్మాటికి నర్సంపేట గడ్డ ఎమ్మెల్యే పెద్ది అడ్డా అని వారన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ కన్వీనర్ కంది కృష్ణారెడ్డి, జడ్పికోఆప్షన్ సభ్యులు ఎండి.రఫి, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షుడు కుండె మల్లయ్య, రైతుబంధు జిల్లా డైరెక్టర్ తూటి శ్రీనివాస్, జున్నుతుల రాంరెడ్డి, కందికృష్ణచైతన్య, ఎం.ఎ.గఫర్, మాదాసి కుమారస్వామి, కుసుమ నరేందర్, మహేందర్‌రెడ్డి, సాంబయ్య, కొమురయ్య పాల్గొన్నారు.



## ఘనంగా అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం

**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**



నర్సంపేట పట్టణం యందు అంతర్జాతీయ వయోవృద్ధుల దినోత్సవం సందర్భంగా సోమవారం సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ నర్సంపేట గౌరవ అధ్యక్షులు ఎర్ర జగన్ మోహన్ రెడ్డి, ట్రెజరర్ ఎం.లక్ష్మణ్ బాబు, ఉపాధ్యక్షుడు కోదాటి వీరస్వామి, సహాయ కార్యదర్శి పి.భూపాల్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు ఆర్.కొమురయ్య, జి.నాగేందర్, పి.వెంకటేశ్వర్లు, వి.మల్లయ్య, పి.ఎల్లయ్య, డి.రాజిరెడ్డి, ఏ.రాజు, వి.సరోజన, పి.స్వామి గౌడ్, యం.స్వామి, సభ్యులందరూ హాజరై ర్యాలీ నిర్వహించి అనంతరం గౌరవ అధ్యక్షులు మాట్లాడుతూ వయోవృద్ధులను కాపాడాలని వేధింపులకు గురవుతున్న వారిని రక్షించే బాధ్యతలు మనపై ఉందని తెలిపారు.

## ఘనంగా శ్రావణ నాగుల పంచమి వేడుకలు



**నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

శ్రావణ నాగుల పంచమి పురస్కరించుకొని మండలంలోని అన్ని గ్రామాలలో సోమవారం పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. మండల కేంద్రంలోని అభయ నాగేంద్ర స్వామి దేవాలయంలో వేకువ జాము నుండే భక్తులు పుట్టలో పాలు పోయడంతో పాటు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ దేవాలయానికి స్థానిక భక్తులే కాక వివిధ గ్రామాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని నాగేంద్ర స్వామి వారిని దర్శించుకున్నారు.

## పంచాయతీ భవన నిర్మాణానికి భూమిపూజ

**నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**



మండలంలోని నారక్కపేట గ్రామంలో సోమవారం నూతనంగా నిర్మించబోయే గ్రామపంచాయతీ భవనానికి భూమిపూజ కార్యక్రమాన్ని స్థానిక సర్పంచ్ వక్కల మల్లక్క అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి చొరవతో జాతీయ గ్రామీణ ఉపాధిహామి నిధులు నుండి మంజూరి అయిన నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణం కోసం ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు ఆమె పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ రమేష్, ఎంపిటిసి, పాల్గొన్నారు.

## రాజరాజేశ్వర ఆలయంలో పోటెత్తిన భక్తజనం

**నల్లబెల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

నల్లబెల్లి మండల కేంద్రంలోని రాజరాజేశ్వరస్వామి దేవాలయానికి శ్రావణమాసం మొదటి సోమవారం సందర్భంగా భక్తులు వేకువ జామునుండే పోటెత్తి కిక్కిరిసి పోవడంతో పాటు శివలింగానికి అభిషేకాలు, అర్చనలు చేపట్టారు. దీంతో పాటు నాగులపంచమి సందర్భంగా దేవాలయంలోని జంట నాగేంద్ర స్వాములకు జలాభిషేకం చేశారు. దేవాలయ అర్చకులు శ్రీనివాసశర్మ లింగాష్టకం ఆలపించడంతో పాటు ప్రత్యేక పూజలు అర్చనలు నిర్వహించి ప్రసాద వితరణ చేశారు. స్థానిక భక్తులే కాక చుట్టు పక్కల గ్రామాల భక్తులు సైతం అధిక సంఖ్యలో పాల్గొని రాజరాజేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

## లేబర్ కాలనికి తాళం వేసి ఏఐటియుసి నాయకులు

**నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త**

విధి నిర్వాహణలో నిర్లక్ష్యం చేస్తూ ఇష్టారాజ్యాంగ వ్యవహరిస్తూ విదులకు ఎగనామం పెడుతున్న లేబర్ ఆఫీసర్ విధానాలను నిరసిస్తూ సోమారం ఎఐటియూసి కార్మిక సంఘం నాయకులు కార్యాలయానికి తాళం వేశారు. ప్రతి రోజు ఉదయం 10గంటల లోపు విధులకు హాజరుకావాల్సిన లేబర్ ఆఫీసర్, సిబ్బంది మంగళవారం 11గంటలకు దాటినప్పటికి కార్యాలయానికి ఎవరు రాకపోవడంతో కార్మిక నాయకులు తాళం వేశారు. లేబర్ ఆఫీసర్‌పై జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేయనున్నట్లు నాయకులు తెలిపారు.

# ములుగు బిఆర్ఎస్ అభ్యర్థిగా బడే నాగజ్యోతి

**తొలివిడతలోనే పేరు ప్రకటన**

**ములుగులో గెలిచి సీఎంకు గిఫ్ట్‌గా ఇస్తా**

**ములుగు ఆగస్టు21, ప్రభాతవార్త**

ములుగు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా సోమవారం సీఎం కేసీఆర్ ప్రకటించిన తొలి జాబితాలో ములుగు జిల్లాకు చెందిన జెడ్పీ చైర్మెన్ బడే నాగజ్యోతి పేరు రావడంతో ఆమె ఆనంధం వ్యక్తం చేశారు.

ములుగు జిల్లాలో సమ్మక్క-సారలమ్మ తాడ్వాయి మండలంలో మారుమూల గ్రామం కాల్వపల్లిలో బడే నాగేశ్వర్‌రావు(ప్రభాకర్‌అన్న), రాజేశ్వరీలకు జన్మించిన తనకు రాజకీయంగా పునజన్మ ఇచ్చిన సీఎం కేసీఆర్‌కు పాదాభివంద నాలు తెలియజేశారు. ములుగు నియోజకవర్గం లో బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యుల అండదండలతో పార్టీ గెలుపు కోసం ఆహర్నిశలు



అలుపెరగని కృషి చేస్తూ ములుగులో ఎమ్మెల్యేగా గెలిచి దైవ సమానులు అయిన కేసీఆర్‌కు ములుగు గెలుపును కానుకగా అందిస్తానని బడేనాగజ్యోతి తెలిపారు. నా ఎన్నికకు సహకరించిన ఐటీ శాఖా మంత్రి కేటీఆర్‌కు, రాష్ట్ర మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావుకు, మంత్రి సత్యావతీ రాథోడ్‌కి, ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డి, ఎమ్మెల్సీ పోచంపల్లి శ్రీనివాసరెడ్డి కి, వరంగల్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్, మాజీ ఎంపీ ఆజ్మీరా సీతారాం నాయక్‌కి ములుగు నియోజక వర్గ నాయకులకు, బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, ప్రజలకు ధన్యవాధాలు తెలిపారు.

**బయోడేటా**

ములుగు ఎమ్మెల్యే బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి, జననం జనవరి5, 1994, తండ్రి బడే నాగేశ్వర్‌రావు (ప్రభాకరన్న), తల్లి రాజేశ్వరి(నిర్మలక్క) స్వతంత్ర అభ్యర్థిగా రాజకీయ అరంగేట్రం చేసి కాల్వపల్లిలో 2019 ఎన్నికల్లో సర్పంచ్‌గా గెలుపు, తాడ్వాయి జెడ్పీటీసీ బిఆర్ఎస్ ను ండి అభ్యర్థిగా 2019సంవత్సరంలో గెలిచి 2019లో జెడ్పీ వైస్ చైర్మెన్‌గా ఎన్నిక, తర్వాత జెడ్పీ చైర్మెన్ కుసుమ జగదీష్ అకాల మరణంతో చైర్మెన్‌గా అవకాశం, భర్త ఎట్టి జగదీష్, మే 2020లో వివాహం జరిగింది, కుమారుడు గహన్‌శివన్‌ధృవన్, పుట్టింది కాల్వపల్లిలో చదువుకుంది 1నుండి 4వరకు కాల్వపల్లి, 5నుండి 8వరకు తాడ్వాయి, 9,10 చైతన్యా హైస్కూల్ హన్మకొండలో చదువుకుంది, ఏటూర్‌గారంలోని ఏపిటిడబ్ల్యూఎస్‌లో ఇంటర్, హన్మకొండలోని పింగిలి పీజీ మహిళా కాలేజిలో డిగ్రీ, పీజీ పూర్తి చేశారు. హన్మకొండలోని బిఇడి ప్రభుత్వ కాలేజీలో చదివారు.

## సాంఘీక సంక్షేమ కళాశాలకు ఇంటర్మీడియట్ ప్రధమ సంవత్సర అడ్మిషన్ల ఆహ్వానం

**ఏటురునాగారంరూరల్ ప్రభాతవార్త:**

సాంఘీక సంక్షేమ పాఠశాల, ఈ కళాశాల ఇంటర్మీడియట్ ప్రథమ సంవత్సరంలో చేరుటకు ధరఖాస్తులను ఆహ్వానిస్తుందని ఏటూరు నాగారం, మల్లంపల్లి ప్రిన్సిపల్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపిసి మరియు బైపిసి లో ఖాళీగా వున్నటువంటి సీట్లను భర్తీ చేయుటకు దరఖాస్తులు ఆహ్వానించబడుతున్నాయని, కావున అర్హత ఆసక్తీ ఉన్న విద్యార్థులు ఉన్న ఒరిజినల్ సర్టిఫికేట్లతో కళాశాల కు వచ్చి ప్రిన్సిపల్ జి. అంకయ్యని, సంప్రదించి చేరాలని సూచించారు. ఈ అవకాశం ఈనెల 31వ తేదీ వరకు మాత్రమే ఉండునని వివరాలకు 7995010599,8985236003 నెంబర్‌లను సంప్రదించాలని తెలియజేశారు.

# ప్రైవేటుకు ధీటుగా వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల

**విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్న హెచ్.ఎం**

**మండల పరిధిలోనే అత్యధిక విద్యార్థుల నమోదు**

**కరోనా సమయంలో సైతం విద్యార్థులకు ఆన్‌లైన్ బోధన**

**తొలిమెట్టు ఆధారంగా బోధన చేస్తున్న ఉపాధ్యాయులు**

**వెంకటాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త :**

ప్రైవేటుకు ధీటుగా వెంకటాపూర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల నిర్వహణ జరుగుతుంది, పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండాల్య సలేంద్రం ఉపాధ్యాయుల సహకారంతో విద్యార్థుల భవిష్యత్తును తీర్చిదిద్దుతున్నారు. వెంకటాపూర్ మండలంలోనే అత్యధికంగా గత సంవత్సరం 150 మంది విద్యార్థులు ఉండగా ఈ సంవత్సరం చాలా మంది విద్యార్థులు హాస్టళ్లకు వెళ్లడంతో ప్రస్తుతం 121 మంది విద్యార్థులు విద్యాబుద్దులు నేర్చుకుంటున్నారు. ఇంకా విద్యార్థుల నమోదు శాతం పెంచేందుకు కృషి చేస్తున్నారు. 1 వ తరగతి నుండి 5 వ తరగతి వరకు చదివే విద్యార్థులను సమగ్రంగా తీర్చిదిద్దుతున్నారు. సమయ పాలన పాటిస్తూ తొలిమెట్టు, రీడ్ ప్రాగ్రాం, ఏబిసి ప్రోగ్రాం, టిఎల్ఎం తయారీ వంటి పలు కార్యక్రమాలు నిర్వహిస్తూ పాఠశాలను సమర్ధవంతంగా నిర్వపిస్తున్నారు. హెచ్.ఎం సలేంద్రం పాఠశాలలో విద్యాబోధనతో పాటు జాతీయ పండు గలు నిర్వ హించడం, జాతీయ నాయకులు జీవిత చరిత్రలను విద్యార్థులకు తెలియజేడం, ఆరోగ్య పరీక్షలు చేయించడం, మ్యాజిక్ షో, మూఢ నమ్మకాలు నిర్మూలనకు కృషి చేస్తున్నారు. తాను సర్వీసులో చేరినప్పటి నుండి ఇదే మండలంలోని నర్సింగాపూర్ పాఠశాలలో 12 సంవత్సరాలు పనిచేసినపు ్పడు కూడా ఎంతో మంది విద్యార్థులను తీర్చిదిద్దారు. అలాగే ములుగు మండలం మహ్మద్ గౌస్ పల్లె ప్రాథమికోన్నత పాఠశాలలో మూడు సంవత్సరాలు సమర్థవంతంగా నిర్వహించి విద్యార్థులకు సైన్స్ విజ్ఞానం పట్ల ఆసక్తి పెంచారు. అలాగే 2022-2023 విద్యా సంవత్సరంలో ప్రియనేస్తం చారిటిబుల్ ట్రస్టు నిర్వాహకులు




పింగిలి నాగరాజుతో మాట్లాడి పాఠశాలలో గ్రంథాలయం ఏర్పాటుకు కృషి చేశారు. అలాగే ఇటీవల మరణించిన సీనియర్ జర్నలిస్టు, మాతా పితా వ్యవస్థాపక అధ్యక్షులు సందబాబు స్వారకార్థం బెస్ట్ ఫ్రెండ్స్ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోటు పుస్తకాలు అందేలా చర్యలు తీసుకున్నారు. ప్రభుత్వ కార్యక్రమాలైన హరితహారం, డ్రై డే ఫ్రై డే లను నిర్వహిస్తూ విద్యార్థులకు తమ తల్లిదండ్రులకు అవగాహన కల్పించే దిశగా పాటుపడుతున్నారు. పాఠశాలకు రెగ్యులర్‌గా హాజరుకాని విదా ్యర్థుల ఇండ్లకు వెళ్లి వారి తల్లిదండ్రులతో మాట్లాడి విద్యార్థులను రెగ్యులర్‌గా వచ్చేలా కృషిచేస్తున్నారు. ఆయన చేస్తున్న సేవలను అటు గ్రామస్థులు, ఇటు విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యాశాఖ అధికారులు అభినందిస్తున్నారు.

# ప్రభుత్వ పాఠశాలలను సద్వినియోగం చేసుకోవాలి

**ఉచిత భోజనం,యూనిఫాం,పాఠ్యపుస్తకాలు**

**ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా విద్యాబోధన**

**ఎంపీపీఎస్ హెచ్.ఎం పెండ్యాల సలేంద్రం**

**వెంకటాపూర్, ఆగస్టు 21, ప్రభాతవార్త :**

ప్రభుత్వ పాఠశాలలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని వెంకటాపూర్ ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం అన్నారు. నిరుపేద ప్రజలకు సైతం కార్పోరేట్ విద్యను అందించాలనే సంకల్పంతో తెలంగాణ రాష్ట్ర ప్రభుత ్వం మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలల్లో మౌళిక సదుపాయాలు కల్పిస్తుందని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలల్లో అర్హత కలిగిన ఉపాధ్యాయులు విద్యార్థులకు అంకిత భావంతో వినూత్నరీతిలో బోధన చేస్తున్నారని ఆయన తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు ప్రతి రోజు మధ్యాహ్న



భోజనం, వారానికి మూడు రోజులు గ్రుడ్డు, 2 జతల ఉచిత యూనిఫాం, ఉచితంగా పాఠ్య పుస్తకాలు, నోటు పుస్తకాలు అందజేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. పైసా ఖర్చులేకుండా ప్రభుత్వ పాఠశాల విద్య దొరుకుతుందని, విద్యార్థులకు ఉపాధ్యాయులు ఒత్తిడి లేకుండా కృత్యాధార బోధన చేస్తున్నారని ఆయన అన్నారు. ప్రైవేటుకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు బోధన జరుగుతుందని, విద్యారు ్థల తల్లిదండ్రులు గమనించి తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలల్లోనే చేర్పించాలని ప్రధానోపాధ్యాయులు పెండ్యాల సలేంద్రం కోరారు.

# ములుగు వార్త

## నల్ల బ్యాడ్జీలతో నిరసన తెలిపిన ఎన్‌హెచ్ఎం ఉద్యోగులు



**ఏటూర్‌నాగారం, ఆగస్టు 21, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని సామాజిక వైద్యశాల ఆవరణలో జాతీయ హెల్త్ మిషన్‌లో వివిధ విభాగాలలో పనిచేస్తున్న కాంట్రాక్టు మరియు ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు సోమవారం నల్లబ్యాడ్జీలు ధరించి నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఎన్‌హెచ్ఎం మండల కమిటీ అధ్యక్షులు చిటమట గంగాధర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఎన్‌హెచ్ఎం ద్వారా వివిధ విభాగాలలో పని చేస్తున్న కాంట్రార్టు మరియు ఔట్ సోర్సింగ్ విధులు నిర్వహిస్తున్న వారిని వెంటనే రెగ్యులరైజేషన్ చేయాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. 2012 నుండి నేటి వరకు చాలీ చాలని వేతనాలతో జీవనం గడుపుతూ నానా ఇబ్బందులకు గురవుతున్నామని ఆవేధన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో భద్రయ్య, దేవేంధర్, సునీల్, రాజారామ్, రాకేష్, సుధాకర్, శ్రీను, ప్రభు, సౌజన్య, హసీన, శ్వేత, స్వరూప పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న చైతన్యం యూత్ నాగారం

**-గోతికోయ కుటుంబానికి రూ.16000 ఆర్థిక సహాయం**

**ఏటూరునాగారంరూరల్ ప్రభాతవార్త:**



మండలంలోని నిరాయబంధం గోతికోయ గూడెంలో ఇటీవల విషజ్వరంతో సోడి అమృత మృతి చెందింది. ఆ కుటుంబంకు చైతన్య యూత్ సభ్యులు రూ.16వేలు ఆర్థిక సహాయం అందించి, ఆ కుటుంబంకు అండగా నిలిచారు. ఈ కార్యక్రమంలో పిట్టల శ్రీనివాస్, కత్తెర శ్రీనివాస్, అజహర్, శివ, రామకృష్ణ, అలువాలూ శ్రీనివాస్, సులేమాన్, రఘు, డి ఎస్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

## సీతక్క చరిష్మాకు ఎదురు లేదు

**మంగపేట ఆగస్టు21, ప్రభాతవార్త**



ములుగు జిల్లాలో వచ్చే ఎమ్మెల్యే ఎన్నికల్లో కాంగ్రేస్ అభ్యర్థి, ప్రజా సేవకురాలు ములుగు ఎమ్మెల్యే సీతక్క గెలుపు మరోసారి సునాయాసమేనని ఆమె గెలుపును ఎవరూ ఆపలేరని, టిఆర్ఎస్ పార్టీ ఉధ్యమ పార్టీ నుండి రాజకీయ పార్టీగా మారిపోయిందని. ఉధ్యమం చేసిన ప్రాణాలు కోల్పోయిన వారిని విస్మరించారు. ఉధ్యమంలో సంబంధం లేనివారికి బిఆర్ఎస్ అభ్యర్థులుగా ప్రకటించడం చూస్తే బిఆర్ఎస్‌లో భయం మొదలైందని ములుగు జిల్లా ఎస్టీసెల్ అధ్యక్షులు గుమ్మడి సోమయ్య విమర్శించారు.

ఈసందర్భంగా సోమయ్య మాట్లాడుతూ ములుగులో బిఆర్ఎస్ పార్టీ నుండి ఎవరు పోటీ చేసినా ఓటమి ఖాయమని ఆయన అన్నారు. ఈసారి ఎన్నికల్లో అధికార పార్టీకి ప్రజలు బుద్ది చెప్తారని ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన అధికార పార్టీ ఆహామీలను విస్మరించి మరో సారి ఎన్నికలకు సమాయత్తం అవుతున్నారని, నిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజల సమస్యలను తన సమస్యగా భావించి నిత్యం వారికి అందుబాటులో ఉంటూ వారికి తగిన సహాయం చేస్తూ వారిని అక్కున చేర్చుకుని ఆదుకుంటూ ప్రజా సేవ చేస్తున్న సీతక్కను ఓడించాలంటే అంత సులువు కాదని రాజకీయ అనుభవం లేని బడే నాగజ్యోతిని ములుగు అసెంబ్లీ ఎన్నికల్లో పేరు ప్రకటించారని ఆయన అన్నారు.

# మూడో సారి పెద్ది సుదర్శన్‌రెడ్డికి దక్కిన అవకాశం



ఆనందోత్సవాల మధ్య బిఆర్ఎస్ శ్రేణులు

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త

స్థానిక ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మూడోసారి ఎమ్మెల్యే టిక్కెట్ దక్కడంతో నియోజకవర్గ టిఆర్ఎస్ నాయకులు సంబరాలు జరుపుకుంటున్నారు. డివిజన్‌లోని నల్లబెల్లి మండల కేంద్రానికి చెందిన పెద్ది సుదర్శన్‌రెడ్డి 1974 ఆగస్టు 6న అమృత రాజిరెడ్డి దంపతులకు జన్మించారు. స్థానిక విద్యాభ్యాసం నల్లబెల్లిలో పూర్తి చేసిన అనంతరం 1991లో వరంగల్‌లోని మహబూబీయా కాలేజిలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. చిన్నతనం నుండే నాయకత్వ లక్షణాలు కలిగిన పెద్ది సుదర్శన్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీలో చురుకైన పాత్ర పోషించాడు. నల్లబెల్లి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షునిగా తన రాజకీయ జీవితాన్ని ప్రారంభించిన పెద్ది బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షునిగా కూడా పదవి చేపట్టి కాంగ్రెస్ పార్టీలో పలువురు నాయకుల మన్ననలను పొందారు. ఇదిలా ఉండగా కేసిఆర్ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రమే ధ్యేయంగా ఉద్యమాన్ని ప్రారంభించడంతో పెద్ది కేసిఆర్‌ను స్వాగతించి 2001లో తెలంగాణ రాష్ట్ర సమితిలో చేరారు. అదే సంవత్సరం జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో నల్లబెల్లి జడ్పిటిసిగా గెలుపొంది జడ్పిఫ్లోర్‌లీడర్‌గా కొనసాగారు. 2004 డిసెంబర్‌లో బిఆర్ఎస్ జిల్లా పార్టీ ఉమ్మడి అధ్యక్షునిగా ఎన్నికయ్యారు. అదేవిధంగా 2005 చివరిలో రాష్ట్ర పార్టీ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉమ్మడి వరంగల్ జిల్లా అధ్యక్షునిగా 8 సంవత్సరాలు పార్టీకి సేవలు చేస్తూ సారథ్యం వహించారు. 2006 నుంచి 14 వరకు పార్టీ పొలిట్‌బ్యూరో సభ్యునిగా కొనసాగుతూ కేసిఆర్ చేపట్టిన ఉద్యమానికి వెన్నుదన్నుగా ఉంటూ వారి కుటుంబానికి అతి దగ్గర సన్నిహితునిగా ఉంటూ అనతి కాలంలోనే ఉద్యమనేతగా రాష్ట్ర స్థాయి నాయకుడిగా గుర్తింపు పొందాడు. ప్రత్యేక తెలంగాణ సాధన కోసం చేపట్టిన మహాగర్జన సభను వరంగల్‌లో నిర్వహించి ప్రపంచ ప్రఖ్యాతి పొందాడు. వరంగల్ జిల్లా కేంద్రంగా జరిగిన అన్ని కార్యక్రమాలు, సభలకు సుదర్శన్‌రెడ్డి ప్రాతినిధ్యం వహించారు. 2014లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థిగా పోటీ చేసిన పెద్ది సుదర్శన్‌రెడ్డి అప్పటి స్వాతంత్ర్య అభ్యర్థి దొంతి మాధవరెడ్డి చేతిలో 18376 ఓట్ల తేడాతో ఓడిపోయాడు అయినప్పటికి ముఖ్యమంత్రి కేసిఆర్ పెద్ది సుదర్శన్‌రెడ్డి సేవలను గుర్తించి సివిల్ సప్లయ్ రాష్ట్ర చైర్మన్‌గా నామినేటెడ్ పోస్టును ఇచ్చారు. తన పదవిని ఎంతో సమర్థవంతంగా చేపట్టిన పెద్ది సుదర్శన్‌రెడ్డి రైతులకు సేవలు చేశాడు. 2018లో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో రెండో సారి టిక్కెట్ పొంది టిఆర్ఎస్ పార్టీ తరుపున పోటీ చేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి దొంతి మాధవరెడ్డిపై 16949 ఓట్ల మెజారిటీతో గెలుపొందారు. ఇదే సంవత్సరంలో ముఖ్యమంత్రి కేసిఆర్ దొంతిని శాసన సభలో పబ్లిక్ అకౌంట్స్ కమిటీ సభ్యునిగా నియమించారు. ఎమ్మెల్యేగా గెలుపొందిన నాటి నుంచి ముఖ్యమంత్రి కేసిఆర్, కేటిఆర్ ఇతర జిల్లా మంత్రుల సహకారంతో పెద్ది సుదర్శన్‌రెడ్డి నర్సంపేట నియోజకవర్గానికి భారీ నిధులతో పాటు ప్రత్యేకమైన పథకాలు మంజూరి చేయిస్తూ అభివృద్ధికి దోహదపడుతున్నాడు. ఈ క్రమంలో ముఖ్యమంత్రి కేసిఆర్ వచ్చే ఎన్నికల్లో పోటీ చేసేందుకు సోమవారం రోజు 115మంది ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో నర్సంపేటకు ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డిని ఖరారు చేయడం ఆ పార్టీ వర్గాలు వెల్లడించాయి. ఇదిలా ఉండగా పెద్ది సుదర్శన్‌రెడ్డి మాత్రం వచ్చే ఎన్నికల్లో లక్ష ఓట్ల మెజారిటీతో గెలుస్తాడని ధీమా వ్యక్తం చేస్తున్నారు.



### నల్లబెల్లిలో....

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి రాష్ట్ర ముఖ్యమంత్రి కేసిఆర్ మరోమారు నర్సంపేట ఎమ్మెల్యేగా బిఆర్ఎస్ పార్టీ నుండి అవకాశం ఇవ్వడంతో పాటు జాబితాలో పేరును ప్రకటించడంతో మండలంలోని అన్ని గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. మండల కేంద్రంలోని ఆ పార్టీ మండల కన్వీనర్ ఊడ్గుల ప్రవీణ్‌గౌడ్ అధ్యక్షతన బాణాసంచాపేల్చి అంబరాన్ని అంటే విధంగా సంబరాలు జరుపుకున్నారు. మేడపల్లి రాంపూర్ జంట గ్రామాలలో మాజీ ఎంపిపి, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బానోతు సారంగపాణి ఆధ్వర్యంలో బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి కక్కెర్ల శ్రీనివాస్‌గౌడ్, పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కొత్తపెల్లి కోటిలింగాచారి, క్లస్టర్ ఇంచార్జిలు, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### నెక్కొండలో...

నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డికి మూడో సారి టిక్కెట్ రావడంతో నెక్కొండ మండలంలోని బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు బాణా సంచాలు కాల్చి సంబరాలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో ఫ్యాక్స్ చైర్మన్ మారం రాము, జడ్పిటిసి సరోజ హరికిషన్, బార్ అసోసియేషన్ అధ్యక్షుడు కొమ్ము రమేష్‌యాదవ్, సంగాని సూరయ్య, కారింగుల సురేష్, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# బాధితులకు అండగా ఉండాలి

## జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్



మహబూబాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త

శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా ప్రజాసమస్యల పరిష్కారానికి బాధితులకు అండగా ఉంటూ పిర్యాదులపై వెంటనే చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని జిల్లా ఎస్పి శరత్‌చంద్రపవార్ అన్నారు. సోమవారం జిల్లా పోలీస్ కార్యాలయంలో ప్రజావాణి సందర్భంగా జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన బాధితుల నుండి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ.. పోలీస్ పరిధిలో ప్రతి అంశాన్ని చట్టపరిధిలో పరిష్కరించడంలో బాధితులకు న్యాయం చేయడంలో వేగంగా చర్యలు తీసుకోవాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. బాధితులకు ఖచ్చితంగా న్యాయం జరుగుతుందని భరోసా కల్పించారు. చట్టవ్యతిరేకంగా వ్యవహరిస్తూ శాంతిభద్రతలకు భంగం కలిగించే వారిపట్ల, మహిళలకు వ్యతిరేకంగా జరిగే నేరాల పట్ల కఠినంగా వ్యవహరించాలని ఎస్పి అధికారులను ఆదేశించారు.

# పిఓ సార్....జర చూడండి..





(మొదటి పేజీ తరువాయి..)

అత్యవసర పరిస్థితులలో ఈ రహదారి గుండా ప్రయాణించాలంటే అతి కష్టం మీద వాహనదారులు తమ వాహానాలును నడిపే క్రమంలో గుంటలు పడిన మూలమలువుల వద్ద తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం ప్రభుత్వం అధికార యంత్రాంగం ఐటిడిఏ కేంద్రంగా పలు సమీక్షలు, సమావేశాలతో ములుగుజిల్లా కేంద్రం నుండి రాకపోకలు సాగిస్తుంటారు. జిల్లా స్థాయి అధికార నిత్యం ఏదో ఒక పని మీద ఏటూరునాగారం కేంద్రంకి వచ్చి వెళుతున్నా నరకప్రాయంగా మారిన జాతీయ రహదారిపై ప్రమాదకరంగా మారిన గుంటలను పూడిపించే దిశగా ఏ ఒక్క అధికారి కుడా సూచనలు చేయకపోవడం విధి నిర్వహణలో అధికారులు ఎంతటి చిత్తశుద్ధితో పనిచేస్తున్నారో ఐటిడీఏ పీవో నివాసం చుట్టూ ఉన్న గుంటలే నిదర్శనమని పలు ఆదివాసీలు సంఘాల నాయకులు అధికారుల తీరును బహిరంగంగానే విమర్శిస్తున్నారు. ఆదివాసులు అభివృద్ధి ధ్యేయంగా నెలకొల్పిన ఐటీడీఏ కార్యాలయం, ఐటీడీఏ పీవో నివాసం సాక్షిగా జిల్లాలోని వివిధ శాఖల అధికారుల పనితీరు ఎంత మెరుగుగా ఉందో తెలియజేసేందుకు చిన్న ఉదాహరణే ఐటీడీఏ కార్యాలయం పరిసర ప్రాంతాల్లో పెద్ద ఎత్తున జాతీయ రహదారిపై ఏర్పడిన గుంటలను పూడ్చేందుకు సంబంధిత శాఖ అధికారులు స్పందించకపోవడం దురదృష్టకరమన్నారు. ప్రజలకు మెరుగైన రవాణా సౌకర్యాలు కల్పించాల్సిన అధికారులు స్పందించి రోడ్డుపై ఉన్న గుంటలు తక్షణమే పూడిపించే దిశగా చర్యలు తీసుకోవాలని ఆదివాసి నవనిర్మాణ సేన రాష్ట్ర అధ్యక్షుడు కొర్సా నరసింహమూర్తి, ఆదివాసి కోరుతున్నారు.

# అశపడ్డారుగాని కెసిఅర్ అవకాశం ఇవ్వలేదు

## పాత కాపులకే దక్కిన సీట్లు

## మద్దతు దారుల సంబరాలు

ప్రభాతవార్తప్రతినిధి, మహబూబాబాద్:

ఈ సారి సిట్టింగు ఎమ్మెల్యేలకు కాకుండా కొత్తవారికి అవకాశం వస్తుందని ఎంతో ఆశపడ్డ వారికి నిరాశే మిగిలింది.ప్రధానంగా మహబూబాబాద్ డోర్నకల్ ఇల్లందు నియోజకవర్గాల ఎమ్మెల్యేలను మార్చాలని అ ఎమ్మెల్యేల వ్యతిరేకులు నెలరోజులుగా ఆందోళనలు సమావేశాలు ఏర్పాటుచేసి సిట్టింగ్‌లకు కాకుండా కొత్తవారికి ఎవ్వరికి అవకాశం ఇచ్చినా తమ మద్దతు ఉంటుందని ఒకవేళ వాళ్లకే ఇస్తే తాము సహకరించని బహిరంగంగానే ప్రకటించిన విషయం విదితమే.డోర్నకల్ నియోజకవర్గంలో రెడ్యాకు వ్యతిరేకంగా నిరాదారాలు చెయ్యడం ఆయన యాత్రలను అడ్డగించడం ఏమి అభివృద్ధి చేశావని మరల వచ్చావని నిలదీయడం పోలీసుల సహకారంతో యాత్రను సాగించి కొందరిని అరెస్టుచెయ్యడం కేసులు పెట్టడంచేశారు.ఇది అంతా సత్యవతి మద్దతుదారులే చేశారని రెడ్యాతో పాటుఅయన మద్దతుదారులు ఆరోపించిన విషయంవిదితమే ఇక్కడ మంత్రి సత్యవతి పోటి చెయ్యడం కోసమే ఇది అంతా జరిగిందనేది రెడ్యాఅనుచరుల ఆరోపణ .ఇక మహబూబాబాద్ కు వస్తే ఎమ్మెల్సీ తక్కెళ్లపెల్లి రవిందర్‌రావు మద్దతుదారులు సామావేశాలు పెట్టి శంకర్‌నాయక్ కు టికెట్ ఇవ్వవద్దని ఎవ్వరికి ఇచ్చినా గెలిపించి కెసిఅర్‌కు బహుమతిగా ఇస్తామని శంకర్‌నాయక్‌కు ఇస్తేమాత్రం సహకరించే ప్రసక్తేలేదని లలేదని చెప్పిన విషయం విదితమే ఎమ్మెల్సీ ఎమ్మెల్యేవర్గీయులమధ్య నెల్లికుదురు మండలంలో ఘర్షణపడిన విషయంతెలిసిందే అట్లనే యంపి వర్గీయులలు కూడా శంకర్‌నాయక్‌ను వ్యతిరేకించారు ఇక్కడ యంపి కవిత పోటి చెయ్యడం కోసం శతవిదాల ప్రయత్నించింది ఒక దశలో సీటు గ్యారంటిఅనే ప్రచారం కూడా జరిగింది మరోవైపు మంత్రి సత్యవతి రాథోడ్ కూడా ఈ సీటు కోసంమపావులుకదిపింది ఇక ఇల్లందు విషయంకు వస్తే ఇక్కడ హరిప్రియకు వ్యతిరేకంగా నేరుగా మున్సిపల్ చెర్మన్‌యే రంగంలోకి దిగి హరిప్రియనాయక్‌కు సీటు ఇవ్వరాదని నాయకులను మంత్రులను కలిసి విన్నంచుకోవడమేగాక సామావేశాలు పెట్టి మీడియా ముందే చెప్పారు.హరిప్రియనాయక్ కాకుండా ఎవ్వరి ఇచ్చినా ఇబ్బందిలేదని చెప్పారు ఇక్కడ కూడా మానుకోట జడ్పి చెర్మన్ అంగోత్‌బిందు ,గుమ్మడి అనురాధలు కూడా ఈ సీటుకోసం ప్రయత్నాలు చేశారు. కాని వీళ్ల అంచనాలకు వీరి ఆశలను కెసిఅర్ పటాపంచలు చేసి పాతకాపులకే టికెట్లుప్రకటించడంతో ఆశించిన వారి మైండ్లు బ్లాక్ అయ్యాయి. వరంగల్ ఉమ్మడిజిల్లాలో స్టేషన్ ఘన్ పూర్ ఎమ్మెల్యేపై అనేకఆరోపణలు రావడంతో అక్కడ అభ్యర్థిని మార్చగా జనగామ విషయంలో కూడా ఎమ్మెల్యేపై నేరుగా కూతురే భూకబ్జాలఆరోపణలు చెయ్యడంతో దాన్ని పెండింగ్‌లో ఉంచారు ములుగు విషయంలో అనుకుంటుండగానేబడేనాగజ్యోతిని ప్రకటించారు.మిగిలిన చోట్ల సిట్టింగ్‌లకే అవకాశం ఇవ్వాడు కెసిఅర్ .ఎంతో ఆశపడ్డ వారికి మాత్రం కెసిఅర్ ప్రకటనలతో ఆశావాహులు పూర్తిగా నిరాశలోకి నెట్టబడ్డారు.





# వరంగల్ తూర్పులో ఎదురులేని ఎమ్మెల్యేగా నరేందర్





ప్రభాతవార్త-పోచమ్మమైదాన్: రాజకీయాలు అంటే ఎన్నో ఒడిదుడుకులతో కూడిన వెన్నుపోటు రాజకీయం. సన్నిహితంగా ఉంటూనే కొంతమంది రాజకీయంగా ఎదిగేవారిని ఎదగనివ్వకుండా అనేక కుతంత్రాలు తప్పుడు సంకేతాలు ఇస్తూ ప్రస్తుతం కొంతమంది రాజకీయ పబ్బం గడుపుతున్నారు. కాగా వీటన్నింటినీ అధిగమించి అందరూ నా వాళ్లే అని శత్రువైన ప్రేమించాలి అనే సద్గుణంతో, నియోజకవర్గ ప్రజల అశీస్సులు, అభివృద్ధే లక్ష్యంగా నిజాయితీగా తన పని తానే చేసుకుంటూ లక్ష్యం వైపు పయనించే కష్టేఫలిగా నేడు మరల విజయుడైనాడు వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్. సీఎం కేసీఆర్ ఆశీస్సులు కేటీఆర్ అనుచర వర్గంలో ముఖ్యమైన వ్యక్తిగా చోటును దక్కించుకొని మరల వరంగల్ తూర్పు టికెట్ కైవసం చేసుకుని అందరికీ తన టికెట్‌తోనే బదులు ఇచ్చాడు నేడు. తూర్పు టికెట్ ఎమ్మెల్యే నరేందర్‌కు మరల కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు నరేందర్ అభిమానులు భారీగా తరలివచ్చి పోచమ్మ మైదాన్ జంక్షన్, వరంగల్ చౌరస్తా పోస్ట్ ఆఫీస్ శివనగర్, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం వద్ద పెద్ద ఎత్తున బాణాసంచా పేల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు కేసీఆర్ చిత్రపటాలకు పాలాభిషేకం చేసి స్వీట్లు పంపిణీ చేసి తమ నాయకునిపై ఉన్న అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ నాకు మరోమారు అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి కేసీఆర్, మంత్రి కేటిఆర్‌లకు శిరస్సు వంచి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే జిల్లా మంత్రులు, నియోజకవర్గ నాయకులకు, చైర్మన్లు, మేయర్, ఇతర ప్రజా ప్రతినిధులు, కార్పొరేటర్లు, ముఖ్యనాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలిపారు. ఒక సామాన్యుడైన నాకు రెండు సార్లు అర్బన్ అధ్యక్షుడిగా, మేయర్‌గా, రెండుమార్లు ఎమ్మెల్యేగా అవకాశం కల్పించిన కేసీఆర్‌కు జన్మంతా రుణపడి ఉంటానని మరోమారు ప్రజల ఆశీర్వాదంతో నియోజకవర్గాన్ని అభివృద్ధిలో ముందుంచుతానని అన్నారు. నాపై ఉంచిన నమ్మకాన్ని నిలబెడతా, మళ్లీ అధికారం బిఆర్ఎస్ పార్టీదేనని తూర్పులో గులాబీ జెండా ఎగురవేద్దాం అని కార్యకర్తలే పార్టీకి బలం వారిని కంటికి రెప్పలా కాపాడుకుంటానని అందరం సమిష్టిగా పనిచేసి భారీ విజయాన్ని సాధిద్దామన్నారు.

## కేసీఆర్ ఆశీస్సులతో ఎమ్మెల్యే నరేందర్‌కు లైన్ క్లియర్

## తూర్పు నియోజకవర్గంలో పెద్ద ఎత్తున సంబరాలు

## సమిష్టిగా శ్రమిద్దాం భారీ మెజార్టీ సాధిద్దాం

## ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్

### శుభాకాంక్షలు తెలిపి స్వీట్ తినిపించిన ఎమ్మెల్యే సతీమణి వాణి...

వరంగల్ తూర్పు నియోజకవర్గ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా మరోమారు ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రకటించిన సందర్భంగా ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు వీరతిలకం దిద్ది మిఠాయి తినిపించి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ సతీమణి నన్నపునేని వాణి.





# రాష్ట్రంలో బిజెపిని గెలిపెంచే బాధ్యత మీపైనే ఉంది

### ప్రతీ కాషాయం కార్యకర్త సైనుకునిలా పని చేయాలి

### యుపి బరేలి కాంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్

వరంగల్ ఆగష్టు 21 ప్రభాతవార్త: భారతీయ జనతా పార్టీ విజయం కార్యకర్తలపైనే ఉందని ప్రతీ కార్యకర్త సైనుకునిలా పని చేయాలని యుపి బరేలి కాంటోన్మెంట్ ఎమ్మెల్యే సంజీవ్ అగర్వాల్ అన్నారు. బిజెపి జాతీయ నాయకత్వ ఆదేశాల మేరకు వరంగల్ తూర్పు నియోజకవర్గంలో 8 రోజుల పాటు చెపట్టబోయే పార్టీ కార్యక్రమాలకై వరంగల్ విచ్చేసిన ఉత్తరప్రదేశ్ రాష్ట్రం బరేలి నియోజకవర్గానికి చెందిన శాసనసభ్యులు, సీనియర్ నాయకులు సంజీవ్ అగర్వాల్ తో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు వరంగల్ తూర్పు ఇంచార్జి కుసుమ సతీష్ బాబు పాల్గొని ఇంటింటికి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిజెపి వైపు ప్రపంచ దేశాలు చూస్తున్నాయని కులాలకు మతాలకు అతీతంగా సబ్బండ వర్గాలు ఆధాదిస్తున్నాయని అన్నారు. ప్రతీ ఒక్క కార్యకర్త సైనికుడిలా పనిచేల్సిన అవసరం ఉందని కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను బిజెపి గెలిపిస్తుందని అన్నారు. బూతు స్థాయిలో ప్రతీ కార్యకర్త గెలుపే లక్ష్యంగా పని చేయాలని విజయం దానికి అదే వస్తుందని అన్నారు. దేశ భక్తి కలిగిన అభిమానులు, యువతీ యువకులు మేధావులు బీజేపీ వైపు చూస్తున్నారని కార్యసిద్ధితో పని చేయాలనీ సూచించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎరుకల రఘునారెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి బైరి శ్యాంసుందర్, నాయకులు ఓం ప్రకాష్ కొలారియా, కుసుమ శ్రీను జిల్లా పదారికారులు, పలు మోర్చా నాయకులు, డివిజన్ల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# కార్పొరేటర్ ఆధ్వర్యంలో అంబరాన్నంటిన సంబరాలు



ప్రభాతవార్త, పోచమ్మమైదాన్ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌రావు రానున్న ఎన్నికలకులకు గాను ప్రకటించి బీఆర్ఎస్ అభ్యర్థుల జాబితాలో భాగంగా సోమవారం వరంగల్ తూర్పు నియోజకర్గ టికెట్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌కు కేటాయించిన సందర్భంగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందెకల్పన నవీన్ ఆధ్వర్యంలో డివిజన్ ముఖ్య నాయకులు, కార్యకర్తలు అభిమానులు భారీ ఎత్తున బాణాసంచా పేల్చి స్వీట్లు పంచుకొని బ్యాండ్ బాజాలతో సంబరాలు జరుపుకోవడం జరిగింది. కార్యక్రమంలో భాగంగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ కార్యకర్తలతో కలిసి నృత్యం చేస్తూ ఎమ్మెల్యే నరేందర్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో భారీ సంఖ్యలో బీఆర్ఎస్ నాయకులు మహిళా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

# నూతన ఎమ్మార్వోలను కలిసిన దివ్యాంగుల సంక్షేమ సంఘం



వరంగల్ ఆగష్టు 21 ప్రభాతవార్త: వరంగల్ తూర్పు నియోజకవర్గం లోని వరంగల్ మండలం తహషీల్దార్ ఎండి. ఇక్బాల్, ఖిలా వరంగల్ తహషీల్దార్ బండి నాగేశ్వర్ రావులను సోమవారం నవ తెలంగాణ దివ్యాంగుల సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా కమిటీ తరుపున రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ ఆధ్వర్యంలో కలిసి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియ జేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ పథకాలలో దివ్యాంగులకు 5శాతం రిజర్వేషన్ కచ్చితంగా అమల చేయాలనీ వినత పత్రం ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నవ తెలంగాణ దివ్యాంగుల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు బండి చక్రపాణి, అంబటి రాజేందర్, కోశాధికారి గై. సతీష్, ప్రచార కార్యదర్శి అబ్దుల్ షబ్బీర్, సహాయ కార్యదర్శి బత్తిని రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే నరేందర్ విజయాన్ని ఎవరూ ఆపలేరు

### ఒక్క సమర్థున్నీ ఎదురుకోడానికి అసమర్థులు ఏకమౌతున్నారు

### బిఆరెస్ నాయకులు వడ్డే కోటేశ్వర్ రావు

వరంగల్ ఆగష్టు 21 ప్రభాతవార్త:



వరంగల్ తూర్పు నియోజకవర్గం బిఆరెస్ ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ విజయం ఖాయం అయ్యిందని బిఆరెస్ నాయకులు వడ్డే కోటేశ్వర్ రావు అన్నారు. సోమవారం సిట్టింగ్ ఎమ్మెల్యే నరేందర్ కు కెసిఆర్ ఆశీర్వాదంతో టికెట్ ప్రకటించిన సందర్భంగా వరంగల్ తూర్పు నియోజకవర్గం 33వ డివిజన్ లో స్థానిక కార్పొరేటర్ ముష్కమల్ల అరుణ సుధాకర్ లతో కలిసి బాంబులు పేల్చి స్వీట్స్ పంచి డివిజన్ ప్రజలతో కార్యకర్తలతో సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ గజరాజు నగరంలో తిరిగితే శునకాలు అరిచినట్లు టికెట్ రాదని ఒక్కడూ గెలవడని మరొక్కడు ఉచిత ప్రచారం చేస్తూ పైశాచిక ఆనందం పొందే వాళ్లకు సమాధనంగా రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ టికెట్ ప్రకటించి అందరి నోళ్లు మూయించాడని అన్నారు. టికెట్ రావడం మొదటి ఘట్టం ముగిసిందని గెలుపు రెండవ ఘట్టం మిగిలి ఉందని అందుకు తూర్పు ప్రజలు నాయకులు కార్యకర్తలు అభిమానులు సిద్దంగా ఉన్నారని అన్నారు. ముచ్చటగా మూడోసారి రాష్ట్రంలో బిఆరెస్ అధికారంలోకి వస్తుందని కెసిఆర్ ఆధ్వర్యంలో తెలంగాణ ప్రపంచ స్థాయిలో ముందంజలో ఉంటుందని ధీమా వ్యక్తం చేశారు. కెసిఆర్ ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు అభివృద్ధి బిఆరెస్ ను తెలంగాణలో గెలిపెస్తుందని ప్రతిపక్షం లేని విజయాన్ని తెలంగాణ ప్రజలు చూడ బోతున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు మీరిపెల్లి వినయ్, దోరం ఆనంద్, మార్త రాజు, వంగరి రమేష, బుదారపు మురళీ కృష్ణ (కన్ని) ఎరుగొండ సురేష్, పాశికంటి రాజు (కాశి), వైట్ల శరత్, కుసుమ సతీష్, కటుకూరి రాజేష్, గంగారపు రాజు బిఆరెస్ నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.



# జనగామ వార్త

## కడియంకు టికెట్ కేటాయించడంపట్ల పార్టీశ్రేణుల సంబరాలు



**రఘునాథపల్లి, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

సీఎం కేసీఆర్ ప్రగతి భవన్‌లో సోమవారం జరిగిన విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్‌పార్టీనుంచి స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టికెట్ కేటాయించడంపట్ల మండలపార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తంచేశారు. ఈసందర్భంగా జిల్లారైతుసమన్వయ సమితి సభ్యుడు మారజోడు రాంబాబు ఆధ్వర్యంలో పార్టీశ్రేణులతో కలిసి మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ చౌరస్తావద్ద బాణాసంచా కాల్చి బీఆర్ఎస్‌పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం అంబేద్కర్ విగ్రహంవద్దకు ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం రాంబాబు మాట్లాడుతూ నియోజకవర్గంలో సీఎంకేసీఆర్ చేపట్టిన అనేక సర్వేల్లో ప్రజలు ఎమ్మెల్సీ కడియంశ్రీహరి అభ్యర్థిత్వాన్ని కోరుకున్నారని, సర్వేల ఫలితంగానే సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి కడియం శ్రీహరి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఖాయంచేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల మనిషిగా పేరుగాంచిన కడియంను ప్రజలు ఆశీర్వదించి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈనెల 23న నియోజకవర్గంలో జరిగే భారీ బహిరంగసభకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, సభకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మాజీ వైస్ ఎంపీపీ మల్కాపురం లక్ష్మయ్యగౌడ్, మాజీ మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు పెండ్లి మల్లారెడ్డి, నియోజకవర్గ ప్రచార కార్యదర్శి తాటికొండ వెంకటేష్, రజకసంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఏదునూరి గట్టేశం, ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శి కట్ల సదానందం, హుస్సేన్‌నాయక్, లోనె శ్రవణ్, మందరమేష్, రాంబాబు యువసేన అధ్యక్షుడు వడ్లకొండ శివప్రసాద్, ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలి

**- హుబ్లీ సెంట్రల్ ఎమ్మెల్యే మహేష్ తెంగినకై**

దేవరుప్పుల, ఆగస్టు 21 ప్రభాతవార్త :

పార్టీ బలోపేతానికి ప్రతీ కార్యకర్త కృషిచేయాలని హుబ్లీ సెంట్రల్ ఎమ్మెల్యే మహేష్ తెంగినకై బీజేపీ కార్యకర్తలకు పిలుపునిచ్చారు. దేవరుప్పుల మండల బీజేపీ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఎమ్మెల్యే ప్రవాస్ యోజన దేవరుప్పుల కార్యకర్తల సమావేశానికి బీజేపీ మండల అధ్యక్షులు భాగాల నవీన్‌రెడ్డి సభా అధ్యక్షతన ఏర్పాటు చేయగా కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హుబ్లీ సెంట్రల్ ఎమ్మెల్యే మహేష్ తెంగినకై హాజరయ్యారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతీ ఒక్క కార్యకర్త పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోవు ఎలక్షన్‌లో పాలకుర్తి నియోజకవర్గంలో బీజేపీ జెండా ఎగురవేయాలని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన పథకాలను ప్రజల్లోకి తెలియచేయాలని, నియోజకవర్గంలో కొత్త కమిటీలను ఏర్పాటు చేయాలని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జనగామ అధ్యక్షులు ఆరుట్ల దశమంత్‌రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, పేదగాని సోమయ్య, శిక్షణ తరగతుల ఇన్‌చార్జి పాకనాటి దామోదర్‌రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ పూసల శ్రీమాన్, జాయింట్ కన్వీనర్ కోటేశ్వర్, జిల్లా ఉపాధ్యక్షులు రంగురాము, జిల్లా కార్యదర్శి సోమన్న, రచ్చ కుమార్, సోషల్‌మీడియా కన్వీనర్ రామారావు, తొర్రూరు అర్బన్, రూరల్, అధ్యక్షులు పల్లెకుమార్, సురేష్, వివిధ మోర్చల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# జిల్లాలో మద్యం దుకాణాలకు లక్కీడ్రా ద్వారా లైసెన్స్ దారుల ఎంపిక

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

జనగామ జిల్లాకేంద్రంలోని పెంబర్తి(బీఎంఆర్) గార్డెన్‌లో సోమవారం 2023-25సంవత్సరానికి సంబంధించి లక్కీడ్రా పద్ధతిని మద్యం దుకాణాలకు లైసెన్స్ దారుల ఎంపిక ప్రక్రియను జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య, డీసీపీ సీతారాం, జిల్లా ఎక్సైజ్ శాఖ అధికారిణి కృష్ణప్రియ హాజరై దరఖాస్తు దారుల సమక్షంలో లక్కీడ్రా ద్వారా ఎంపిక చేశారు. ఈసందర్భంగా జనగామ జిల్లాకు సంబంధించిన మద్యం దుకాణాలకు 2,492దరఖాస్తులు రాగా, 47మద్యం దుకాణాలకు లైసెన్స్ దారులను ప్రభుత్వ నిబంధనల మేరకు ఎంపిక చేశారు. కాగా, మద్యం లైసెన్స్ పొందిన వారి వివరాలు ఇలా ఉన్నాయి.. ఓపెన్ కేటగిరిలో హన్మకొండ, హైదరాబాద్, సూర్యాపేట రోడ్ ఏరియా, షాప్‌నెం.1కు వెంకిర్యాలకు చెందిన బోయపల్లి సిద్దారెడ్డికి లభించగా, అదే ఏరియాలో షాప్‌నెం.2 ను కాజీపేట వెంకటాద్రినగర్‌కు చెందిన జక్కుల రామకృష్ణకు లభించింది. షాప్ నెం.3ని వరంగల్ గోపాలపురంకు చెందిన దయ్యాల రవికి కేటాయించగా, బస్టాండ్ ఏరియా, కుర్మవాడ, నెహ్రూపార్కు ఏరియాషాప్ నెం.1 ను సంజయ్‌నగర్‌కు చెందిన కాగితాల మల్లికార్జున్‌కు కేటాయించారు. అదేవిధంగా షాప్‌నెం.2ను కుర్మవాడకు చెందిన బండ మహేష్‌కు కేటాయించారు. షాప్‌నెం.3ని గౌడ కేటగిరిలో రంగారెడ్డి జిల్లా కల్వకుర్తికి చెందిన కాసాని సత్యనారాయణగౌడ్‌కు లభించగా, రైల్వేస్టేషన్ రోడ్ ఏరియా, అమ్మబావి, నెహ్రూపార్కు ఏరియా షాప్ నెం.1ను ధర్మసాగర్‌కు చెందిన తొట్టె ప్రవీణ్‌కు కేటాయించారు. అదేవిధంగా షాప్ నెం.2 ను గౌడ కేటగిరిలో యశ్వంతాపూర్‌కు చెందిన దొంగోని సాయికిరణ్‌కు కేటాయించారు. సిద్దిపేట రోడ్ ఏరియా, ఎమ్మార్వో ఆఫీస్ ఏరియా షాప్ నెం.1ను స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన గన్ను కార్తిక్‌కు కేటాయించగా, షాప్‌నెం.2ను హంటర్‌రోడ్డు హన్మకొండకు చెందిన వి.కవికుమార్‌రెడ్డికి కేటాయించారు. పెంబర్తి గ్రామంలో రంగారెడ్డి జిల్లాకు చెందిన యొర్రోళ్ల శ్రీనివాస్‌కు కేటాయించగా, నెల్లుట్ల షాప్ నెం.1ను గౌడ కేటగిరిలో కట్కూరు బచ్చన్నపేట మండలానికిచెందిన ముశిని శ్రీశైలంకు కేటాయించారు. షాప్ నెం.2ను గౌడ కేటగిరిలో సూర్యాపేటకు చెందిన గర్వందుల అనిల్‌గౌడ్‌కు కేటాయించగా షాప్ నెం.3ని ఓపెన్ కేటగిరిలో కుర్మవాడ జనగామకు చెందిన దయ్యాల శ్రీనివాస్‌కు కేటాయించారు. నర్మెట షాప్‌నెం.1 ను ఓపెన్ కేటగిరిలో అంకుషాపూర్‌కుచెందిన గోలి సతీష్‌కు కేటాయించగా, షాప్‌నెం.2ను పాలకుర్తికి చెందిన బండి శిరీషకు కేటాయించారు. బచ్చన్నపేట షాప్ నెం.1ను ఎస్సీ కేటగిరిలో ముత్తారం జనగామకు చెందిన గ్యార మధుకు కేటాయించగా, షాప్ నెం.2ను గౌడ కేటగిరిలో నెల్లుట్లకుచెందిన కుర్రెముల శ్రీలతకు కేటాయించారు. షాప్ నెం.3ని ఓపెన్ లో సికింద్రాబాద్‌లోని తిరుమలగిరికి చెందిన సుంకరి కవితకు కేటాయించారు. ఛాగల్‌లో ఓపెన్‌లో ఘన్‌పూర్‌కు చెందిన వంగ వేణుకు కేటాయించగా, నిడిగొండ గౌడ కేటగిరిలో పాలకుర్తికి చెందిన కమ్మగాని సమ్మయ్యకు కేటాయించారు.



పాలకుర్తిలో ఓపెన్‌లో ధర్మాపురంకుచెందిన ఎరుకుల్ల శ్రీనివాస్‌కు కేటాయించగా, గౌడ కేటగిరిలో రాజాజినగర్ హన్మకొండకు చెందిన వడ్లకొండ రాజేందర్‌కు కేటాయించారు. ఎస్సీ కేటగిరిలో పెద్దమ్మగడ్డకు చెందిన మంద రాజ్‌కుమార్‌కు కేటాయించగా, ఓపెన్‌లో బచ్చన్నపేటకు చెందిన గార్లపాటి మహిపాల్‌రెడ్డికి కేటాయించారు. మొండ్రాయి ఓపెన్ కేటగిరిలో పాలకుర్తికి చెందిన వీరమనేని మధుకు కేటాయించగా, కొడకండ్లలో ఓపెన్‌లో పాకాలకుచెందిన గాజుల జాన్‌పాల్‌కు కేటాయించారు. ఓపెన్‌లో యాదాద్రి భువనగిరికి చెందిన కూరాటికంటి శారదకుకేటాయించగా, జఫర్‌గడ్ ఎస్సీ కేటగిరిలో ఖిలాసాపురంకు చెందిన అల్లిబిల్లి సుమలతకు కేటాయించారు. ఓపెన్ కేటగిరిలో నెల్లుట్లకు చెందిన ఆకుల రాజేష్‌కు కేటాయించగా, ఓపెన్‌లో రాజాజినగర్ హన్మకొండకు చెందిన వడ్లకొండ రవీందర్‌కు కేటాయించారు. దేవరుప్పులలో గౌడ కేటగిరిలో దేవరుప్పులకు చెందిన మొలుగూరి సోమనర్సయ్యకు కేటాయిం, గా ఎస్సీ కేటగిరిలో శివనగర్‌కు చెందిన తుప్పరి సుహాసిని కి కేటాయించారు. అదేవిధంగా గౌడ కేటగిరిలో ఘన్‌పూర్ భూపాలపల్లికి చెందిన జి.రాజుకు కేటాయించినట్లు అధికారులు వెల్లడించారు.

# ఆరోగ్యశ్రీ లబ్దిదారులకు డిజిటల్ కార్డులు

**- ప్రతీ ఒక్కరూ రేషన్‌కార్డుతో ఈకేవైసీ పూర్తిచేయాలి**

**-సీఎస్సీ జిల్లా మేనేజర్ అరుణ్‌కుమార్**



**జనగామ టౌన్, ఆగస్టు 21 ప్రభాతవార్త :**

రేషన్‌కార్డు ఉన్న ప్రతీ ఒక్కరికి ఐదు లక్షల రూపాయల విలువ గల ఆరోగ్యసేవలను అందించేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఆరోగ్యశ్రీ కార్డులను అందిస్తుందని కామన్‌సర్వీస్ సెంటర్ జనగామ జిల్లా మేనేజర్ సిరిసిల్ల అరుణ్‌కుమార్ తెలిపారు. ఈమేరకు జనగామలో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులు ప్రతీ ఒక్కరూ తప్పనిసరిగా తీసుకోవాలని, ఈ కార్డులు కావాల్సిన వారు మీ దగ్గరలోనే కామన్ సర్వీస్ సెంటర్‌కు వెళ్లి మీ యొక్క రేషన్‌కార్డు, ఆధార్‌కార్డు నెంబర్, ఫోన్ నంబర్ వివరాలను అందించి ప్రతీ ఒక్కరు తమ ఫోటోను దిగి అక్నాలజీమెంట్ నంబర్‌ను పొందగలరని తెలిపారు. ఈవిధం గా దిగిన వారికి త్వరలోనే ప్రభుత్వం కార్డులను అందించడం జరుగుతుందన్నారు. అలాగే గతంలో ఆయుష్మాన్ భారత్ ద్వారా ఫోటోలు దిగినవారు ప్రస్తుతం దిగవలసిన పనిలేదని సూచించారు. తెలంగాణ ప్రభుత్వం ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ సేవలను ఒకే వ్యవస్థ కిందకు తీసుకవచ్చిన తరుణంలో తెలంగాణ ప్రభుత్వం పేరున ఆరోగ్యశ్రీ కార్డులను అందించడం జరుగుతుందన్నారు. ఆలస్యం చేయకుండా మీ దగ్గరలోని కామన్‌సర్వీస్‌సెంటర్లలో ఈసేవలను పొందాలని జిల్లా ప్రజలకు అరుణ్‌కుమార్ తెలియచేశారు.

## అధిష్టానం తీసుకునే నిర్ణయానికి అందరం కట్టుబడి పనిచేయాలి

**బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



బీఆర్ఎస్ పార్టీ అధిష్టానం జనగామ నియోజకవర్గంలో ఎవరికి టికెట్ ఇచ్చినా పార్టీకి కట్టుబడి పనిచేయాలని బచ్చన్నపేట మండల బీఆర్ఎస్ యువజన సంఘం అధ్యక్షులు వడ్డేపల్లి ఉపేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ గ్రామాలలో గ్రామశాఖ అధ్యక్షులకు యూత్ అధ్యక్షులకు, కార్యకర్తలకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హైదరాబాద్‌లో కొంతమంది మంత్రి హరీష్‌రావును కలిసి పల్లా రాజేశ్వర్‌రెడ్డికి టికెట్ ఇవ్వద్దంటూ వినతిపత్రం ఇవ్వడం ఏంటని అన్నారు. ఆ లెటర్‌ప్యాడ్‌లు ఇచ్చినప్పుడు స్టేట్‌మెంట్ ఇచ్చినప్పుడు ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి ఎమ్మెల్యే సీటు ఇవ్వాలని ఎక్కడా లేదని అన్నారు. వీరికి రాజకీయ మనుగడ కల్పించిన వ్యక్తి ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డిని మర్చిపోయారని ఎక్కడ కూడా ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డికి టికెట్ ఇవ్వాలని వీళ్ల ప్రస్తావించినట్లుగా లేదని అందుకేనా ఎమ్మెల్యే మీకు బీఫామ్ ఇచ్చి సర్పంచ్‌లను ఎంపీటీసీలను గెలపించింది అని ప్రశ్నించారు. రానున్న రోజుల్లో బచ్చన్నపేట టీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిష్టానానికి కట్టుబడి పనిచేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో కోఆప్షన్ సభ్యులు షబ్బీర్ అలీ, పట్టణ అధ్యక్షులు గంధమల్ల నరేందర్, జావిత్ పాల్గొన్నారు.

## కడియంకు టికెట్ పట్ల అంబరాన్నంటిన సంబరాలు

**చిల్పూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలంలో బీఆర్ఎస్ పార్టీనుంచి స్టేషన్‌ఘన్‌పూర్ అభ్యర్థిగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టికెట్ కేటాయించడంపట్ల మండల పార్టీ శ్రేణులు సంతోషం వ్యక్తం చేశారు. సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు మామిడాల లింగారెడ్డి, కడియం యువసేన మండల అధ్యక్షులు ఇల్లందుల విజయ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి డీజే పాటలతో మండలకేంద్రంలో ర్యాలీ నిర్వహించి బస్టాండ్ చౌరస్తా వద్ద బాణాసంచా కాల్చి బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు సంబరాలు జరుపుకున్నారు. అనంతరం బైక్‌ర్యాలీ తీశారు. ఈసందర్భంగా కడియం యువసేన నాయకులు మాట్లాడుతూ నియోజకవర్గంలో సీఎంకేసీఆర్ చేపట్టిన అనేక సర్వేల్లో ప్రజలు ఎమ్మెల్సీ కడియంశ్రీహరి అభ్యర్థిత్వాన్ని కోరుకున్నారని, సర్వేల ఫలితంగానే సీఎం కేసీఆర్ నియోజకవర్గానికి కడియం శ్రీహరి ఎమ్మెల్యే అభ్యర్థిత్వం ఖాయంచేసినట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ ఆశీర్వాదంతో ఘన్‌పూర్ నియోజకవర్గ ప్రజల మనిషిగా పేరుగాంచిన కడియంను ప్రజలు ఆశీర్వదించి లక్ష ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈనెల 23న నియోజకవర్గంలో జరిగే భారీ బహిరంగసభకు భారీ ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, సభకు పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, అభిమానులు అధికసంఖ్యలో తరలిరావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో మండల గ్రామ ప్రజలు, చిల్పూర్ సర్పంచ్ ఉద్దెమారి రాజ్‌కుమార్, ఏదునూరి రవీందర్, లోడం రవీందర్, కడియం యువసేన పాల్గొన్నారు.

# కడియంకు టికెట్ ఇవ్వడంతో నాయకుల సంబరాలు

జఫర్‌గఢ్, ఆగస్టు 21 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ టికెట్ ఎమ్మెల్సీ కడియంశ్రీహరికి కేటాయించడంతో మండలంలోని పార్టీ నాయకులు, కార్యకర్తలు సంబరాలు చేసుకున్నారు. ఈసందర్భంగా జఫర్‌గఢ్ మండలంలోని పలు గ్రామాల నుంచి బీఆర్ఎస్‌పార్టీ నాయకులు మండలకేంద్రాలకు చేరుకుని బాణాసంచా కాల్చి భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం పండ్లను పంపిణీ చేశారు. అదేవిధంగా పార్టీనాయకులు ర్యాలీగా అంబేద్కర్ విగ్రహం వద్దకు చేరుకుని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అన్నం బ్రహ్మారెడ్డి మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో సీఎంకేసీఆర్ అనేక సర్వేల్లో కడియంశ్రీహరి ముందంజలో ఉండడంతో కేసీఆర్ కడియం శ్రీహరికి టికెట్ ఇవ్వడం జరిగిందని తెలిపారు. నియోజకవర్గ ప్రజలు అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. బుధవారం 23న ఘన్‌పూర్ నియోజకవర్గంలో జరిగే భారీ బహిరంగసభకు ర్యాలీ నిర్వహిస్తున్నట్లు, సభకు అధికసంఖ్యలో పార్టీనాయకులు, ప్రజాప్రతినిధులు తరలిరావాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ జిల్లానాయకులు పీఏసీఎస్ చైర్మన్ తీగల కరుణాకర్‌రావు, రాజేష్‌నాయక్, మోహన్‌రావు, సుధాకర్‌బాబు, అయోధ్య, ప్రభాకర్, ఎంపీటీసీ ఎడ్ల వెంకటస్వామి, శివయ్య, సర్పంచ్‌లు మల్లయ్య పాల్గొన్నారు.



# అంబరాన్నంటిన కడియం వర్గీయుల సంబరాలు

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టికెట్ కడియం శ్రీహరికి ప్రకటించడంతో సోమవారం డివిజన్‌కేంద్రంలో కడియం వర్గీయుల సంబరాలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా మండలంలోని పలు గ్రామాల్లోని బీఆర్ఎస్ కార్యకర్తలు మండలకేంద్రానికి చేరుకుని సీనియర్ నాయకులు చింతకుంట్ల నరేందర్‌రెడ్డి ఇంటివద్దనుంచి ర్యాలీ నిర్వహించి స్థానిక బస్టాండ్ వద్ద బాణాసంచా కాల్చి సంబరాలు జరుపుకున్నారు. అనంతరం శివునిపల్లి గ్రామంలో వివేకానంద విగ్రహం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు డప్పుచప్పుళ్లతో ఆటపాటలతో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైస్‌మిల్లర్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు బలిదె వెంకన్న, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షులు పోగుల సారంగపాణి, ఎంపీటీసీ రజాక్‌యాదవ్, జిల్లానాయకులు రాపోలు మధుసూదన్‌రెడ్డి, నీల గట్టయ్య, బూర్ల శంకర్, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొన్నారు.



## బాధితురాలికి న్యాయం చేయాలి



పాలకుర్తి, ఆగస్టు 21 ప్రభాతవార్త : నల్గొండ జిల్లా దేవరకొండ మండలం పడమటిపల్లి తండాకు చెందిన గిరిజన మహిళపై థర్డ్ డిగ్రీ ఉపయోగించిన పోలీసులపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసునమోదు చేసి బాధితురాలుకు తగిన న్యాయం చేయాలని ఆలిండియా ఎరుకల హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవరాయ సాయిలు డిమాండ్ చేశారు. సోమవారం మండలకేంద్రంలో ఆయన మాట్లాడుతూ గిరిజన మహిళ అని చూడకుండా పోలీసులు అతికిరాతకంగా థర్డ్ డిగ్రీ ఉపయోగించడం తగదని వారు అన్నారు. లక్ష్మీబాయికి మెరుగైన వైద్యం అందించాలని, రక్షణ కల్పించాల్సిన పోలీసులే ఇలా దండించడం తగదన్నారు. తెలంగాణలో మహిళలకు రక్షణ కరువైందని బాధితురాలికి రూ.50లక్షల ఎక్స్‌గ్రేషియా అందించాలని డిమాండ్ చేశారు.

## నాగమ్మ తల్లికి ప్రత్యేకపూజలు



బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త : నాగులపంచమి పర్వదినం పురస్కరించుకుని సోమవారం మండలకేంద్రంతోపాటు ఆయా గ్రామాల్లోని నాగదేవతల విగ్రహాలకు, పుట్టలవద్ద పసుపు,కుంకుమ సమర్పించి కొబ్బరికాయలు కొట్టి ప్రత్యేకపూజలు చేశారు. ఈసందర్భంగా ఇంటిల్లిపాదిని చల్లంగా చూడు నాగమ్మతల్లి అంటు మహిళలు నాగదేవతను వేడుకున్నారు. మండలకేంద్రంలోని శ్రీశివభక్త మార్కండేయ స్వామి ఆలయంలో పూజారి గణపురం ఆనంద్ ఆధ్వర్యంలో ప్రత్యేకపూజలు నిర్వహించారు. నాగమ్మ విగ్రహానికి పాలుపోసారు. ఆలయంలో అర్చనలు, అభిషేకాలు నిర్వహించారు. ఈకార్యక్రమంలో భక్తులు పెద్దఎత్తున పాల్గొని అమ్మవారికి మొక్కులు సమర్పించుకున్నారు.

## తెలంగాణ ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్ కలిసిన బీఆర్ఎస్ నాయుకులు



దేవరుప్పుల, ఆగస్టు 21 ప్రభాతవార్త : తెలంగాణ ఆరోగ్య శ్రీ ట్రస్టు చైర్మన్‌గా సోమవారం బాధ్యతలు చెపట్టిన సందర్భంగా మాజీ ఎమ్మెల్యే నెమరు గొమ్ముల సుధాకర్ రావు చాంబర్‌లో పంచాయితీరాజ్ శాఖ మంత్రిఎర్రబెల్లి దయాకర్‌రావుతో కలిసి దేవరుప్పుల మండల నాయకులు హార్దిక శుభాకాంక్షలు తెలియజేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ గౌడ్, మాజీ మండల పార్టీ అధ్యక్షుడు మొలుగురి రమేష్, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి చింత రవి, జిల్లా నాయకులు పల్ల సుందర్ రామిరెడ్డి, నిర్మల సర్పంచ్ మలిపెద్ది శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లు కొత్త జలెంధర్ రెడ్డి, కుతాటి నర్సింహులు, కామారెడ్డి గూడెం ఎంపీటీసీ జాకిర్ హుస్సేన్, సీనియర్ నాయకులు జేరిపోతుల సాయిలు. ధరావత్ కిషన్, వంగాల చిరంజీవి, షబ్బీర్, శ్రీను తదితరులు ఉన్నారు.

## బస్‌పాస్ కేంద్రం ప్రారంభం

స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త : స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రంలో కాలేజీ విద్యార్థులకోసం మండలకేంద్రంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి నియోజకవర్గ ఇన్‌చార్జి సింగపురం ఇందిర ఆదేశానుసారం ఎన్ఎస్‌యుఐ ఆధ్వర్యంలో బస్‌పాస్ కేంద్రాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా ఎన్ఎస్‌యుఐ ప్రతినిధులు మాట్లాడుతూ ప్రతీ ఒక్క కాలేజీ విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు అఖిల్, సిరిల్, బన్నీ, తేజ, మహేష్, శ్రీను పాల్గొన్నారు.



పాలకుర్తి వార్త

## మంత్రి హరీష్‌రావును కలిసిన బీఆర్ఎస్ శ్రేణులు



బచ్చన్నపేట, ఆగస్టు 21 ప్రభాతవార్త : మండలంలోని ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులు, ముఖ్యనాయకులు, పార్టీ ప్రతినిధులు కలిసి సోమవారం రాష్ట్ర ఆర్థికశాఖమంత్రి టి.హరీష్‌రావును కలిశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ జనగామ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యే టికెట్ పల్లారాజేశ్వర్‌రెడ్డికి వస్తున్న వదంతుల పట్ల వారు తీవ్రంగా ఖండించారు. పల్లాకు జనగామతో సంబంధం లేదని, పల్లాకు టికెట్ ఇస్తే గులాబి పట్టు ఉన్న జనగామ ప్రతిపక్షాల చేతుల్లోకి పోతుందన్నారు. సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్ జనగామను దృష్టిలో పెట్టుకోవాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు గంగం సతీష్‌రెడ్డి, రైతుబంధు సమితి మండల అధ్యక్షులు చల్లా శ్రీనివాస్‌రెడ్డి, జనగామ కౌన్సిలర్ అరవింద్‌రెడ్డి, సర్పంచ్, ఎంపీటీసీ సభ్యులు, ముఖ్యనాయకులు నరెడ్ల బాల్‌రెడ్డి, కోనేటిస్వామి, వెంకట్, మేకలరాజు, ముశినిరాజు, దాసారం శ్రీనివాస్, నర్సి రెడ్డి, శ్రీనివాస్, అయిలయ్య, వినయ్, శ్రీధర్, భాస్కర్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, ఆజాం, కనకయ్య, తిరుపతి, మల్లేశం, రాజనర్సు, మధుప్రసాద్ పాల్గొన్నారు.

## దళితులతో ఆడుకుంటున్న సీఎంకేసీఆర్



స్టేషన్‌ఘన్‌పూర్, ఆగస్టు 21 ప్రభాతవార్త : సీఎంకేసీఆర్ దళితులను ఆటబొమ్మలా ఆడుకుంటున్నాడని విద్యుత్‌సంఘం రాష్ట్ర నాయకులు వడ్లకొండ పరుశరాములు అన్నారు. సోమవారం డివిజన్ కేంద్రంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలోని ప్రజలకు మాయమాటలు చెప్పి ఓట్లు వేయించుకున్న బీఆర్ఎస్‌పార్టీకి ప్రజలు బుద్దిచెప్పడానికి సిద్దంగా ఉన్నారన్నారు. కేసీఆర్ దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తానని చెప్పి తానే సీఎం పదవి చేపట్టి రాష్ట్రాన్ని అప్పులపాలు చేశాడని విమర్శించారు. కంటి తుడుపుగా ఎమ్మెల్యే రాజయ్యకు ఉపముఖ్యమంత్రి పదవి ఇచ్చి కారణం లేకుండా ఆరునెలలకే ఆ పదవి నుంచి తొలగించి కడియం శ్రీహరిని ఉపముఖ్యమంత్రిగా గద్దెనెక్కించి దళితులను ఒక ఆటబొమ్మలా వాడుకుంటున్నాడని పేర్కొన్నారు. నియోజకవర్గ అభివృద్ధికి తనవంతు సేవ చేయాలనే తలంపుతో తాను రానున్న ఎన్నికల్లో ఎమ్మెల్యేగా బరిలో దిగుతానని తనను ప్రజలు ఆశ్వీర్వదించాలని పరుశరాములు కోరారు.

## కొనసాగుతున్న ఏఎన్ఎంల ధర్నా



జనగామ, ఆగస్టు 21 ప్రభాతవార్త : జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ఏఐటీయుసీ రాష్ట్ర పిలుపుమేరకు ఏఎన్ఎంలు 16రోజులుగా ధర్నా నిర్వహిస్తున్నారు. సోమవారం నిర్వహించిన ధర్నాకు మద్దతుగా జిల్లా ఏఐటీయుసీ సంఘం నాయకులు అధ్యక్షులు కేమిడి మల్లయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి ఆకుల శ్రీనివాస్ మాట్లాడుతూ కరోనా సమయంలో ఎండనక వాననక ఏఎన్ఎంలు రాష్ట్రంలో ఉన్న ప్రజలకు ప్రాణాలను అరచేతిలో పెట్టుకుని సేవ చేశారని, ఆరోజు వారిని దేవుళ్లతో పోల్చిన సీఎం కేసీఆర్‌కు ఈరోజు వారు కనిపించడం లేదా అని, వారిని పట్టించుకోకపోవడం చాలా బాధాకరం అన్నారు. ఈవిషయంలో 2ఏఎన్ఎం ఎలాంటి పరీక్షలు లేకుండా క్రమబద్దీకరించాలని అదేవిధంగా నోటిఫికేషన్ రద్దుచేయాలని, వారిని రెగ్యులరేషన్ చేయాలన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర మహిళా సంఘం నాయకురాలు పాతూరు సుగుణమ్మ, ఏఐటీయుసీ జిల్లా ఉపాధ్యక్షులు రావుల సదానంద్, మోటె శ్రీశైలం, గొల్కొండ నాగరాజు పాల్గొన్నారు.

# భూపాలపల్లి టికెట్ గండ్రకే..

**ప్రకటించిన కేసిఆర్**

**భూపాలపల్లిలో అభిమానుల సంబరాలు**

**భూపాలపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ భూపాలపల్లి నియోజక వర్గ అభ్యర్థిగా గండ్ర వెంకటరమణారెడ్డి పేరును సోమవారం సీఎం కేసిఆర్ ప్రకటించారు. గత కొంత కాలంగా టికెట్ ఎవరికి వస్తుందనే ఉహాగానాల మధ్య సిట్టింగ్‌లకే అవకాశం కల్పించిన సీఎం కేసిఆర్ భూపాలపల్లి అసెంబ్లీ టికెట్‌ను గండ్ర వెంకటరమణారెడ్డికి కేటాయిస్తున్నట్లు ప్రకటించారు. ఎంఎల్‌సి, మాజీ స్పీకర్ సిరికొండ మదుసూదనాచారికి భూపాలపల్లి అసెంబ్లీ టికెట్ ఇవ్వాలని కోరుతూ గత కొంత కాలంగా ఆయన వర్గీయులు కోరుతున్నారు. అంతటితో ఆగకుండా పలు కార్యక్రమాలను చేపట్టడం జరిగింది. కాగా సోమవారం సిరికొండ మదుసూదనాచారి హైదరాబాద్‌లోని ఆయన ఇంటికి గండ్ర దంపతులు వెళ్లి స్వయాన కలసి తమ అభ్యర్థిత్వంకు మద్దతు ఇవ్వాలని కోరటం జరిగింది. కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి ప్రభుత్వ విప్‌గా, గత ఎన్నికల్లో కాంగ్రెస్ నుండి గెలిచిన అనంతరం నియోజక వర్గ అభివృద్దిని దృష్టిలో ఉంచుకొని బిఆర్ఎస్‌లో గండ్ర వెంకటరమణారెడ్డి చేరటం జరిగింది. అప్పటి నుండి నియోజక వర్గ అభివృద్ధి కోసం కోట్లాది రూపాయల నిధులను తీసుకువచ్చి పలు అభివృద్ధి పనులను చేపట్టారు. భూపాలపల్లి పర్యటనకు వచ్చిన తెలంగాణ ఐటి శాఖ మంత్రి కేటిఆర్ సైతం భూపాలపల్లి టికెట్ గండ్ర వెంకటరమణారెడ్డికి వస్తుందని ప్రకటించటం జరిగింది. అప్పటి నుండి కొంత అయోమయంలో నియోజక వర్గ ప్రజలు, కార్యకర్తలు ఉండగా సోమవారం ప్రకటించిన జాబితాలో గండ్ర వెంకటరమణారెడ్డి పేరు ఉండటంతో బిఆర్ఎస్ కార్యకర్తల సంబరాలు అంబరాన్ని అంటాయి. పట్టణంలోని అంబేద్కర్ సెంటర్ వద్ద సోమవారం బిఆర్ఎస్ అనుబంద సంఘాలకు చెందిన ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున తరలివచ్చి బాణాసంచా పేల్చారు.

**మాజీ స్పీకర్‌ను కలసిన గండ్ర దంపతులు**

హైదరాబాద్‌లోని కుందన్‌బాగ్‌లోని ఓల్డ్ మినిష్టర్ క్వార్టర్స్ నందు సోమవారం ఉదయం మాజీ స్పీకర్, ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారిని భూపాలపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి, వరంగల్ జడ్పీ చైర్ పర్సన్, బిఆర్ఎస్ జయశంకర్ భూపాలపల్లి జిల్లా అద్యక్షురాలు గండ్ర జ్యోతి మర్యాద పూర్వకంగా కలిసారు. గత కొంత కాలంగా భూపాలపల్లి అసెంబ్లీ టికెట్ విషయంలో ఇరువురు నేతలు ఆశించటం జరిగింది.



ఎట్టకేలకు నాటకీయ పరిణామాల మధ్య గండ్ర దంపతులు మాజీ స్పీకర్ మదుసూదనాచారిని కలసి అసెంబ్లీ టికెట్ విషయంలో తమ సహాకరించటంతో పాటు గెలుపుకు ముందుండాలని కోరినట్లు సమాచారం. ఇందుకు సానుకూలంగా స్పందించి చారి ఎన్నికల్లో విజయం కోసం కృషి చేస్తామని హామీ ఇచ్చినట్లు తెలిసింది.

=కృతజ్ఞతలు తెలిపిన గండ్ర దంపతులు

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భూపాలపల్లి నియోజక వర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా పేరును ప్రకటించటం పట్ల గండ్ర దంపతులు హర్షం వ్యక్తం చేశారు. తమ అభ్యర్థిత్వంను ప్రకటించిన సీఎం కేసిఆర్, బిఆర్ఎస్ రాష్ట్ర అద్యక్షుడు కేటిఆర్, మంత్రులు సత్యవతి రాథోడ్, ఎర్రబెల్లి దయాకర్‌రావు, ఎంఎల్‌సి సిరికొండ మదుసూదనాచారిలకు ప్రత్యేక దన్యవాదములు తెలిపారు. తమపై ఎంతో విశ్వాసంతో టికెట్ ఇచ్చినందున భూపాలపల్లి నియోజక వర్గం నుండి బిఆర్ఎస్ తరపున పోటీ చేసి గెలిచి సీఎం కేసిఆర్‌కు కానుక ఇస్తామని ప్రకటించారు.

## జయశంకర్ వార్త



భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

### కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలి



**భూపాలపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థుల విజయం కోసం పనిచేయాలని జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాంగ్రెస్ కమిటీ అద్యక్షుడు అయిత ప్రకాష్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో సోమవారం ఎస్టీ డిపార్ట్‌మెంట్ జిల్లా చైర్మన్ పోరిక సమ్మయ్య నాయక్ అద్యక్షతన మంథని నియోజక వర్గంలోని ఐదు మండలాల ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈసందర్భంగా ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో ఎస్టీ సామాజిక వర్గంలో ఉన్నటువంటి వారిని చైతన్యపరచి కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఎస్టీ సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా లకావత్ సవేందర్‌ను నియమించి పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అద్యక్షుడు ఇస్లావత్ దేవన్, ఎన్ఎస్‌యుఐ జిల్లా అద్యక్షుడు బట్టు కర్ణాకర్, నాయకులు జంగిడి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్ఎంపి, పీఎంపీ నూతన కమిటీ ఎన్నిక



**భూపాలపల్లి రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్ర ఆర్ఎంపీ, పీఎంపీ వెల్ఫేర్ అసోసియేషన్ భూపాలపల్లి మండల రూరల్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంకు ముఖ్య అతిథులుగా అసోసియేషన్ జిల్లా అద్యక్షుడు కత్తి సంపత్, నాయకులు వంగ కుమారస్వామిలు హాజరయ్యారు. భూపాలపల్లి మండల రూరల్ అద్యక్షులుగా మూడవ సారి అశోక్‌రెడ్డి ఏకగ్రీవంగా ఎన్నిక కాగా ఉపాధ్య క్షులుగా చెలికాని రవీందర్ ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దుబాసి బాలరాజు, చైర్మన్ చాగర్తి లక్ష్మినారాయణ, వర్కింగ్ ప్రసిడెంట్ రాజు, అధికార ప్రతినిధి చేపూరి రాజేందర్, జిల్లా ఉపాద్యక్షులు దూలం కుమార్, అడ్వయిజర్ నరసింహాచారి, మండల అద్యక్షులు కూతురు రమణ, పట్టణ అద్యక్షుడు గన్నారపు రమేష్ పాల్గొన్నారు.

### హెచ్ఎంలకు ఉన్నతి శిక్షణ కార్యక్రమం

**భూపాలపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**



జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేస్తున్న ప్రధానోపాద్యాయులకు జిల్లా కేంద్రంలో సోమవారం ఉన్నతి శిక్షణ కార్యక్రమం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో జిల్లా విద్యాశాఖాధికారి ఎన్ రాంకుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థుల ప్రస్తుత విద్యా పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని 2023=24 విద్యా సంవత్సరం నుండి ఆయా తరగతులకు చెందిన సామార్థ్యాల సాధన కోసం అందుకు అవసరమైన కనీస స్థాయి సామార్థ్యాల సాధనతో ప్రారంభించి ఇందుకోసం కార్యాకరణ ప్రణాళికలను ప్రభుత్వం రూపోందించిందని అన్నారు. విద్యార్థులు నూరు శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో క్వాలిటీ కోఆర్డినేటర్ కాయిత లక్ష్మణ్, భూపాలపల్లి, మహాదేవ్‌పూర్, కాటారం, మల్హర్, పలిమెల మండలాలకు చెందిన ప్రధానోపాద్యాయులు పాల్గొన్నారు.

# లాటరీ ద్వారా పారదర్శకంగా 57మద్యం షాపుల కేటాయింపు ఖరారు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా**

**కలెక్టర్ భవేష్ మిశ్రా**

**ప్రభాతవార్త ప్రతినిధి - జయశంకర్ భూపాలపల్లి**

లాటరీ పద్ధతి ద్వారా పారదర్శకంగా జిల్లాలో 57మద్యం షాపులు కేటాయింపు చేయడం జరిగిందని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా తెలిపారు. సోమవారం సింగరేణి మిని ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన మద్యం(ఏ4) షాపుల కేటాయింపు ప్రక్రియలో జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా పాల్గొన్నారు. భూపాలపల్లి, ములుగు జిల్లాలలో ఉన్న 60ఏ4 మద్యం షాపులకు 2068దరఖాస్తులు వచ్చాయని, దరఖాస్తుదారుల సమక్షంలో పారదర్శకంగా లాటరీ పదకధతిన మద్యం షాపుల కేటాయింపు చేశామని, దరఖాస్తులు తక్కువ రావడం వలన 3షాపులకు డ్రా వాయిదా వేశామని అన్నారు. మద్యం షాపుల కేటాయింపు మొత్తం ప్రక్రియను వీడియోగ్రఫీ చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మద్యం షాపులను దక్కించుకున్న వారు ప్రభుతకవం నిర్దేశించిన ఎక్సైజ్ టాక్స్ వార్షిక పన్నులో 6వ వంతు వెంటనే చెల్లించి



కన్ఫర్మేషన్ లెటర్ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ఎక్సైజ్ సూపరిండెంట్ వేముల శ్రీనివాస్, దరఖాస్తు దారులు, ఎక్సైజ్ శాఖ సిబ్బంది, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### కార్యాలయంను ప్రారంభించిన జీఎం

**కోల్‌బెల్ట్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

భూపాలపల్లి కేటికే 5వ గని సమీపంలో ఆదునీకరించిన అన్వేషన విభాగం భవనంను ఏరియా జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జీఎం ఎక్స్‌ప్లోరేషన్ బి శ్రీనివాసరావు, ఏజిఎం శివనారాయణ, డిజిఎం సివిల్ రవికుమార్, డివైఎస్ఈ బాలరాజు, డీజీఎం గోవర్ధన్‌రావు, ఎస్ఈ శ్రీనివాసరావు పాల్గొన్నట్లు ఏరియా అధికార ప్రతినిధి అజ్మీర తుకారాం తెలిపారు.



# ఉద్యమ కార్యచరణ చేపడతాం..

**మొగుళ్లపల్లి, ఆగస్టు 21, ప్రభాతవార్త**



ఉపాధ్యాయ, విద్యారంగ సమస్యల పరిష్కారం జరుగుతుదని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామని, లేనిచో ఉద్యమకార్యచరణ చేపడుతామని, విద్యారంగ సమస్యల పరిష్కారం పిఆర్‌టియుతోనే సాధ్యమని, జిల్లా ప్రధాన కార్యదర్శి కుసునపు కిరణ్ కుమార్ అన్నారు. పిఆర్‌టియు సభ్యత్వ నమోదులో భాగంగా సోమవారం ఆయన మాట్లాడారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టబోయే నూతన హెల్త్ స్కీం యొక్క మార్గదర్శకాల రూపకల్పన తదిదశకు చేరుకుందనీ, త్వరలో ముఖ్యమంత్రి ఆమోదంతో ఉద్యోగ, ఉపాధ్యాయులతో పాటుగా మోడల్ స్కూల్, కేజీబివి అన్ని గురుకులాలలో పని చేస్తున్న ఉపాధ్యాయుల అందరికీ త్వరలో ఉపాధ్యాయులకు హెల్త్‌కార్డు మంజూరు అవుతాయన్నారు. పెండింగ్‌లో ఉన్న అన్ని బిల్లులు త్వరలో చెల్లింపులు అవుతాయని, ఉపాధ్యాయ పదోన్నతులు, బదిలీలు చేయడం 317జిఓ బాధితుల సమస్యల పరిష్కారం, పాత ఫెన్షన్ సాధన, ప్రాథమిక పాఠశాలలో పోస్టుల మంజూరు, టీచర్ల బదిలీలు, కేజీబివి పాఠశాలల ఉపాధ్యాయులకు టైం స్కేల్, సమస్యల పరిష్కారం, పాఠశాలల మౌళిక వసతుల కల్పన మొదలగు ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నామన్నారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి పోలు నాగరాజు, గుండెల్లి రాజయ్య, సామల రమేష్, ఎన్,కృష్ణారెడ్డి, చిలకమారి సదానందం, ఎన్.రవీందర్, సాంభయ్య, టి.శ్రీనివాస్, బోయిని కుమారస్వామి, గోనెల చంద్రయ్య, పసునూటి రాము తదితరులు పాల్గొన్నారు.

# మళ్లీ శంకర్‌నాయక్‌ను ఆశీర్వదించిన సిఎం

## -ప్రజల మనుసులను గెలిచిన శంకర్‌నాయక్‌కే పార్టీ టికెట్
## -సంబరాల్లో జిల్లా పార్టీ శ్రేణులు





*మహబూబాబాద్, ఆగస్టు21, ప్రభాతవార్త*

రాష్ట్ర ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర్‌రావు సోమవారం ప్రకటించిన సార్వత్రిక ఎన్నికల అభ్యర్థుల జాబితాలో మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు స్థానం కల్పించి ఆశీర్వదించారు. గత కొద్దిరోజుల నుండి నెలకొన్న ఉత్కంఠకు సిఎం తెరదించారు. సిట్టింగ్ ఎమ్మెల్యేగా ఉన్న శంకర్‌నాయక్‌కు రాబోయే ఎన్నికల్లో టికెట్ కేటాయించి పార్టీ శ్రేణుల్లో ఉత్సాహాన్ని నింపారు. ఈ సందర్భంగా సిఎం కేసీఆర్ పిలుపుమేరకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ హైద్రాబాద్ వెళ్లడంతో ఆయన సతీమణి సీతామహాలక్ష్మి, మున్సిపల్ చైర్మన్‌పాల్వాయి రామ్మోహన్‌రెడ్డిల ఆధ్వర్యంలో బిఆర్ఎస్ క్యాంపు కార్యాలయం ఎదుట పెద్దఎత్తున టపాకాయలు పెల్చి క్యాంపు కార్యాలయం నుండి నాయకులు, కార్యకర్తలతో కలసి నెహ్రూసెంటర్ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సిఎం కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేసి టపాసులు పెల్చి మిఠాయిలు పంచుకొని సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ ఇటీవల జిల్లా కలెక్టర్ కార్యాలయం ప్రారంభోత్సవానికి వచ్చిన సమయంలో మహబూబాబాద్ నియోజకవర్గంలో జరిగిన అభివృద్ధిని చూసి ఆనాడే షహబాష్ శంకర్‌నాయక్ అన్నాడని ఆమె గుర్తుచేశారు. ప్రజల్లో ఉన్న ఆధరణను చూసి ప్రజల మనసులను గెల్చుకున్న నాయకుడని గ్రహించి తిరిగి మరల ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు టికెట్ కేటాయిస్తేనే అభివృద్ధి రెట్టింపు అవుతుందనే నమ్మకంతో టికెట్ ఇచ్చారన్నారు. సిఎం నమ్మకాన్ని ఏమాత్రం వమ్ముచేయకుండా ఎమ్మెల్యే శంకర్‌నాయక్ బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ నియోజకవర్గాన్ని అభివృద్ధి పథంలో పరుగులు పెట్టిస్తారని అన్నారు. వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో శంకర్‌నాయక్‌ను భారీ మెజార్టీతో గెలిపించాలని పార్టీ నాయకులకు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఫరీద్, వార్డు కౌన్సిలర్ మార్నేని వెంకన్న, నాయకులు, మహిళ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

------

# కాంగ్రెస్‌పార్టీ గెలుపుదిశగా పయనించేలా కృషిచేయాలి



*మహబూబాబాద్, ఆగస్టు21, ప్రభాతవార్త*

రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ గెలుపుదిశగా పయనించేలా మహబూబాబాద్ జిల్లా పార్టీ కార్యకర్తలు నిరంతరం శ్రమించాలని టిపిసిసి ఎస్టిసెల్ రాష్ట్ర కోఆర్డినేటర్ గుగులోతు వెంకట్‌నాయక్ పిలుపునిచ్చారు. సోమవారం మాజీ ఉపముఖ్యమంత్రి దామోదర రాజనర్సింహ, ఏఐసిసి ఎస్సి,ఎస్టీ విభాగం కోఆర్డినేటర్ కొప్పుల రాజు, మాజీ ఎమ్మెల్యే వంశీ చందర్‌రెడ్డిలను జాతీయ కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లిఖార్జునఖర్గే సిడబ్ల్యూసి వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానిత సభ్యులుగా నియమించడంతో సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, టిపిసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈసందర్భంగా పట్టణంలోని టిపిసిసి ఆదివాసి చైర్మన్ బెల్లయ్యనాయక్ క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో బిఆర్ఎస్, కేంద్రంలో బిజెపి పార్టీలు అవలంభిస్తున్న ప్రజావ్యతిరేఖ విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని అన్నారు. కాంగ్రెస్‌పార్టీ నాయకులు క్షేత్రస్థాయిలో ప్రజలతో మమేకమై వారికి అండగా నిలబడాలన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టియుసి జిల్లా అధ్యక్షుడు వెన్నమల్ల వెంకటస్వామి, టిపిసిసి ఎస్సి విభాగం రాష్ట్ర కోఆర్డినేటర్ తిప్పర్తి శ్రీధర్, మాజీ జెడ్పిటిసి జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, పట్టణ ఒబిసి అధ్యక్షుడు లింగాల వీరభద్రంగౌడ్, పట్టణ ఎస్టి సెల్ అధ్యక్షుడు తేజావత్ శంకర్‌నాయక్, యుగందర్‌రెడ్డి, పెల్లి సునిల్, మంద ఉప్పలయ్య, ఆరిందుల వెంకటాచారి, దుర్గేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి మద్యం టెండర్లపై ఉన్న శ్రద్ధ డబుల్‌బెడ్‌రూంలపై లేదు



*మహబూబాబాద్ నెహ్రూసెంటర్, ఆగస్టు21, ప్రభాతవార్త*

రాష్ట్ర ప్రభుత్వానికి మద్యం టెండర్లపై ఉన్న శ్రద్ధ డబుల్‌బెడ్‌రూంల ఇండ్ల పంపకంపై లేదని పివైఎల్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు సామ పాపన్న, సిహెచ్ గణేష్‌లు విమర్శించారు. సోమవారం జిల్లా కలెక్టర్‌రేట్‌లో జరుగుతున్న మద్యం షాపుల డ్రా కార్యక్రమాన్ని రద్దుచేయాలని ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కేసీఆర్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఉచిత పథకాల పేరుతో ప్రజలను ప్రలోభాలకు గురిచేస్తుందని అన్నారు. అధికారంలోకి వచ్చిన తొమ్మిదేండ్ల కాలంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయకపోగా కొత్త హామీలను ఇస్తుందని ఎద్దేవా చేశారు. సాధారణ ప్రజలకు ఇంటిస్థలాలు ఇచ్చి ఇండ్లు నిర్మించాలని, అర్హులకు ఆసరా పెన్షన్‌లు అందించాలని డిమాండ్ చేశార. ఈ కార్యక్రమంలో నాయకులు సామ రజిత, మునిత, కల్పన, సురేష్, కృష్ణ,ఏకాంబ్రం, జగన్, ఉపేందర్, శ్రీను, కళ్యాణ్, రాము, అన్వేష్ తదితరులు పాల్గొన్నారు.

## హరిప్రియ ఖరారుపట్ల హర్షం

*గార్ల, ఆగస్టు21 ప్రభాతవార్త:*

ఇల్లందు నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టి అభ్యర్థిగా ఇల్లందు శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియనాయక్ పేరును ముఖ్యమంత్రి కెసిఆర్ ఖరారు చేయడం పట్ల మండల బిఆర్ఎస్‌పార్టి హర్షం వ్యక్తం చేశారు. సోమవారం పార్టి మండల అద్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్ నెహ్రూసెంటర్‌లో స్వీట్లు పంచిపెట్టి, భాణాసంచా కాల్చి సంబురాలు నిర్వహించారు. మర్రిగూడెం వేట వెంకటేశ్వరస్వామి ఆలయంలో రానున్న ఎన్నికల్లో అత్యధిక మెజార్టితో గెలుపొందాలని స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. పాఖాల యేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణానికి ప్రభుత్వం ద్వారా 15కోట్ల రూపాయల మంజూరుకు ఎంతగానో కృషి చేశారన్నారు. నియోజకవర్గ ప్రజలు రానున్న ఎన్నికల్లో ప్రజలు అత్యధిక మెజార్టితో గెలిపించనున్నారని ఆశ్యాభావం వ్యక్తం చేశారు. మర్రిగూడెం గ్రామంలో సర్పంచ్ భూక్య బుజ్జి పార్టి నాయకులు హర్షం వ్యక్తం చేసి స్వీట్లు పంచిపెట్టి భాణాసంచా కాల్చి సంబురాలు చేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్, లింగాల ఉమేష్, ఖధీర్‌బాబా, పానుగంటి రాధాకృష్ణ, భూక్య మోతిలాల్, సక్రు, అమర్‌చంద్, జాంబ, గాజుల గణేష్, గద్దపాటి నరసింహరావు, రెడ్డిమల్ల ఉమేష్‌గౌడ్, బత్తిని సంపత్, బండారు వెంకట్, లచ్చునాయక్, ఉన్నారు.

## కాషాయ జెండా ఎగురవేయడం ఖాయం

*గార్ల, ఆగస్టు21 ప్రభాతవార్త:*

రానున్న ఎన్నికల్లో దేశం, తెలంగాణ రాష్ట్రంలో బిజెపిపార్టి ఆద్వర్యంలో కాషాయం జెండా ఎగురవేయడం ఖాయమని మహరాష్ట్ర కంగన్‌ఘాట్ నియోజకవర్గ ఎమ్మెల్యే సమీర్ కునావర్ అన్నారు. బిజెపి మండల అద్యక్షులు జస్వంత్ ఠాకూర్ ఆద్వర్యంలో నిర్వహించిన ఎమ్మెల్యే ప్రభాస్‌యోజన కార్యక్రమంలో మాట్లాడుతు రాష్ట్రంలో కెసిఆర్ అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలు,మోసపూరిత మాటలు, మాయ మాటలతో ప్రజలను మభ్యపెడుతు పాలన కొనసాగిస్తున్నారని ఆరోపించారు. నరేంద్రమోడి ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి పథకాలతో రాష్ట్రంలో ప్రజలు బిజెపి పార్టికి అధికారం పట్టం కట్టనున్నారని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం మండల పరిధి పుల్లూరు గ్రామం నుండి 30మంది యువత వివిధ పార్టిల నుండి బిజెపి పార్టిలోకి చేరగా వారి కాషాయం కండువాలు కప్పి పార్టిలోకి ఆహ్వానించారు. పార్టి యొక్క సంస్థాగత విషయాలపై పార్టి కార్యకర్తలతో చర్చించారు. ఈకార్యక్రమంలో నియోజకవర్గ కన్వీనర్ బాలగాని గోపికృష్ణ, ఎస్టిమోర్చా రాష్ట్రకార్యవర్గ సభ్యులు సురేందర్ నాయక్, జిల్లా అధికార ప్రతినిధి రామచంద్ర నాయక్, జంపాల శ్రీను, నేలంనాగేంద్రబాబు, మండల నాయకులు వెంగళి బుచ్చిబాబు, దేవా, వీరస్వామి, కత్తిరాజేష్, నరేష్, చిరంజీవి, తదితరులున్నారు.

## మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, తొర్రూరు

## అనుమతుల్లేని ఎరువులు విక్రహిస్తే కఠిన చర్యలు



*మహబూబాబాద్, ఆగస్టు21, ప్రభాతవార్త*

అనుమతుల్లేని ఎరువులు, పురుగుమందులను రైతులకు విక్రయిస్తే కఠిన చర్యలు తీసుకొని పిడియాక్ట్ నమోదు చేస్తామని వ్యవసాయ శాఖ ఎ.డి.ఎ లక్ష్మినారాయణ హెచ్చరించారు. సోమవారం పట్టణంలోని శ్రీబాలాజీ అగ్రిమాల్, కళ్యాణ్‌ఫర్టిలైజర్, ఎస్.వి అగ్రిమాల్, కిసాన్ అగ్రిమాల్, వెంకటేశ్వర ఫర్టిలైజర్‌లను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రైతులకు ఎరువులను విక్రయించే సమయంలో రైతులకు రశీదులు ఇవ్వాలన్నారు. స్టాక్ రిజిస్టర్, బిల్‌బుక్స్, లైసెన్స్‌లు తప్పనిసరిగా ఉండాలని తెలిపారు. అనుమతుల్లేకుండా ఫర్టిలైజర్స్‌ను నడిపిస్తే షాపులను సీజ్ చేయడం జరుగుతుందన్నారు. ఆయన వెంట వ్యవసాయ శాఖ మండల అధికారి ఎన్.తిరుపతిరెడ్డి తదితరులు ఉన్నారు.

## డోర్నకల్ అసెంబ్లీ స్థానానికి ధరఖాస్తు చేసుకున్న నెహ్రూనాయక్



*కురవి, ఆగస్టు21, ప్రభాతవార్త*

డోర్నకల్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అసెంబ్లీ స్థానానికి మహబూబాబాద్ జిల్లా పార్టీ అధ్యక్షుడు భరత్‌చందర్‌రెడ్డి ఆధ్వర్యంలో ధరఖాస్తు చేసుకున్నట్లు టిపిసిసి రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్‌చైర్మన్ మాలోతు నెహ్రూనాయక్ తెలిపారు. తన ధరఖాస్తును టిపిసిసి పరిశీలించి టికెట్ కేటాయిస్తే డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి పూర్వ వైభవం తీసుకొస్తానని అన్నారు. ఆయన వెంట ఉమ్మడి మాజీ జిల్లా జెడ్పిచైర్‌పర్సన్ మెరుగు సత్యనారాయణ, గుగులోతు లాలు, భూపాల్‌సింగ్, పార్టీ నాయకులు ఉన్నారు.

## అన్నివర్గాల ప్రజలకు సముచిత స్థానం



*మరిపెడ, ఆగస్టు21, ప్రభాతవార్త*

తెలంగాణ రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు సిఎం కేసీఆర్ సముచిత స్థానం కల్పిస్తున్నారని డోర్నకల్ ఎమ్మెల్యే డి.ఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మరిపెడ మున్సిపాలిటి కేంద్రంలోని ఆడిటోరియంలో బిసి కులాలకు చెందిన 3వేల మంది లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడ లేనివిధంగా ముస్లిం, మైనార్టీల అభివృద్ధి సంక్షేమం కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ వారికి ప్రత్యేకంగా మైనార్టీ బంధు పథకం ద్వారా రూ.లక్ష పూర్తి సబ్సిడితో అందించి అండగా ఉంటున్నామన్నారు. కేసీఆర్ పాలన అంటేనే ప్రజలకు భరోసా అని అన్నారు. ఈ కార్యక్రమంలో డోర్నకల్ నియోజవర్గ ఆరు మండలాల ప్రజాప్రతినిధులు, అధికారులు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు టికెట్ కేటాయించడం పట్ల హర్షం

నెల్లికుదురు, ఆగష్టు 21, ప్రభాతవార్త



మహబూబాద్ శాసనసభ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయకే అధిష్ఠానం టికెట్ ప్రకటించడం పట్ల మండల వ్యాప్తంగా నాయకులు హర్షం వ్యక్తం చేస్తున్నట్లు మండల వర్కింగ్ అధ్యక్షులు బొబ్బిలి మహేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ దార్ల రాంమూర్తి, తొర్రూరు ఏఎంసీ వైస్ చైర్మెన్ విజయ్ యాదవ్, పిఏసిఎస్ చైర్మెన్ దీకొండ వెంకన్నల తోపాటు వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు. బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. ఈ మేరకు మండల కేంద్రంలోని అంబేడ్కర్ సెంటర్లో బాణాసంచా కాల్చి మిఠాయిలు పంపిణీ చేశారు. ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌పై నమ్మకంతో మూడోసారి ఎమ్మెల్యేగా టికెట్ కేటాయించడం పట్ల ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ వర్కింగ్ అధ్యక్షులు యాసం రమేష్, యువజన విభాగం మండల అధ్యక్షులు జంగ వంశీ యాదవ్‌తోపాటు వివిధ విభాగాల చైర్మెన్లు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

**ఇనుగుర్తిలో......**

ఇనుగుర్తి ః మహబూబాద్ శాసనసభ నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థిగా ప్రస్తుత ఎమ్మెల్యే బానోతు శంకర్ నాయక్ అధిష్టానం టికెట్ ప్రకటించడం పట్ల మండల వ్యాప్తంగా నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాణాసంచకాల్చి, మిఠాయిలు పంపిణీ చేస్తూ, సంబురాలు జరుపుకున్నారు.

## సాదా సీదాగా మండల సర్వసమావేశం

నెల్లికుదురు, ఆగష్టు 21, ప్రభాతవార్త



మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో ఎంపిపి ఎర్రబెల్లి మాధవి నవీన్‌రావు అధ్యక్షతన స్థానిక జడ్పిటీసి మేకపోతుల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్య అతిధిగా విచ్చేయగా సోమవారం నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో ఒక్కొక్కటి శాఖల వారిగా సమీక్ష నిర్వహించారు. విద్యుత్ అధికారులు ప్రజాప్రతినిధులకు పూర్తిస్థాయిలో సహకరించడం లేదని, గ్రామాల్లో పెండింగ్ పనులు ఉన్నాయని, అధికారులు నిర్లక్ష్యం వీడి పెండింగ్ పనులు లేకుండా పూర్తి చేయాలని వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్, సర్పంచ్‌లు కొమ్ము అనీల్, బిక్కునాయక్‌లు విద్యుత్ అధికారుల పనితీరుపై నిలదీశారు. పిఆర్ఏఈ రాజశేఖర్ మాట్లాడుతూ..... మండలానికి నూతనంగా కొన్ని గ్రామపంచాయతీ భవనాలు మంజూరైయ్యాయని పలు అంశాలు వివరించారు. అనంతరం జడ్పిటీసి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.....ఇటీవల కురిసిన వర్షాలకు ఆర్అండ్‌బి రోడ్డుకు ఇరువైపుల ఉన్న మట్టికొట్టుకుపోవడంతో గుంతలు ఏర్పడ్డాయిని అధికారులు పరిశీలించి పనులు చేయించేందుకు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఓ శేషాద్రి, తహశీల్దార్ రాజు, పిఏసిఎస్ చైర్మెన్లు, స్థానిక సర్పంచ్ బీరవెల్లి యాదగిరిరెడ్డి, స్థానిక ఎంపిటీసి వాణిశ్రీనివాస్, మండల కోప్షన్ సభ్యులు ఎండి రహిమాన్, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలు తదితరులు పాల్గొన్నారు.

## డోర్నకల్ గడ్డ రెడ్యానాయక్ అడ్డా

**-8వ సారి ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్యానాయక్**

నర్సింహులపేట, ఆగష్టు 21, ప్రభాతవార్త



డోర్నకల్ అంటేనే రెడ్యానాయక్ అని, రెడ్యా నాయక్ అంటేనే డోర్నకల్ అని, ఇదే నియోజవర్గం నుండి 8వ సారి బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థిగా రెడ్యానాయక్‌ను ముఖ్యమంత్రి కేసిఆర్ టికెట్ ఇవ్వడం పట్ల పలువురు నాయకులు, కార్యకర్తలు సిఎంకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నారు. బిఆర్ఎస్ పార్టీ తరుపున ఈ సాగి మూడోసారి విజయం సాధించడం ఖాయమని రెడ్యానాయక్ గెలుపును ఎవ్వరు ఆపలేరన్నారు.

## మండల కేంద్రంలో బిఆర్ఎస్ నాయకుల సంబరాలు

టేకుమట్ల, ఆగస్టు 21, ప్రభాతవార్త

ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సిఎం కేసిఆర్ టికెట్ కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ టేకుమట్ల ఎంపిపి రెడ్డి మల్లారెడ్డి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు సట్ల రవి ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు జరుపుకున్నారు. అనుకున్నట్టుగానే ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డికి టికెట్ కేటాయించడం పట్ల సీఎం కేసిఆర్‌కు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో టేకుమట్ల సర్పంచ్ పోలాల సర్వోత్తమ్‌రెడ్డి టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి ఆకునూరి తిరుపతి రాఘవపూర్ సర్పంచ్ నంది కొండ శోభారాణి మహిపాల్‌రెడ్డి, ఎంపిటిసి సంగీ రవి, పెరుమా ండ్ల చంద్రకళ మొగిలి ఆరెపల్లి సర్పంచ్ గజ్జి సుజాత రమేష్, అంకుషాపూర్ సర్పంచ్ పందుగ శ్రీనివాస్, సోమనపల్లి సర్పంచ్ ఉద్దమారి మహేష్, మం డల నాయకులు తుమ్మెటి సురేందర్‌రెడ్డి, రేణిగుంట్ల రాజు పాల్గొన్నారు.

## డోర్నకల్‌లో కాంగ్రెస్ జెండా ఎగురవేస్తాం

నర్సింహులపేట, ఆగష్టు 21, ప్రభాతవార



రాబోవు ఎన్నికల్లో డోర్నకల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేయడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మాలోతు నెహ్రూనాయక్ అన్నారు. ఏఐసిసి, పిసిసి ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీనుండి ఎమ్మెల్యేగా పోటీ చేయడానికి తాను గాంధీభవన్‌లో ధరఖాస్తును సమర్పించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ....నియోజకవర్గం నుండి పార్టీ పోటీచేయడానికి తనకు అవకాశం కల్పిస్తే, నియోజకవర్గాన్ని ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతామన్నారు. పార్టీ పెద్దల ఆశీస్సులతో టికెట్ తనకే వస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పార్టీ అధ్యక్షులు భరత్‌చందర్‌రెడ్డి, మాజీ జడ్పిచైర్మెన్ మేర్గు సత్యనారాయణ, జిల్లా ఆదివాసి వైస్ చైర్మెన్ లాలు నాయక్, జిల్లా నాయకులు భూపాల్‌సింగ్, సురేష్, జగదీష్, ఉపేందర్, శ్రీను, అనీల్, శంకర్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కోటగుళ్లలో ఘనంగా శ్రావణ సోమవార పూజలు

గణపురం, ఆగష్టు 21, ప్రభాతవార్త

కాకతీయుల కళాక్షేత్రం శ్రీ భవాని సహిత గణపేశ్వరాలయం కోటగుళ్లలో శ్రావణ మొదటి సోమవారం సందర్భంగా స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉదయం గణపతి పూజతో కార్యక్రమాలను అర్చకులు నరేష్ ప్రారంభించారు. అనంతరం గణపేశ్వరునికి, నందీశ్వరునికి రుద్రాభిషేకం నిర్వహించారు. నాగుల పంచమి పర్వదినం సందర్భంగా పెద్ద ఎత్తున మహిళలు తరలి వచ్చి నాగదేవుని పుట్ట వద్ద ప్రత్యేక పూజలు నిర్వహించి పుట్ట వద్ద నాగదేవునికి క్షీరాభిషేకం నిర్వహించారు. ఈసందర్భంగా కోటగుళ్ల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా భారీ ఏర్పాట్లు చేశారు.

## డీఎం ప్రసన్నలక్ష్మికి శుభాకాంక్షలు తెలిపిన ఉద్యోగులు

నర్సంపేట, ఆగస్టు 21, ప్రభాతవార్త



ఆర్టీసి కోరుట్ల డిపో నుండి ఇటీవల బదిలీపై వచ్చి నర్సంపేట డిపో 23వ డీఎంగా బాధ్యతలు స్వీకరించిన కే.ప్రసన్నలక్ష్మిని డిపో కార్మిక నాయకుడు గొలనకొండ వేణు ఆధ్వర్యంలో ఉద్యోగులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా వారు నూతన డీఎం ప్రసన్నలక్ష్మిని శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగులు కొలిశెట్టి రంగయ్య, బొడిగె రాజు, కందికొండ మోహన్, బూర ప్రవీణ్, సంజీవ, లక్ష్మణ్, సాబీర్‌పాషా, ఎండికే పాషా తదితరులు పాల్గొన్నారు.




## ఉచిత కంటి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలి

తొర్రూరు రూరల్, ఆగస్టు 21, ప్రభాతవార్త

ఉచిత కంటి పరీక్షను సద్వినియోగం చేసుకోవాలని మండలంలోని వెంకటాపురం గ్రామ సర్పంచ్ శీలం లింగన్నగౌడ్ కోరారు. సోమవారం మాక్స్ విజన్ ఐ ఆసుపత్రి ఆధ్వర్యంలో నిర్వహించిన ఉచిత కంటి పరీక్ష శిభిరాన్ని ఆయన ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రోజురోజుకు వైద్యఖర్చులు పెరుగుతున్న నేపథ్యంలో ఉచిత కంటి శిభిరాన్ని ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తండాలో 85మందికి కంటి పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ ఉపసర్పంచ్ ధరావత్ రవి, పూల్యానాయక్, రామచంద్రునాయక్, లక్‌పతినాయక్, కేవులతండా, వైద్యులు అనూష, వంశీ, తండావాసులు పాల్గొన్నారు.

## గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం

తొర్రూరు రూరల్, ఆగస్టు21, ప్రభాతవార్త



గ్రామ కమిటీలతోనే పార్టీ బలోపేతం అవుతుందని తొర్రూరు కాంగ్రెస్ మండల అధ్యక్షుడు జక్కుల రామిరెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని చింతపెల్లి, వెంకటాపురం, గోపాలగిరి, మాటేడు గ్రామాల్లో గ్రామ కాంగ్రెస్ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వెంకటాపురం గ్రామపార్టీ అధ్యక్ష, కార్యదర్శులుగా మొగుళ్ళ లింగన్నగౌడ్, గుండాల వెంకన్న, గోపాలగిరి చింతకుంట్ల లక్ష్మణ్, ధర్మారపు యాకయ్య, మాటేడు నలమాస మహేష్, పళ్ళ నర్సింహారెడ్డిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రామిరెడ్డి మాట్లాడుతూ.. నియోజకవర్గంలో కార్యకర్తలు సైనికుల్లా పనిచేసి కాంగ్రెస్‌పార్టీ గెలుపుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ కోఆర్డినేటర్‌లు చిత్తలూరి శ్రీనివాస్‌గౌడ్, మేకల కుమార్, చెవిటి సుధాకర్, కాందాడి అచ్చిరెడ్డి, సుంచు సంతోష్, మహేందర్, జాటోతు రవి, దేవరకొండ శ్రీనివాస్, రాయిపెల్లి రాజు, బొలగాని స్వర్ణ తదితరులు పాల్గొన్నారు.

## అధిక ఫీజులను నియంత్రించాలి

తొర్రూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త



పట్టణంలోని ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజులను నియంత్రించాలని తెలంగాణ దళిత నిరుపేద అభివృద్ధి సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు బంధు వెంకన్న డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ పట్టణంలోని ప్రైవేటు పాఠశాలలో నిరు పేద విద్యార్థుల నుండి అధిక ఫీజులు వసూలు చేస్తూ తల్లి తండ్రులను భయ భ్రాంతులకు గురి చేస్తూ విద్యార్థులకు చదువును దూరం చేస్తున్నారని, ప్రభుత్వ నియమ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరిస్తూ, విద్యార్థుల భవిష్యత్ తో చెలగాటమాడుతున్నారని ఆరోపించారు. దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని, తక్షణమే ఫీజులు తగ్గించి విద్యార్థులకు మేలు చేయాలని డిమాండ్ చేశారు. తగ్గించకపోతే భవిష్యత్‌లో ఉద్యమం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వెలికట్ట గ్రామ ఉపసర్పంచ్ దీకొండ యాకన్న, యాదవ సంఘం నాయకులు ఎద్దు మల్లేశం, ఎమ్మార్పీఎస్ వెలికట్ట గ్రామ అధ్యక్షులు బందు శ్రీనివాస్, సంఘం నాయకులు యూసారపు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా పెద్ద నేరం

**గూడూరు/కేసముద్రం, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మానవ అక్రమ రవాణా పెద్ద నేరమని, దీని నిరోధానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని, ఇందుకొరకు ఈ నేరాల నివారణ పట్ల అవసరమైన అవగాహన కలిగి ఉండాలని ప్రజ్వల స్వచ్ఛంద సంస్థ సీనియర్ కోఆర్డినేటర్ చంద్రయ్య అన్నారు. గూడూరు ఐసిడిఎస్, ప్రజ్వల సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో సోమవారం మండలంలోని బొద్దుగొండ రైతు వేదిక భవనంలో మానవ అక్రమ రవాణాపై నిర్వహించిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. నేటి యువత ఇంటర్‌నెట్ మొబైల్ ద్వారా సైబర్ ట్రాఫికింగ్‌కి గురవుతున్నారని, ఇలాంటి వాటిని గమనిస్తూ వారిని అప్రమత్తం చేయాలని కోరారు. దీనిపై రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాల్లో అంగన్వాడీ టీచర్లకు అవగాహన కలిగిస్తూ సమాజ జాగృతి సంఘాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఈ శిబిరంలో సర్పంచ్ లక్ష్మణ్‌రావు, సంస్థ ప్రతినిధులు, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, పలువురు అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.



**కేసముద్రంలో..**

మహబూబాబాద్ ఐసిడిఎస్ పరిధిలోని కేసముద్రం రైతు వేదిక భవనంలో కూడా సోమవారం ఐసిడిఎస్, ప్రజ్వల సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణాపై అవగాహన శిబిరం నిర్వహించి అంగన్‌వాడీ టీచర్లకు అవగాహన కలిగించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఓలం చంద్రమోహన్, సిడిపిఓ డెబోరా, ప్రజ్వల సీనియర్ ప్రాజెక్టు మేనేజర్ బలరామకృష్ణ, సురేష్‌కుమార్, శివ, ఐసిడిఎస్ సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# ఈ పాస్ మిషన్ల ద్వారానే ఎరువులు విక్రయించాలి

**గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

ఈపాస్ యంత్రాలను ఉపయోగించి మాత్రమే రైతులకు ఎరువులు విక్రయించాలని మండల వ్యవసాయాధికారి ఎరువుల దుకాణాల యజమానులను ఆదేశించారు. మండలంలోని పలు ఎరువులు, పురుగులమందుల దుకాణాలను సోమవారం ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా దుకాణాల్లో ఉన్న ఎరువులు, పురుగుమందుల నిల్వలను తనిఖీ చేసారు. స్టాకు రిజిష్టర్లతో పాటు దుకాణాల్లో నిర్వహించే పలు రిజిష్టర్లను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత దుకాణాల నిర్వాహకులకు పలు సూచనలు జారీ చేసారు. ఈ పాస్ యంత్రంలో కనిపించే స్టాకు ప్రకారమే దుకాణాల్లో నిల్వలు కూడా ఉండాలని, అంతకు ఎక్కువ తకు ్కవగా ఉండరాదని తెలిపారు. రిజిష్టర్ల నిర్వహణ సక్రమంగా ఉండాలన్నారు. నిబంధనలకు విరుద్దంగా వ్యవహించే డీలర్లపై చట్ట పరంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.



## మూడు మద్యం దుకాణాలు ఒక వ్యక్తికే..!

**గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మద్యం దుకాణాల కేటాయింపులో మండలం లోని మచ్చర్ల గ్రామానికి చెందిన వ్యకి ్తకి అదృష్టం వరించింది. సోమవారం నిర్వహించిన లక్కీ డ్రాలో ఆ గ్రామానికి చెందిన పూనెం ప్రశాంత్‌కు మూడు దుకాణాలు దక్కాయి. జిల్లా వా ్యప్తంగా మద్యం దుకాణాల కేటాయింపుకు సోమవారం మహబూబాబాద్‌లో డ్రా నిర్వహించగా గూడూరు ఎక్సైజ్ స్టేషన్ పరిధిలోని 11 దుకాణాల్లో మూడు దుకాణాలను ప్రశాంత్ డ్రాలో దక్కించుకున్నారు. గూడూరు ఎక్సైజ్ సిఐ భిక్షపతి తెలిపిన ప్రకారం 11 మద్యం దుకాణాల కేటాయింపులు ఈ విధంగా ఉన్నాయి. గూడూరు-1, గూడూరు-2 తోపాటు కొత్తగూడ మద్యం దుకాణాలు ప్రశాంత్ దక్కించుకోగా గూడూరు-3 కొత్తగూడకు చెందిన చాట్ల నాగర్జున, గౌడులకు కేటాయించిన మండలంలోని గుండెంగ మద్యం దుకాణం సర్వాపురంకు చెందిన సట్ల చంద్రకాంత్‌లు దక్కించుకున్నారు. అదేవిధంగా కేసముద్రం-1 దుకాణం మాధవపురంకు చెందిన నూకల రాజు, కేసముద్రం-2 అదే మండలంలోని ఉప్పరపల్లికి చెందిన సుదగాని విజేందర్, కేసముద్రం-3 నల్లగొండ జిలా ్ల తిరుమలగిరికి చెందిన ముద్దరబోయిన మమత, ఇనుగుర్తి దుకాణం పెంచికలపేటకు చెందిన ఏర శ్రీకాంత్‌లు దక్కించుకోగా కొత్తగూడ మండలంలోని గోవిందాపురం మద్యం దుకాణాన్ని అదే మండలం సాదిరెడ్డిపల్లికి చెందిన ఆలూరి రవితేజ, గంగారం దుకాణాన్ని ఎంచగూడెం గ్రామానికి చెందిన బోనగిరి భారతి

## శంకర్‌నాయక్ గెలుపు ఖాయం



**కేసముద్రం, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యేగా మూడోసారి కూడా బానోతు శంకర్‌నాయక్ భారీ మెజారిటీతో గెలుస్తారని ఎంపిపి ఓలం చంద్రమోహన్ అన్నారు. శంకర్‌నాయక్‌కు అధిష్టానం టికెట్ కేటాయించిన నేపథ్యంలో సోమవారం కేసముద్రం మండల కేంద్రంలో బిఆర్ఎస్ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. ఈమేరకు పట్టణంలో బాణాసంచా పేల్చి ర్యాలీ నిర్వహించి స్వీట్లు పంపిణి చేసారు. ఈ సందర్భంగా ఎంపిపి మాట్లాడుతూ తొమ్మిదేళ్లుగా శంకర్‌నాయక్ మానుకోట అభివృద్ధికి ఎనలేని కృషి చేసారని, నియోజకవర్గ ప్రజలకు అహర్నిషలు తన నిస్వార్థ సేవలందించారని అన్నారు. ఆయన సేవలను గుర్తించి సిఎం కెసిఆర్ తిరిగి టికెట్ కేటాయించడం హర్షణీయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు నజీరహ్మద్‌లతో పాటు పార్టీ శ్రేణులు పెద్ద మొత్తంలో పాల్గొన్నారు.

## మృతిరాలి కుటుంబానికి పద్మశాలి సంఘం పరామర్శ

**కొత్తగూడ ఆగస్టు 21 ప్రభాతవార్త**

మండలంలోని ఓటాయి గ్రామ పంచాయితీలో నివసిస్తున్న పద్మశాలి కులస్తులైన కుడికాల రమేష్ భార్య పద్మావతి మృతి చెందడంతో మహబూబాబాద్ జిల్లా పద్మశాలి కులసంఘం అధ్యక్షులు వేముల వెంకన్న, ఉపాధ్యక్షులు వెంకటేశ్వర్లు లాయర్, కొత్తగూడ మండల అధ్యక్షులు కుసుమ రాజన్‌బాబు,కోశాధికారి దేవులపల్లి రాజులు కలిసి పద్మావతి మృతదేహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించి రమేష్ కుటుంబాన్ని పరామార్శించారు.



## ట్రస్మా జిల్లా కార్యదర్శిగా యాకాంతంగడ్

**కేసముద్రం, ఆగస్టు 21, ప్రభాతవార్త**

ట్రస్మా జిల్లా ప్రధాన కార్యదర్శిగా స్థానిక వివేకవర్ధిని కరస్పాండెంట్ చిర్ర యాకాంతంగౌడ్ ఎన్నికయ్యారు. ఈమేరకు ఆదివారం జిల్లాలోని తొ ర్రూరు డివిజన్ కేంద్రంలో 2023-25 కాలానికి గాను ట్రస్మా జిల్లా కమిటిని ఎన్నుకున్నారు. కాగా తనకు ఈ భాధ్యత అప్పగించడం పట్ల యాకాంతంగౌడ్ కృజ్ఞతలు తెలిపారు. జిల్లాలో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యం సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తానన్నారు.






## గూడూరులో బిఆర్ఎస్ సంబురాలు



**గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్‌కు మూడో సారి కూడా బిఆర్ఎస్‌పార్టీ నుండి అభ్యర్థిత్వం ప్రకటించిన నేపథ్యంలో సోమవారం గూడూరులో ఆ పార్ట ీ నాయకులు హర్షం వ్యక్తం చేస్తూ సంబురాలు జరుపుకున్నారు. త్వరలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించి బిఆర్ఎస్‌పార ీ ్ట అభ్యర్థుల జాబితాను సిఎం కెసిఆర్ సోమవారం ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో ఏడుగురు మినహా మిగతా అందరు సిట్టింగ్ ఎమ్మెల్యేలే కాగా అందులో శంకర్‌నాయక్ కూడా ఉన్న విషయం కూడా తెలిసిందే. జాబితా విడదలైన వెంటనే గూడూరులో ఆ పార్టీ శ్రేణులు రోడ్డుమీదికి చేరుకొని బాణాసంచా పేల్చారు. ర్యాలీ నిర్వహించి మిఠాయిలు పంచుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ కోప్షన్ సభ్యుడు కాసిం, మండలశాఖ అధ్యక్ష, కార్యదర్శులు వెంకటకృష్ణారెడ్డి, సురేందర్‌లతో పాటు పలువురు ఆ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## నేలవంచలో వైద్య శిబిరం



**గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండలంలోని మారుమూల అటవీ ప్రాంతంలో ఉన్న మట్టెవాడ శివారు నేలవంచ గ్రామంలో సోమవారం అయోధ్యాపురం పిహెచ్‌సి ఆధ్వర్యంలో ప్రత్యేక వైద ్యశిబిరం నిర్వహించారు. సీజనల్ వ్యాధుల నివారణ చర్యల్లో భాగంగా ప్రజలకు వైద్య పరీక్షలు చేయడంతో పాటు వారికి అవగాహన కలిగించే లక్ష్యంతో ఈ శిబిరం నిర్వహించారు. గ్రామానికి చెందిన 56 మందికి వైద ్య పరీక్షలు జరిపి మందులు పంపిణి చేసారు. జ్వర తీవ్రత ఉన్నవారి నుండి రక్త పూతలు సేకరించి ఆర్‌డిటి టెస్టుల అనంతరం మందులు అందజేసారు. శిబిర నిర్వహణ అనంతరం గ్రామంలో తిరిగి పారిశుద్యం గురించి, నీటి నిల్వల తొలిగింపు గురించి గ్రామస్తులకు వివరించారు. పిహెచ్‌సి వైదా ్యధికారి డాక్టర్ యమున ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ శిబిరంలో డాక్టర్ దేవేందర్, హెచ్ఇఓ లోక ్య, సూపర్‌వైజర్ గణేష్, హెచ్ఎ సర్దార్‌బాబుతో పాటు ఎఎన్ఎంలు, సిబ్బంది పాల్గొన్నారు.

## కొల్లాపురంలో పశువైద్య శిబిరం

**గూడూరు, ఆగస్టు 21, ప్రభాతవార్త**



మండలంలోని కొల్లాపురం గ్రామంలో జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో సోమవారం పశువైద్య శిబిరం నిర్వహించినట్లు సర్పంచ్ పిన్నింటి సుధాకార్‌రావు తెలిపారు. పశువులకు ఉచిత గర్భకోష వ్యాధుల చికిత్సలో భాగంగా ఈ శిబిరం నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా గ్రామంలోని 68 పశువులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపణి చేసినట్లు తెలిపారు. కృత్రిమ గర్భోత్పత్తి ద్వారా మేలు జాతి దూడలను పొందే అవకాశం ఉందని వైద్యులు వివరించినట్లు తెలిపారు. ఈ శిబిరంలో ఎంపిటిసి గుర్రం కవితవెంకన్న, పశు వైద్యాధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

# పేరుకే పెద్దాసుపత్రి

**ములుగు, ఆగస్టు 21, ప్రభాతవార్త :** ములుగు జిల్లా ఆసుపత్రిపై ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో ఆసుపత్రిలో వైద్యులు, సిబ్బంది తమ ఇష్టా రాజ్యంగా వ్యవహరిస్తున్నారని రోగులు ఆరోపిస్తున్నారు. ఆసుపత్రిలో సమస్యలు విలయ తాండవం చేస్తున్నా పట్టించుకునే నాధుడే లేకపోవడం రోగులు నానా అవస్థల పాలవుతున్నారు. ఆసుపత్రిలో శుభ్రత కొరవడటం, ఎక్కడ చూసినా అపరిశుభ్రంగా కనిపించడం జరుగుతుంది. ఇక ఆసుపత్రిలోని స్త్రీ, పురుషుల మరుగుదొడ్లు కంపుకొడుతున్నాయని రోగులు పేర్కొంటున్నారు. పైపుల లీకేజీల కారణంగా ఎప్పటికీ నీరు పోవడం, కనీసం వినియోగించుకోవడానకి బకెట్‌లు గాని మగ్‌లు గాని లేకపోవడంతో అసౌకర్యానికి గురవుతున్నారు. మరగుదొడ్లలో కనీసం లైట్లు లేకపోవడంతో రాత్రి పూట వారు వాటిని ఎలా వినియోగించుకుంటారని రోగుల బంధువుల ప్రశ్నిస్తున్నారు. గత ఆదివారం రోజు చికిత్స కోసం రోగులు, ఆసుపత్రిలో ఉన్న రోగులకు రక్తం, మూత్రంతో పాటు ఇతర పరీక్షలు చేసిన ల్యాబ్ నిర్వాహకులు రిపోర్టులు ఇవ్వడానికి కనీసం ప్రింట్ పేపర్ కూడా లేకపోవడాన్ని బట్టి చూస్తే పెద్దాసుపత్రిలో ఏ మేరకు రోగులకు సేవలందుతున్నాయో అర్థమవుతుంది. ఇక ప్రతి రోజు ఉదయం సాయంత్రం రోగుల స్థితిని తెలుసుకోవడానికి డ్యూటీ డాక్టర్లు రౌండ్ వేయకుండానే ఇబ్బంది ఉంటే వచ్చి మమ్మల్నే కలువాలని అంటున్నారని పస్రా గ్రామానికి చెందిన పేషంట్ బంధువు తెలిపారు. గత నెలలో తేలుకుట్టి నలుగురు బాధితులు ఆసుపత్రికి వెళితే వైద్యం చేయడానికి వైద్యులు సరిగా స్పందించలేదని, ఎంతో అవస్థతో ఉండగా ఆలస్యంగా వచ్చారని తెలిసింది. ఇదిలా ఉంటే ఆసుపత్రిలో కొంత మంది వైద్యులు, సిబ్బంది రోగుల పట్ల అమర్యాదగా మాట్లాడుతూ వారిని చులకనగా చూస్తూ వైద్య సేవలందించడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారని పలువురు పేర్కొంటున్నారు. గత కొద్ది రోజుల క్రితం సాక్షాత్తు మాజీ ఎంపీపీ, బిఆర్ఎస్ నాయకుడి కాలు విరగడంతో చికిత్స కోసం వెళితే పట్టించుకోక పోగా నామ మాత్రంగా చికిత్స చేసి ఆసుపత్రిలో నుండి బయటకు పంపించారు. అలాగే ఆసుపత్రిలో ప్రసూతి కోసం వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన అంగన్‌వాడీ ఆయా ములుగు జిల్లా ఆసుపత్రికి వెళితే డాక్టర్లు నిర్లక్ష్యంగా వ్యవహరించారు. పెద్దాపరేషన్ (సిజేరియన్) చేసే క్రమంలో ఆమె ముత్రనాళంను కట్ చేయడంతో ఆమె ప్రాణాపాయంలో ఉండి వరంగల్‌లోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతుంది. గత కొద్ది రోజుల క్రితం ఓ ములుగు జిల్లా ప్రజా ప్రతినిధి కారు డ్రైవర్ అనారోగ్యంతో ఆసుపత్రికి వస్తే వైద్యులు సరైన వైద్యం అందించకపోవడంతో ఆయన ప్రైవేటు ఆసుపత్రికి వెళ్లి చికిత్స చేయించుకున్నట్లు తెలిసింది. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి ములుగు జిల్లా ఆసుపత్రిలో రోగులకు సరైనా చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని జిల్లా ప్రజలు కోరుతున్నారు.

**అధికారుల పట్టింపులేని ములుగు జిల్లా ఆసుపత్రి**

**ల్యాబ్ రిపోర్టులు రావు, వైద్యులు రౌండ్లు వేయరు**

**పారిశుద్ధ్యం పట్టించుకోరు, రోగుల పట్ల అమర్యాద**






## రాష్ట్ర స్థాయిపోటీలకు ఆర్డీఎఫ్ విద్యార్థులు



**నెక్కొండ, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండలంలోని రెడ్లవాడలోగల ఆర్డీఎఫ్(రూరల్ డెవలప్‌మెంట్ ఫౌండేషన్) పాఠశాలలో ఎనిమిదో తరగతి చదువుతున్న విద్యార్థులు రాష్ట్ర స్థాయి టార్గెట్ బాల్ పోటీలకు ఎంపికయ్యారు. తమ పాఠశాలకు చెందిన విద్యార్థులు మూడు ముఖేష్, మాలోతు రాజశ్రీ, బానోతు కిరణ్‌కుమార్, ఆదివారం నర్సంపేటలో నిర్వహించిన టార్గెట్ బాల్ పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చిన రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని పాఠశాల ప్రధానోపాధ్యాయులు సీమెచ్ చేరాలు తెలిపారు. కాగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను సోమవారం ప్రధానోపాధ్యాయులతో పాటు కోఆర్డినేటర్ బాబురాఉవ, ఇన్‌చార్జి నగేష్, విజేందర్, ఫిజికల్ ఎడ్యూకేషన్ టీచర్ జాటోతు నాగేశ్వర్, ఉపాధ్యాయులు విద్యార్థులు అభినందించారు.

## గ్రీవెన్స్ ధరఖాస్తులను త్వరితంగా పరిష్కరించాలి

**జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్**



**మహబూబాబాద్, ఆగస్టు 21, ప్రభాతవార్త**

ప్రజావాణిలో వచ్చిన ప్రతి ధరఖాస్తును త్వరితగతిన పరిష్కరించాలని మహబూబాబాద్ జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించాడు. ఈ సందర్భంగా డోర్నకల్ మండలం గొల్లచర్ల గ్రామ శివారు సర్వేనెంబర్ 352/బి కబరస్తాన్‌కు చెందిన ఒక ఎకరం భూమిని గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించుకుంటున్నారని విచారించి తగు న్యాయం చేయాలని కోరారు. అధికారులు మండలాలలో ధరఖాస్తులను పెండింగ్‌లో లేకుండా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ గ్రీవెన్స్‌లో జెడ్పిఈసీవో రమాదేవి, డిఆర్డిఏ పి.డి సన్యాసయ్య, జిల్లా అధికారులు, ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## వయో వృద్దులు అందరు ఓటు హక్కును వినియోగించుకోవాలి

**కలెక్టర్ సిక్తాపట్నాయక్**



**ప్రభాతవార్త- హన్మకొండ:**

వయోవృద్దులు అందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలని కలెక్టర్ సిక్తాపట్నాయక్ కోరారు. వరల్డ్ సీనియర్ సిటిజన్‌డే సందర్భంగా సోమవారం కలెక్టరేట్‌లో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వయో వృద్దులు దైవంతో సమానమని, వారిని ఆ వయసులో జాగ్రత్తగా కాపాడుకోవడం కుటుంబ సభ్యుల బాధ్యత అని తెలిపారు. వయో వృద్దులు ఓటు వినియోగించుకోవడానికి ఎన్నికల సంఘం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని అన్నారు.

ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ఈసీ వృద్దులకు ఇంటి నుంచి ఓటు వేసే సదుపాయాన్ని అందుబాటులోకి వచ్చింది అని అన్నారు. ఇప్పటికే కర్ణాటక అసెంబ్లీ ఎన్నికల్లో తొలసారిగా ఓట్‌ఫ్రమ్‌హోమ్ సదుపాయాన్ని కల్పించిందని అన్నారు. ఈ సందర్భంగా సీనియర్ సిటిజన్‌లకు కలెక్టర్ సన్మానం చేశారు. ఈవీఎం మిషన్‌లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మహేందర్‌జీ. డీఆర్వో రమేష్, ప్రముఖ రచయిత కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు గ్రహిత అంపషయ్య, నవీన్, ఇండస్ట్రీస్ జీఎం హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని పరిశీలించిన డీఎంహెచ్‌వో



**దుగ్గొండి, ఆగస్టు 21, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని డీఎంహెచ్‌వో డా.వెంకటరమణ సోమవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రికార్డులను తనిఖీ చేసి సిబ్బంది వివరాలను అడిగి తెలుసుకొని ఫార్మసిస్టు గదిని పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది సమర్ధవంతంగా విధులు నిర్వహించాలని ప్రభుత్వ ఆసుపత్రుల్లోనే కాన్పులు ఎక్కువ అయ్యే విధంగా కృషి చేయాలన్నారు. సీజనల్ వ్యాదుల పట్ల ప్రజలను అవగాహన పర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో డా.కిరణ్‌రాజ్, హెచ్‌ఇవో సాంబయ్య, స్టాఫ్‌నర్సు సబిత తదితరులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ముగిసిన మద్యం టెండర్ల ఎంపిక ప్రక్రియ

**ఎక్సైజ్ శాఖ ఆధ్వర్యంలో లాటరీ విధానంలో షాప్‌ల కేటాయింపు**




**మహబూబాబాద్, ఆగస్టు21, ప్రభాతవార్త**

మహబూబాబాద్‌లో ఇటీవల మద్యం టెండర్లకు 59మద్యం దుకాణాలకు ధరఖాస్తులను ఆహ్వానించగా 2560 ధరఖాస్తులు వచ్చాయి. గత సంవత్సరంతో పోల్చితే ఈ యెడాది ధరఖాస్తులు భారీగా పెరిగాయి. ఈ యెడాది ఎన్నికల ఉన్నందునే టెండర్ల ప్రక్రియ ముందుగానే ప్రారంభించగా అందుకు తగ్గట్టుగా ప్రజలు కూడా పెద్దమొత్తంలో ధరఖాస్తు చేసుకున్నారు. సోమవారం పట్టణంలోని ఎబి గార్డెన్‌లో జిల్లా కలెక్టర్ సమక్షంలో టెండర్ల డ్రా పద్ధతిలో ఎంపిక ప్రక్రియ నిర్వహించారు. ధరఖాస్తు చేసుకున్న వారందరికి టోకెన్‌లు ఇచ్చి వారి సమక్షంలో ఒక్కో షాపుకు ఒక్కో డబ్బాను కేటాయించి జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా డ్రా తీశారు. దీంతో ప్రజల్లో కొంతమెర ఉత్కంఠ నెలకొంది. మొదటి డ్రాలో మహబూబాబాద్ పట్టణానికి చెందిన దాసరి ఆర్షికరావిష్‌లు సొంతం చేసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రొహిబిషన్, ఎక్సైజ్‌శాఖ పర్యవేక్షకులు కిరణ్‌కుమార్, డిఎస్పి సత్యనారాయణ, పోలీస్, ఎక్సైజ్‌శాఖ అధికారులు, సిబ్బంది, ధరఖాస్తుదారులు పాల్గొన్నారు.